సాహితీ
గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

వరంగల్ : fb.com/vaartha

PUBLISHED FROM WARANGAL, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 176 పేజీలు : 8+16 వెల : 6.50

కలెక్టర్లు, ఐఎఎస్‌ల బదిలీలు 2లో


మణిపూర్‌లో మహిళపై బిఎస్ఎఫ్ జవాన్ లైంగికదాడి 5లో



సర్కార్ ఆదేశాలు జారీ
భారీ వర్షాలు కురిసే అవకాశం

## విద్యాసంస్థలకు నేడు, రేపు సెలవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై25:** హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తుండటంతో విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సెలవులు ప్రకటించింది. 26,27 తేదీలలో విద్యార్థులకు సెలవులు ప్రకటించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని, అధికారులను ఆదేశించారు. ≫2




## చంద్రుని కక్ష్యకు చేరువగా..

దూసుకుపోతున్న చంద్రయాన్-3

5వ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతం

**శ్రీహరికోట (తడ), జూలై 25 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని కక్ష్యకు మరింత చేరువైంది. మంగళవారం మధ్యాహ్నం భూకేంద్రాల నుంచి జరిపిన ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతమైంది. చంద్రయాన్-3ని భూ బదిలీ కక్ష్యకు దూరంగా, చంద్రుని కక్ష్యకు ≫2


31 దాకా గ్రూప్-1

## ఫలితాలు ఇవ్వొద్దు

టిఎస్‌పిఎస్‌సికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలను తదుపరి విచారణ జరిగే వరకు వాయిదా వేయాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ)ని ఆదేశించింది. మంగళవారం విచారణ చేపట్టిన హైకోర్టు కేసును సోమవారానికి వాయిదా వేసింది. కేసు ఇంకావిచారణ దశలోనే ఉన్నందున గ్రూప్-1 ఫలితాలను విడుదల చేయడంలో తొందరపడవద్దని.. సోమవారం వరకు ఫలితాలను ప్రకటించవద్దని హైకోర్టు టీఎస్‌పీఎస్సీనిఆదేశించింది. గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో అనేక సమస్యలు తలెత్తినప్పటి నుంచి టీఎస్‌పీఎస్సీ అన్నిం టినీ అధిగమించి పరీక్షలనైతే ≫2

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు హైకోర్టులో చుక్కెదురు 2లో



# వనమా ఎన్నిక రద్దు

ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావును ప్రకటించిన హైకోర్టు





వెంకటేశ్వరరావుకు రూ. 5 లక్షల జరిమానా

కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచి, ప్రస్తుతం బిఆర్ఎస్‌లో ఉన్న వనమా.. సుప్రీం కోర్టుకు వెళ్లే యోచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై25:** హైకోర్టు మంగళవారం సంచలన తీర్పు వెల్లడించింది. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నికను హైకోర్టు కొట్టివేసింది. వనమా ఎన్నికను రద్దు చేసిన హైకోర్టు... ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా ప్రకటించింది. వనమాకు రూ. 5లక్షల రూపాయల పెనాల్టీ విధించింది. గత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా వనమా వెంకటేశ్వరరావు...బిఆర్ఎస్ అభ్యర్థిగా జలగం వెంకటేశ్వరరావు పోటీ చేశారు. అయితే వనమా ఎన్నికను సవాల్ చేస్తూ 2019లో జలగం వెంకట్రావు హైకోర్టును ఆశ్రయించారు. కొన్ని ఆస్తుల వివరాలు ప్రస్తావించకుండా తప్పుడు ఎన్నికల అఫడవిట్ దాఖలు చేశారని జలగతం వెంకట్రావు వాదన. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి మంగళవారం తీర్పు వెల్లడించారు. జలగం వాదనలతో ఏకీభవించిన ఉన్నత ≫2

సిమెంట్ పరిశ్రమలో ప్రమాదం: ఒకరు మృతి 3లో



వరంగల్‌లో మంగళవారం లోతట్టు ప్రాంతాల ప్రజలను పడవలో తరలిస్తున్న సిబ్బంది

## జలదిగ్బంధంలో ఊళ్లు

భారీ వర్షాలతో ఇళ్లలోకి చేరిన వరద నీరు

పలు గ్రామాలకు రాకపోకలు బంద్

ఇరువురు బాలికలు గల్లంతు

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** తెలంగాణలో భారీగా కురుస్తున్న వర్షాలు ఆగమాగం చేస్తున్నాయి. పలు కాలనీలు, ఏజెన్సీ గ్రామాలు, లోతట్టు ప్రాంతలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిక్కుబిక్కు మంటూ కాలనీల వాసులు కాలం గడుపుతున్నారు. పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో అతి భారీ వర్షాలతో వాగులు విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాగు దాటుతుండగా ఇరువురు బాలికలు గల్లంతై మృతి చెందారు. పొలంలో కలుపు తీయడానికి వెళ్లేందుకు తూర్పు వాగును దాటుతుండగా ఇద్దరు ≫2



# క్రమం తప్పుతున్న కమలం

కర్ణాటక ఎన్నికల తర్వాత తెలంగాణలో బిజెపి స్పీడ్ తగ్గడమే కాకుండా దేశ ప్రధాని వరంగల్‌లో విజయ సంకల్ప సభ తర్వాత కూడా పార్టీలో కొత్తగా జోష్ కనబడక పోయే సరికి కిందిస్థాయి నాయకులు కార్యకర్తలు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ దూకుడు పెంచడం బిజెపి అంతర్గత కలహాల కారణం చేత వెనక్కి పోయినట్లుగా ప్రచారం సాగుతోంది. ఈ మధ్యకాలంలో బిజెపి నుండి వలసల కార్యక్రమం సాగడం చూస్తుంటే రాష్ట్రంలో బిజెపి ఇంకనూ బలహీనపడే అవకాశాలు కనిపిస్తున్నాయని పార్టీలోని సీనియర్లు భావిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో బిజెపి పరిస్థితి ఇలా ఉంటే జిల్లాల్లో కూడా అదే వాతావరణం స్పష్టంగా తేటతెల్లం అవుతుందని రాజకీయ మేధావులు అనుభవజ్ఞులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఉమ్మడి గ్రేటర్ వరంగల్ జిల్లాలో చూస్తుంటే బిజేపీ పరిస్థితి మూడు గ్రూపులు ఆరు బ్యాచులుగా భిన్నంగా విరాజిల్లుతోంది.

### బిజెపి సిద్ధాంతాలేవి

భారతీయ జనతా పార్టీ విధివిధానాలకు నియమాలకు పెరొందింది అనడంలో సందేహం ఉండదని, అది చాలా సందర్భంలో బహిర్గతం అయింది. ఆఫీస్ బాయి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రులు కాగలరని చాయ్ వాలా దేశానికి ప్రధాన మంత్రి అవుతాడని జగమెరిగిన సత్యం. ఇతర పార్టీలతో పోటీపడి వింత పోకడలకు పోయి విలువలను మంట కలుపుతుందని అపవాదును మూటకట్టు కుంటుందని పార్టీలోని సీనియర్లు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో పార్టీలోకి వచ్చిన వారికి పెద్దపీట వేయడంతో వరంగల్ జిల్లాలో పార్టీ శ్రేణుల్లో కలవరం మొదలైందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. మూడు దశాబ్దాలుగా పార్టీకి విధేయులుగా జెండా మోసి పార్టీ ఉనికిని కాపాడిన నాయకులు కొత్తగా పార్టీలోకి వచ్చిన వారితో పోటీ పడేలా చేసిన రాష్ట్ర అధిష్టానంపై కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నేండ్లుగా పార్టీని పార్టీ క్యాడర్‌ను కాపాడుకుంటూ వస్తే ఇప్పుడూ ఎవరినో తీసుకు వచ్చి పోటీలో నిలబెట్టడం పై సీనియర్ కంటెస్టెడ్ అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

### అసంతృప్తుల జ్వాలలు:

ఉమ్మడి జిల్లా అధిష్టానాల తీరుపై గత కొన్ని నెలలుగా జిల్లా పార్టీ సీనియర్ నాయకులు బహిరంగంగానే అసంతృప్త జ్వాలలు రేకెత్తిస్తున్నారు. సీనియారిటీ ప్రకారం పార్టీ పదవులు కట్టబెట్టడంలో జిల్లా అధిష్టానం పక్షపాతం వహిస్తుందని నచ్చిన వారిక పదవులు ఇవ్వడంపై సీనియర్లు రహస్య మంతనాలు జరిపి తిరుగుబావుట ఎగురవేసి రాష్ట్ర అదిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. గ్రూపు రాజకీయాలకు తెరలేపి కొందరు రాజకీయ పబ్బం గడుపుకోడానికి జిల్లాలో బలంగా ఉన్న పార్టీని బలహీన పడేశారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గ్రూపు రాజకీయాలు వలన కింది స్థాయి కార్యకర్తలు ఎటు పోవాలో అర్థం కావడం లేదని ఒకరి దగ్గరకు పోతే మరొకరితో ఇబ్బందులు పడాల్సి వస్తుందని అంటున్నారు. నాయకులు గ్రూపులుగా విడిపోయి కిందిస్థాయి క్యాడర్‌పై పలాన వాడని ముద్రవేస్తున్నారని తాము ఎవరి పక్షం కాదని నిజాయితీగా జెండా పట్టుకుని పార్టీకి విధేయులతోనే మా పయనం అని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఒకరు మేయర్ మరోకరు జిల్లా అధ్యక్షులని మిగతావారు పోటీదారులని ఎవరికి వారే నిర్ణయాలు తీసుకుని ప్రచారం చేసుకోవడం క్యాడర్‌ను సందిగ్ధంలో పడేసిందని మరికొందరు వాదిస్తున్నారు. నాయకులకు ఎవరికి టికెట్ వచ్చినా కాషాయం జెండా పట్టుకుని గెలుపుకోసం పనిచేయడమే తమ లక్ష్యమని గ్రూపుల పేరుతో తమని విడదీయవద్దని చిన్నచూపు చూడవద్దని వేడుకుంటున్నారు.

### అధిష్టానం చొరవచూపాలి:

జిల్లా బిజేపీలో నెలకోన్న అంతర్ యుద్దాన్ని రాష్ట్ర పార్టీ అదిష్టానం చొరవచూపి కట్టడి చేయక పోతే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పార్టీ సీనియర్ నాయకలు ఆరోపిస్తున్నారు. ఎవరికి టికెట్ వస్తదో ఎవరికి రాదో టికెట్ వచ్చిన వారికి తదుపరి వారు సహాకరించకపోతే ఓటమి పాలు అయ్యే ప్రమాదం ఉందని, ఇది అన్ని హంగులతో బలంగా ఉన్న అధికార పార్టీకి ఆయుదాన్ని అందించడమే అవుతుందని మేధావి వర్గం హెచ్చరిస్తోంది. ప్రస్తుతం నియోజవక వర్గనుండి పోలిస్తే రాష్ట్రం వరకు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్యనే రాజకీయ యుద్ధం కొనసాగుతుందని బిజిపి ప్రేక్షకపాత్ర పోసిస్తుందని ఇదే సీన్ కొనసాగితే రాష్ట్రంలో బిజెపి మూడవ స్థానం కూడా నోచుకోలేదని కార్యకర్తలు బిజేపీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి విధేయులెవరో అవిధేయులెవరో రాష్ట్ర పార్టీ సంస్థాగతంగా విచారణ జరిపి సీనియారిటీ ప్రకారం నిర్ణయాలు తీసుకుని పార్టీ విజయ పథంలో నడపాలని లేకుంటే ప్రధాన ప్రతిపక్షం కూడా దక్కించుకోలేమని కరాకండిగా చెబుతన్నారు.

# వాగు దాటితేనే వైద్యం

**మేడారం, ప్రభాతవార్త :**

ఆదివాసీలకు వ్యాధులు వస్తే కావడి మోతె అనే చందంగా ఆదివాసీల బతుకులు తెల్లారిపోతున్నాయి. ఏదైనా వ్యాధి ప్రబలితే గ్రామానికి సమీపంలో ప్రవహించే వాగు దాటాల్సి వస్తుంది. కుండపోతగా 20 రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. వ్యాధి ప్రబలిన వ్యక్తిని కావడిలో వేసుకుని వాగు దాటిస్తేనే ప్రాణాలు కాపాడవలసి వస్తుంది. అడవిలో కాలినడకన కొద్ది దూరం నడిస్తే ఆ తరువాత బైకుపై రోడ్డుకు రావాల్సి వస్తుంది. మేడారం ఏరియా పరిధిలోని లోతట్టు గ్రామాలైన కాల్వపల్లి, బయ్యక్కపేట, కొత్తూరు, బొల్లెపల్లి, అల్లిగూడెం, నర్సాపురం గ్రామాలకు సీసీ రోడ్లు కూడా వేయలేదు, మట్టి రోడ్డునే దిక్కైంది. శతాబ్దాల కాలంగా ఆ రోడ్లతోనే కాలం గడుస్తుంది. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. విషజ్వరాలు ప్రబలితే వైద్యం కోసం ఆ వ్యక్తిని కొడిశెల వరకు కావడిలో మోసుకు వచ్చి బైక్‌పై తరలించాల్సి వస్తుంది. వర్షాకాలం వెళ్ళే వరకు ఇదే పరిస్థితి నెలకొంటుంది. అడవిలో నివసిస్తున్న గిరిజనుల దుస్థితిని ఆలకించిన వారే లేకపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### బొల్లెపల్లి గిరిజనులకు తప్పని అవస్థలు

మండలానికి దూరంగా విసిరిపారేసినట్లుగా 50 కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవుల్లోని గుట్టల మధ్యన నివసిస్తున్న ఈ నాలుగు గ్రామాల గిరిజనులు వర్షాకాలం వచ్చిందంటే వ్యాధులతో సతమతమవుతుంటారు. వాగులు పొంగి ప్రవహించడంతో దాటలేని పరిస్థితి నెలకొంటుంది. వాగు దాటాలంటే అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని వెళ్ళాల్సి వస్తుంది. ఈ లోగా వ్యాధి ముదిరినట్లు అయితే మృతిచెందిన వ్యక్తిని అడవిలోనే దహనం చేసి గ్రామానికి తిరిగివెళ్తుంటారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న అవస్థలు అడవి తల్లికే తెలుసునని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి కూడా ఏ అధికారులు అడవి గ్రామాల వైపు ఉన్న గిరిజనుల వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవంటున్నారు. ఈ వేసవికాలంలో ప్రజల వద్దకు పాలన అయినందున మా ఊరు మా భూమి కింద అధికారులంతా గ్రామాలకు చేరుకుని పల్లె పరిస్థితిని పరిశీలిస్తున్నారు. గ్రామసభలో పెట్టుకున్న అర్జీలన్ని గ్రామం దాటగానే చెత్తబుట్టలో పడేసి సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అదికారంలోకి వచ్చాక గిరిజనుల సమస్యలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి. మండల స్పెషల్ అధికారి అలెం అప్పయ్య, ఎంపీడీవో సత్యాంజనేయప్రసాద్, తహసిల్దార్ ములకనూరిశ్రీనివాస్, స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు, అప్పుడప్పుడు గ్రామాలను సందర్శించడం, సమస్యలను పరిష్కరించడం చేస్తున్నారు.

### వ్యాధులు వస్తే .... కావడిలో మోతె ..

అడవుల్లో నివసిస్తున్న ఆదివాసీల గిరిజనుల పరిస్థితి అధ్వానంగా మారిందని పలు గ్రామాల గిరిజనులు ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మండల కేంద్రానికి కూతవేటులో గల జలగలంఛ అడవిలో నివసిస్తున్న గొత్తికోయ గిరిజనులు నాలుగు వాగులు దాటిన తరువాత గుట్టల మధ్యలో నివసిస్తున్నారు. ఏదైనా వ్యాధులు ప్రబలితే వాగులు దాటలేని పరిస్థితి ఉంటుంది. వ్యాధులు విషమిస్తే వైద్యం అందక మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న గ్రామాల పరిస్థితి ఇలాగే ఉంటే తాడ్వాయి మండలానికి 50 కిలోమీటర్ల దూరంలో గుట్టల మధ్యన ఉన్న గిరిజనుల పరిస్థితి ఏ విధంగా తెలుస్తుందంటున్నారు.





# కుండపోతగా కురిసిన భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండుకొని మత్తళ్ల పోస్తు పరవల్లు తొక్కుతున్నాయి. అలాగే ముగ్ధంపురం, జోజిపేట, తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట, బోజర్వు గ్రామాల మీదుగా పాఖాల వట్టెవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. జనజీవనం ఇళ్లకే పరిమితం అయ్యారు. మంగళవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేని వర్షం కురుస్తూనే ఉంది. ఇప్పటి వరకు మండలంలో 113.8 మిల్లీ మీటర్ల నమోదు అయినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు.

### లోలెవల్ వంతెన నుండి వరద ప్రవాహం....

కాగా పాత ముగ్ధంపురం గ్రామ సమీపం నుండి నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై ఉన్న లోలెవల్ వంతెన వదర ప్రవహిస్తుంది. పైనున్నటువంటి ముగ్ధంపురం ఊరచెరువు పెద్దఎత్తున మత్తడి పోస్తుండటంతో నీళ్లన్ని లో లెవల్ వంతెన నుండి వెళుతున్నాయి. కాగా ఈ మార్గంలో వాహనాలు నిలిచిపోయాయి. నర్సంపేట నెక్కొండ మార్గంలో బస్సులు నిలిచిపోగా ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. తప్పని పరిస్థితుల్లో వాహనదారులు చెన్నారావుపేట నుండి కోనాపురం, లింగాపురం, గిర్నిబావి మీదుగా నర్సంపేటకు వెళ్లాల్సి వచ్చింది. దీంతో అతి సమీపంలో వెళ్లాల్సిన ప్రయాణం మరో 20 కిలో మీటర్లు ప్రయాణించాల్సి వచ్చింది.

### పోలీసులు పటిష్ట బందోబస్తు....

ఎస్ఐ తోట మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందుబోస్తు ఏర్పాటు చేశారు. లోలెవల్ వంతెనతో పాటు లింగాపురం, గురిజాల, అమీన్‌పేట, లింగగిరి రహదారుల వద్ద అధిక ప్రవాహం అధికంగా ఉండటంతో ఎలాంటి అవాంచనీయన ఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది అక్కడే ఉండి బందోబస్తు నిర్వహించారు. అలాగే చెరువులు కుంటలు పూర్తిగా నిండటంతో రెవిన్యూ యంత్రాంగం సైతం అప్రమత్తం అయ్యారు. జలాషయాలు పూర్తిగా నిండటంతో రెండు పంటలు సాగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.





# అధిక వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ

**రాయపర్తి, జులై 25, ప్రభాతవార్త**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మత్తడి పోస్తున్న శ్రీరామచంద్రచెరువు, రాయపర్తి, కొండూరు, గ్రామాల మధ్య ఉన్న కాజ్వేపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో దానిని పరిశీలించి బాటసారులు, వాహనాలను రాకుండా చూసుకోవాలని వీఆర్ఏను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, బావులు, వాగులు, కాలువల వద్దకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దని అన్నారు. విద్యుత్ స్థంబాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, గోడలు, చెట్లకు దగ్గరగా వెళ్లరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నయబ్ తహసీల్దార్, సూర్యనాయక్, గిర్దవర్ చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**గార్ల, జులై25 ప్రభాతవార్త:**

వర్షాకాలం ప్రారంభమైంది కావున మండల పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బి.దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం న్యూడెమక్రసి, పిడిఎస్‌యు, పివైఎల్ మండల కమిటిల ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి రాజ్‌కుమార్ జాదవ్‌కు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు మంగిలాల్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య, వెంకన్న, సురేష్, తదితరులున్నారు.

# బిఆర్ఎస్ ఎంపి బి.బి.పాటిల్‌కు సుప్రీంకోర్టులో నిరాశ

## వాదనల్లో మెరిట్స్ లేవంటూ తోసివేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 25:** భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. ఎన్నికల సమయంలో నిబంధనల ఉల్లంఘనకు పాల్పడ్డారన్న ఆరోపణలపై దాఖలైన పిటీషన్‌పై రోజువారీ విచారణ చేపట్టాలంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ బీబీ పాటిల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటీషన్‌పై ఎస్.రవీంద్ర భట్, అరవింద్‌కుమార్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం విచారణ జరిపి తీర్పునిచ్చింది. తీర్పు కాపీ మంగళవారం బహిర్గతమవగా, అందులో ఆయనకు ఎలాంటి ఊరట లభించలేదు. 2019 నాటి టిఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలుపొందిన బీబీ పాటిల్,నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ హైకోర్టులో కె.మదన్‌మోహన్‌రావు పిటీషన్ దాఖలు చేశారు. ఎన్నికల అక్రమాల కేసులను త్వరిగతిన విచారణ జరిపేలా ఆదేశాలివ్వాలని,జాప్యం కారణంగా తీర్పు వచ్చే సరికి పదవీకాలం పూర్తయిపోతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు రోజువారీ విచారణను ఆదేశించింది. ఈ అదేశాలను సవాల్ చేస్తూ బీబీ పాటిల్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, బీబీ పాటిల్ వాదనల్లో మెరిట్స్ లేనందున పిటీషన్‌ను తోసిపుచ్చున్నామంటూ తీర్పును ఇచ్చింది.



డిజిపి కార్యాలయంలో జరిగిన వామపక్ష తీవ్రవాదంపై అంతర్రాష్ట్ర డిజిపిల సదస్సులో మాట్లాడుతున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో ఎపి డిజిపి కెవిఆర్ రాజేంద్రనాథ్‌రెడ్డి, మహారాష్ట్ర డిజిపి రజనీష్ సేథ్, ఛత్తీస్‌గఢ్ డిజిపి అశోక్ జునేజా తదితరులు

# హైదరాబాద్‌లో వామపక్ష తీవ్రవాదంపై అంతర్రాష్ట్ర డిజిపిల సదస్సు

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త :** వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనే అంశంపై హైదరాబా ద్‌లో మంగళవారం నాడు అంతరాష్ట్ర డిజిపిల సదస్సు జరిగింది. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ డిజిపి అధ్యక్షత వహించగా ఎపి డిజిపి కెవిఆర్ రాజేంద్రనాథ్ రెడ్డి, మహారాష్ట్ర డిజిపి రజనీష్ సేథ్, ఛత్తీస్‌ఘడ్ డిజిపి అశోక్ జునేజా, సిఆర్‌పిఎఫ్ ఐజి చారు సిన్హా, తెలంగాణ నిఘా విభాగం అదనపు డిజి అనిల్ కుమార్, గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఆపరేషన్స్ చీఫ్ డాక్టర్ ప్రభాకర్ రావు, శాంతి భద్రతల అదన నపు డిజి సంజయ్ కుమార్ జైన్‌తో పాటు కేంద్ర నిఘా వర్గాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వామపక్ష తీవ్రవాదంపై సమరం సాగించేందుకు డిజిపిలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. వామపక్ష తీవ్రవాదాన్ని కఠినంగా అణచి వేయాలని కేంద్రం ఇప్పటికే స్పష్టంగా చేయగా రాష్ట్రాలు కూడా ఇదే అభిప్రాయంతో వున్న విషయాన్ని డిజిపి అంజనీ కుమార్ తెలి పారు. ఇందుకోసం వామపక్ష తీవ్రవాద సమస్యను ఎదుర్కొంటున్న రాష్ట్రాలు నక్సలైట్లకు సంబ ంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడంతో పాటు సంయుక్తంగా ఆపరేషన్లు, కూంబింగ్‌లు చేబట్టడం, ఉమ్మడి శిక్షణ వుండేలా చూడడంపై చర్చించారు. ఈ విషయమై డిజిపిలతో పాటు ఇతర సీనియర్ అధికారులు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# దుందుభిలో మునిగి ఇద్దరు యువతుల మృతి

## మహబూబ్‌నగర్ జిల్లా కొండేడ్ వద్ద ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 25, ప్రభాతవార్త:** దుందుభిలో ఇద్దరు యువతులు మృత్యువాత పడ్డ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం కొండేడ్ వద్ద చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..కొండేడ్ గ్రామానికి చెందిన కేశవులు కూతురు స్వాతి(18), మల్లయ్య కూతురు అనూష(18) ఉదయం పొలం వద్దకు వెళ్లేందుకు బయలుదేరారు. దుందుభి వాగు ప్రవాహం తక్కువే ఉండడంతో వాగు దాటే ప్రయత్నం చేశారు. మెల్లగా వెళ్తూ అవతలి ఒడ్డుకు చేరుకుందామని పొలాలకు వెళ్దామనుకున్నారు. ఈ క్రమంలో సగం దూరం వెళ్లాక కాస్త ప్రవాహం పెరుగడం, జారికింద పడడంతో వాగులో కొట్టుకుపోయారు. ఇద్దరు బయటపడే ప్రయత్నం చేసినా ఎలాంటి ఫలితం లేకపోయింది. తమ పిల్లలు ఎంతకూ పొలం నుంచి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి వెతికారు. ఒక బండపై టిఫిన్ బాక్స్, టవల్ కనిపిండచంతో పిల్లలు కనిపించడం లేదని వెంటనే గ్రామస్తులకు విషయాన్ని తెలిపారు. గ్రామస్తులంతా వచ్చి వాగులో గాలించగా ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# కర్షకునికి శాపంగా మారిన పెన్‌గంగ

- పత్తి, సోయా, కందిచేలు నీటమునక
- వరి పొలాల్లో ఇసుక మేటలు
- ఎకరాకు రూ.30 వేల వరకు నష్టం



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రకృతి ప్రకోపం రైతన్నను ఆగం చేసింది. ఆరుగాలం కష్టంచిన రైతు శ్రమ వర్షార్పణమైంది. రైతు కంట కన్నీరే మిగిలింది. ఋతుపవనాల ఆలస్యం వల్ల ముందుగా విత్తిన గింజలు భానుడి ప్రతాపానికి మొలకెత్తకుండా పోయాయి. రెండవసారి వేసిన పంట భారీ వర్షాలు ధ్వంసం చేశాయి. వరిపోలాల్లో ఇసుక మేటలు వేసి వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయి. పెన్‌గంగాకు ఇరువైపుల ఉన్న తెలంగాణ, మహారాష్ట్ర రైతులు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. అప్పులు తెచ్చి పంట వేసిన కౌలు రైతులు లభోదిభోమంటున్నారు.పంటలు నష్టపోయి అప్పులు తీర్చే పరిస్థితి కూడా లేకుండా ఎలా బతకాలో కూడా అర్థం కాని స్థితిలో దీనంగా ఉంది వారి పరిస్థితి కర్షకునికి కొలుకోలేని దెబ్బ తగిలింది.

### జలదిగ్బంధంలో చాలా గ్రామాలు

వందలాది గ్రామాలు ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. చాలా ఇల్ల గోడలు వరద నీటిలో తడవడం వల్ల కూలిపోయే పరిస్థితికి వచ్చాయి. కొన్ని పూరిగుడిసెలు కూలిపోయాయి. వరదల కారణాంగా రోడ్లు తెగిపోయి రాకపోకలు స్తంభించాయి. చాలా గ్రామాల ప్రజల పరిస్థితి దయనీయంగా ఉంది. కరెంట్ లేక బయటకు వెళ్లలేని పరిస్థితి, విష పురుగులతో సహవాసం చేయాల్సి వస్తుందని వాపోయిన పరిస్థితి, ఎటు నుంచి ప్రమాదం పొంచి ఉందో తెలియని పరిస్థితిలో చాలా గ్రామాలు ఉన్నాయి. బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా పోయింది. నిత్యావసరాలకు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు.

### రైతులను, వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

పంటలు నష్టపోయిన రైతులు, వరదలో చిక్కుకొని ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు, తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మమ్మల్ని ఆదుకోవాలి, ప్రభుత్వ అధికారులు నష్టపోయిన వారి పంటలను, గ్రామాలను, త్వరలో సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి అందించాలని వారు కోరుతున్నారు.

## అదృశ్యమైన ఐఐటిహెచ్ విద్యార్థి కార్తీక్

# వైజాగ్ సముద్రంలో ఆత్మహత్య



కార్తీక్ (ఫైల్)

**సంగారెడ్డి టౌన్, జులై 25, ప్రభాతవార్త:** క్యాంపస్ నుంచి అదృశ్యమన విద్యార్థి విశాఖపట్నంలోని సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటనకు సంబంధించి సంగారెడ్డి రూరల్ ఎస్ఐ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. ఐఐటిహెచ్‌లో బిటెక్ రెండవ సంవత్సరంలో విద్యను అందుకుంటున్న విద్యార్థి కార్తీక్ (21) ఈ నెల 17న క్యాంపస్ నుంచి బయటకు వెళ్లి తిరిగిరాని విషయం పాఠకులకు విధితమే. నల్గొండ జిల్లా మిర్యాలగూడ వాటర్ ట్యాంక్ తండాకు చెందిన కార్తీక్ ఐఐటిలో విద్యను అందుకుంటుండగా తల్లిదండ్రులు కార్తిక్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని రావడంతో తల్లిదండ్రులు గుబులు చెందుతూ ఈ నెల 19వ తారీఖున క్యాంపస్‌కు వచ్చి చూడగా ఈ నెల 17న విద్యార్థి కార్తీక్ క్యాంపస్ నుంచి బయటకు వెళ్లినట్లు తెలుసుకుని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విద్యార్థి ఫోన్ సిగ్నల్ ఆధారంగా కార్తిక్ విశాఖ వెళ్లినట్లు తెలుసుకున్న పోలీసులు తల్లిదండ్రులను తీసుకుని విశాఖ వెళ్లినట్లు పరిశీలించగా విద్యార్థి సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు, మంగళవారం ఉదయం సముద్రం నుంచి శవాన్ని వెలికి తీసి కేజిహెచ్‌కు తరలించినట్లు తెలుసుకున్న తల్లి దండ్రులు కన్నీరు మున్నీరు అయ్యారు. చేతికందివచ్చిన కుమారుడు తిరిగిరాని లోకాలకు చేరిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కార్తీక్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుసుకున్న ఐఐటిహెచ్ క్యాంపస్ మూగబోయింది.

# కళకళలాడుతున్న గోదావరి బేసిన్ జలాశయాలు

- శ్రీరాంసాగర్, నిజాంసాగర్‌లకు పెరిగిన ప్రవాహాలు
- రైతన్నకు వరంగా మారిన వర్షాలు, జోరుగా వ్యవసాయ పనులు



**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోదావరి బేసిన్‌లో ఉన్న నీటిపాదరుల ప్రాజెక్టులు నీటితో నిండి కళకళలాడుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో, రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల ఉధృతిలో గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు చేరుతోంది. గోదావరి పరివాహక ప్రాంత ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు మంగళవారం ఉదయం ఏడుగంటలకు 14141 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో ఉంది. 90.3 టి ఎం సి గరిష్ట నీటి సామర్థ్యంకు గాను 63.469 టిఎంసిల నీరు ఎస్సారెస్పీలోకి వచ్చి చేరింది. కామారెడ్డి జిల్లా నిజామ్‌సాగర్ ప్రాజెక్టులో 17.802 టిఎంసిల గరిష్టనీటి సామర్థ్యంకు గాను 11.743 టిఎంసిల నీరు వచ్చి చేరి నిల్వవుంది. మంగళవారం ఉదయం నిజామ్‌సాగర్ ప్రాజెక్టుకు 4280 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. ఇప్పటికే కడెం ప్రాజెక్టులోకి 48475 కూసెక్కులు నీరు వచ్చింది. సంగారెడ్డి జిల్లా సింగూర్ ప్రాజెక్టు లో ప్రస్తుతం 21.48 టిఎంసిలనీరు నిల్వ ఉంది. అందులో 29.91 టిఎంసిలు గరిష్టంగా నిల్వచేసే సామర్థ్యం కలదు.మేడిగడ్డ వద్ద 5,49,210 క్యూసెక్కుల వదర వస్తున్నది. 75 గేట్లు ఎత్తి 5.49లక్షల క్యూసెక్కులు కిందికి వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు లో 7.60 టిఎంసిలు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 20.18 టిఎంసిలు కాగా ప్రస్తుతం 16.01 టిఎంసిలు నీరు నిల్వఉంది. లోయర్ మానేరు రిజర్వాయర్ లో 24.07 టిఎంసిలు పూర్తి నిల్వసామర్థ్యం కాగా ప్రస్తుం 12.89 టిఎంసిలు ఉంది. మిడ్‌మానేరులో 15.72 టిఎంసిల నీరు ఉంది. దీని పూర్తి నీటి నిలువ సామర్థ్యం 27.50 టిఎంసిలు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు రైతన్నలకు వరంగా మారింది. రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సిమెంట్ పరిశ్రమలో ప్రమాదం

- ఒకరు మృతి.. ఇరువురికి తీవ్రగాయాలు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం మై హోం సిమెంట్ పరిశ్రమలో మంగళవారం ప్రమాదం చోటుచేసుకుంది. బతుకుదెరువు నిమిత్తం పలు రాష్ట్రాల నుండి కూలీలు పనుల నిమిత్తం ఇక్కడకు వచ్చారు. నిత్యం ఎంతో మంది వివిధ పనులు చేసుకుంటూ పదో పరకో సంపాదించుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరి శ్రమలో చోటుచేసుకున్న ప్రమాదంలో ఒక కూలీ మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలిం చారు. సిమెంట్ పరిశ్రమలోని నూతనంగా నిర్మిస్తున్న యూనిట్ - 4 ప్లాంట్ వద్ద ప్రీహీటర్ కప్ హోల్డింగ్స్ సాంకేతిక కారణంతో కూలి పోయింది. గత కొద్దిరోజులుగా సదరు ప్లాంట్ వద్ద పనులు జరుగు తున్నాయి. ఒక్కసారిగా లిఫ్టు కూలిపోవడంతో బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలు అరవింద్ సింగ్(28) మృతి చెందినట్లు హుజూర్‌నగర్ ఆర్‌డిఓ జగదీష్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. మరో ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్ తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంకా శకలాలను తొలగించే కార్యక్రమం కొన సాగుతుంది. ఇంకా వాటి కింద ఎవరైనా ఉన్నారా అనే విషయాన్ని పరిశీలిస్తున్నారు. పరిశ్రమ యాజమాన్య నిర్లక్ష్యమా? భద్రతా లోపమా? సాంకేతిక కారణాలతో ప్రమాదం చోటుచేసుకుందా అనేది అర్థం కాని పరిస్థితి. బతుకు దెరువు నిమిత్తం ఇతర రాష్ట్రాల నుండి పనుల నిమిత్తం వచ్చి కూలీ చేసుకుంటున్న కార్మికులు ఈ సంఘటనకు గురి కావడంతో తోటి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరిగిన సంఘటనను తెలుసుకున్న కోదాడ డిఎస్పీ ప్రకాష్ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. అక్కడున్న కార్మికులందరినీ బయటకు పంపి శకలాలను తొలగించే కార్యక్రమం కొనసాగుతుంది. జరిగిన సంఘటన చర్చనీయాంశంగా మారింది. మేళ్లచెరువు తహసీల్దార్ కొల్లు దామోదర్‌రావు, ఎస్ఐ సురేష్ యాదవ్ తదితరులు అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రమాద కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఐదు నుండి ఎనిమిది మంది మృతి చెందినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని డిఎస్పీ తెలిపారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరిశ్రమలో కొనసాగుతున్న పనులలో బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కూలీలు ఉన్నారు.

# మమ్మల్ని పశుసంవర్ధక శాఖలో విలీనం చేయండి

## సిఎం కెసిఆర్‌కు రాష్ట్ర గోపాలమిత్ర యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** గత 23 ఏళ్లుగా గోపాలమిత్ర పేరుతో మేలైన పశుసంతతిని అభివృద్ధి చేసేందుకు తోడ్పడుతున్న గోపాలమిత్రులను పశుసంవర్ధకశాఖలో విలీనం చేసి క్రమబద్ధీకరించాలని తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర యూనియన్ సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు మారబోయిన రవీందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గొల్ల యాదయ్య యాదవ్ ఆధ్వర్యం లోని ప్రతినిధి బృందం మాట్లాడుతూ గత 23ఏళ్లుగా పశుసంవర్థక శాఖలో పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా 1530మంది గోపాలమిత్రులు పనిచేస్తున్నారని తెలిపారు. తాము రోజు ద్విచక్రవాహనాలపై గ్రామాల్లో తిరుగుతూ రైతు ఇంటి ముంగిట్లో పశువైద్య సేవలతోపాటు ,కృత్రిమ గర్భాధరణ ద్వారా మేలైన పశుసంతతిని పెంపొందించడం, పశువుల పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలు గుర్తించి అవగాహన కల్పిస్తామన్నారు. స్థానిక మండల పశువైద్యుల అనుసంధానం, చిన్న, సన్నకారు రైతులకు మేళకువలు ఇప్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

# అంబులెన్స్‌లో పేలిన ఆక్సిజన్ సిలిండర్

## ప్రమాదస్థలంలోనే డ్రైవర్ మృత్యువాత

**హైదరాబాద్ (వనస్థలిపురం), జులై 25, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ పేలడంతో అంబులెన్స్ డ్రైవర్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని



రోడ్డుపై నుండి జెసిబి సహాయంతో నుజ్జునుజ్జయిన అంబులెన్స్‌ను పక్కకు పెడుతున్న దృశ్యం

ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగిని అంబులెన్స్ డ్రైవర్ మహేష్ (50) వదిలిపెట్టాడు. తర్వాత ఇబ్రహీంపట్నం వైపు నుండి నగరానికి తిరిగి వస్తున్న క్రమంలో బిఎన్‌రెడ్డినగర్ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద డ్రైవర్ అతి వేగంగా, నిర్లక్ష్యంగా అంబు లెన్స్‌ను నడుపుతూ డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో అంబులెన్స్ పల్టీలు కొట్టింది. అంబులెన్స్‌లో ఉన్న ఆక్సిజన్ సిలిండర్ పేలి పెద్దఎత్తున శబ్దాలతో మంటలు వ్యాప్తి చెందాయి. సమాచారాన్ని అందు కున్న వనస్థలిపురం పెట్రోలింగ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేసారు. అప్పటికే అంబులెన్స్‌లో ఉన్న డ్రైవర్ మహేష్ తీవ్రగాయాలై మృతి చెందాడు. అంబులెన్స్ డ్రైవర్ మహేష్ చిట్యాల మండలం ఎలిమినేడు గ్రామం, ఇతనికి భార్య, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. అంబులెన్స్‌లో సిలిండర్లు పేలడంతో చుట్టుపక్కల దుకాణాల అద్దాలు పగిలాయి. దారిన పోయేవారికి ప్రమాదం తప్పింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ షాక్‌తో భార్యభర్తల మృతి

## అనాథలైన చిన్నారులు

**జహీరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో భార్య భర్తలు మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండల పరిధిలోని బిడకన్న గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన భార్య భర్తలైన ముక్కనగారి దేవదాసు (34), ముక్కనగారి మరియమ్మ (32)లు వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారు. మంగళవారం భర్త పనిపై జహీరాబాద్ పట్టణానికి వెళ్లగా భార్య మరియమ్మ వ్యవసాయ పొలాలకు వెళ్లింది. వ్యవసాయ భూముల వద్ద అడవిపందుల బెడద అధికంగా ఉండటంతో పొలం చుట్టూ జీఏ వైరును బిగించి విద్యుత్‌ను సరఫరా చేస్తూన్నారు.

వైర్లకు విద్యుత్ సరఫరా ఉన్నట్లు మరచిపోయిన మరియమ్మ అటుగా వెళ్లగా కరెంట్ షాట్ తగిలి అక్కడికి అక్కడే మృత్యువాద పడింది. జహీరాబాద్‌లో పనులు ముగించుకుని ఇంటికి వచ్చి భార్య మరియమ్మకు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో భర్త దేవదాసు వ్యవసాయ పొలం వద్దకు చేరుకోగా భార్య కింద పడిపోయి ఉండటంతో అదరాబదరంగా వచ్చి భార్యను లేపే యత్నం చయడంతో భర్తకు సైతం కరెంట్ షాట్ తగిలి తను సైతం అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడన్నారు. అటుగా ఉన్న వారు విషయాన్ని గమనించి ఝరాసంగం పోలసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరకుని పరిస్థితిని సమీక్షించి శవాలను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి శవాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. భార్యభర్తలు ఒకే సారి విద్యుత్ షాక్‌తో మృతి చెందడటంతో పిల్లులు అనాదలయ్యారు. భార్య భర్త మృతితో గ్రామం విషాద చాయల్లో మునిగిపోయింది.

# నిరంతరంగా కురుస్తున్న వర్షం ధాటికి ట్రాఫిక్ వ్యవస్థ కుదేలు

- రోడ్లపై నదులను తలపిస్తున్న వరద నీరు
- ఫ్లైఓవర్లపైనా భారీగా నిలిచిన వైనం

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** జంట నగరాలలో సోమవారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షం ట్రాఫిక్ వ్యవస్థను ఒక్కసారిగా కుదేలు చేసింది. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలలో ఏకధాటిగా కురుస్తున్న వర్షం ధాటికీ రోడ్లన్నీ జలమయమై నదులను తలపిస్తుండడంతో వాహనదారులు ఎక్కడికక్కడ ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోయి నరకయాతన



అనుభవించసాగారు. భారీ వర్షం కారణంగా హైదరాబాద్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే పి.వి నరసింహారావు ఫ్లై ఓవర్ సహా నగరంతో పాటు శివార్లలోని అన్ని ఫ్లై ఓవర్లపై చాలా చోట్ల వరద నీరు నిలిచి పోవడంతో అక్కడ కూడా వాహనాలు సాఫీగా వెళ్లలేక పోయాయి. వాహనదారుల ఇక్కట్లను తొలగించేందుకు, ప్రజల అవస్థలను దూరం చేసేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు కొంతమేరకే ఫలితాలు ఇస్తుండడం గమనార్హం,

వర్షాకాలానికి తోడుగా బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడడంతో రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం సాయంత్రం నుంచి కురుస్తున్న భారీ వర్షం గ్రేటర్ హైదరాబాద్‌ను నిండా ముంచింది. చిన్నపాటి వర్షానికే సిటీ రహదారులన్నీ చెరువులను తలపించడం తెలిసిందే. ఇక భారీ వర్షం పడితే అంతే సంగతులన్నది విదితమే. వారం రోజుల క్రితం వరుసగా మూడు రోజుల పాటు కురిసిన వర్షాల వల్ల తలెత్తిన కష్టాలను ప్రజలు ఇంకా మరచిపోక ముందే మళ్లీ వానలు దంచికొడుతుండడంతో అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. నిన్నమొన్నటి వరకు ముంబాయి, బెంగళూరు నగరాలలో కురిసిన భారీ వర్షాలకు ఆయా నగరాలలో ప్రజల అవస్థలను టీవీలలో చూసిన భా గ్యనగర వాసులకు ఈ కష్టాలు నిజంగా ఎలా వుంటాయనేది మరోమారు తెలిసి వచ్చింది. బంగాళాఖాతంలో వాయుగుండం వల్ల జంట నగరాలతో పాటు శివార్లలో సోమవారం సాయంత్రం ఆరు గంటల నుంచే వర్షం మొదలవగా గంట వ్యవధిలోనే అన్ని ప్రాంతాలలో భారీగా మారడంతో రోడ్లన్నీ ఏర్లుగా మారాయి. భారీ వర్షం వల్ల అనేక చోట్ల కాలనీలు నీట మునగగా పల్లపు ప్రాంతాల్లో వరదనీరు ముంచెత్తి ఇళ్లను ముంచేశాయి. భారీ వర్షం ధాటికీ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరి ధుల్లో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్థంగా మారిపోయింది. నగరంలోని ప్రధాన రహదారులైన అఫ్జల్‌గంజ్, ఉస్మాన్‌గంజ్, మొజంజాహీ మార్కెట్, లక్డికాపూల్, ఖై రతాబాద్, పంజగుట్ట, సనత్‌నగర్ మార్గం, చార్మినార్, అఫ్జల్‌గంజ్ కోఠి, ముషీరాబాద్ మీదుగా సికింద్రాబాద్ మార్గం, దిల్‌సుక్‌నగర్, కోఠి మీదుగా మొజంజాహీ మార్కెట్, సనత్‌నగర్ మార్గం, సికింద్రాబాద్ బాలానగర్ మీదుగా పటాన్‌చెరు వెళ్లే మార్గం, దిల్‌సుక్‌నగర్, మూసారాంబాగ్, కోఠి మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్లే మార్గం ఒ క్కసారిగా అతలాకుతలమయ్యాయి. ఇదే సమయంలో వివిఐపిలు, ఐటి కంపెనీలు ఎక్కువగా వుండే మాదాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ ప్రాంతాల లోనూ వర్షం ధాటికి వరద నీరు రోడ్లను ముంచెత్తింది. దీంతో పాటు మొహదీపట్నం, గచ్చిబౌలి, లింగంపల్లి మార్గం సైతం పూర్తిగా జలమయమయ్యింది. లింగంప ల్లి వద్ద గల రైల్వే బ్రిడ్జి కింద వారం రోజుల క్రితం భారీ వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలను రెండు రోజుల పాటు ఆపివేయడం తెలిసిందే. దీంతో పాటు ఇ తర ప్రాంతాలలోని సబ్ వేలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది, ఇక హైదరాబాద్ నుంచి విజయవాడ, బెంగళూరు, ముంబాయికి వెళ్లే జాతీయ రహదారులు సైతం వరద నీటితో పోటెత్తాయి. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలలో వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షం కారణంగా రహదారులు చాలా ప్రాంతాలలో దెబ్బతిన్నా యి. అనేకచోట్ల గోతులు ఏర్పడగా వాటిని ఆర్ అండ్ బి, బల్దియా అధికారులు తాత్కాలికంగా సరిదిద్దుతున్న తరుణంలో మళ్లీ వర్షం మొదలవడంతో పరిస్థితులు మ ళ్లీ మొదటికి వచ్చాయి. ఈ ఏడాది వర్షాకాలం మొదలైన తరువాత వారం రోజుల క్రితం భారీగా వర్షం కురవగా ఇప్పుడు మరోసారి వరుసగా రెండు రోజులుగా వాన పడుతోంది. వర్షం కురిసే విషయాన్ని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించడం, ప్రజలు అవసరం అనుకుంటేనే బయటకు రావాలని పోలీసులు కోరడం జరుగు తున్నా కార్యాలయాలకు వెళ్లిన వారు, ఉద్యోగాలు చేస్తున్న వారు, వ్యాపార వర్గాలు, కూలీలు, తప్పనిసరిగా బయటకు రావాల్సి వుండడంతో వీరంతా ట్రాఫిక్ జాంలో ఇరుక్కు పోయారు. ప్రధాన రహదారులతో పాటు వాటికి అనుసంధానంగా వుండే సమాంతర మార్గాలలో కూడా వరదనీరు నదులను తలపించి ప్రవహించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను చవిచూశారు. గచ్చిబౌలి, షేక్‌పేట్, గుడిమల్కాపూర్, మొహదీపట్నం, అత్తాపూర్, డైరీఫాం, బెంగ ళూరు జాతీయ రహదారిపై గల మీర్ ఆలం చెరువు మార్గం, రామాంతపూర్, ఉప్పల్ రింగురోడ్డు, నాగోల్ తదితర మార్గాలలో వరద నీరు భారీగా చేరడంతో చాలాచోట్ల వాహనాలు నీట మునిగాయి. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ చెబుతుండడంతో ట్రాఫిక్ ఇక్కట్లు, ప్రజల అవస్థలు అప్పటి వరకు తీరేలా లేవు.

### ఫ్లైఓవర్లు,అండర్‌పాస్‌లలోనూ వరదనీరు.. తప్పని ట్రాఫిక్‌జాంలు

ఇదిలావుండగా ఫ్లై ఓవర్ బ్రిడ్జిలతో పాటు అండర్ పాస్‌లలోనూ వరదనీరు నిలిచి పోవడంతో ట్రాఫిక్‌జాంలు తప్పడంలేదు పివి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే పైనా వరద నీరు నిలిచి పోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇతర ప్రాంతాలలోని ఫ్లై ఓవర్లపైనీ వరదనీరు భారీగా నిలిచిపోవడంతో వాహనాలు సాఫీగా వెళ్లలేక పోయాయి. ఇదే సమయంలో పలుచోట్ల అండర్ పాస్‌ల మార్గాలలోనూ వరదనీరు నిలిచిపోయి ట్రాఫిక్ జాంలకు ఆస్కారం ఏర్పడింది.

# ప్రమాదపుటంచునా తాడిచర్ల ఊరచెరువు

-గండిపడితే ఏఎమ్మార్ బాధ్యత వహించాలి

-ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు

-ఇరిగేషన్ డిఈతో పరిశీలించిన ఎంపిపి

మల్హర్‌రావు, జూలై 25, ప్రభాతవార్త

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలకేంద్రమైన తాడిచర్ల ఊరచెరువులోకి అదనపు నీరు భారీగా చేరడంతో చెరువు ప్రమాదకరంగా మారిందని, చెరువుకు గండిపడితే దీనికి పూర్తి బాధ్యత బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ బాధ్యత వహించాలని ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఊర చెరువును డిఈ



మధుసూదన్ రావు, ఆయకట్టు రైతులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా విలేకరులతో ఎంపిపి మాట్లాడారు. ఏక్షణంలోనైనా చెరువుకు గండి పడే అవకాశం ఉందన్నారు. దీంతో ఆయకట్టు రైతులు, గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నట్లుగా తెలిపారు. గతంలో ఉన్న తారు రోడ్డు వెంట ఉండే కల్వర్టుల ద్వారా వరద నీరు మానేరులోకి వెళ్లేదని, మానేరు రోడ్డు వెంట ఉన్న కల్వర్టులను తొలగించడంతో మానేరులోకి వెళ్లే దాదాపు 500ఎకరాలకు సరిపడా అదనపు వరద నీటిని ఏఎమ్మార్ అధికారులు చెరువులోకి మళ్లించడంతో ఈప్రమాదానికి దారి తీసిందన్నారు. ఓసిపి అధికారులు ముందు చూపు లేకనే వరద నీరు వెళ్లేందుకు ఉన్న కల్వర్టులు తొలగించి కరకట్ట కట్టడంతో చెరువులోకి అదనపు నీరుతో పాటు కలుషిత నీరు చేరిందని మండిపడ్డారు. ఈవిషయాన్ని ఇరిగేషన్ అధికారులు చిత్తశుద్ధితో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేదంటే రైతులు, గ్రామస్తుల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఓసిపి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆయకట్టు రైతులకు హామీ ఇచ్చారు. చెరువులోకి విషపు నీరు రాకుండా చూడాలని మత్స్యకారులు, రైతులు డిఈని కోరారు. ఈకార్యక్రమంలో ఏఈ రంజిత్, వార్డు సభ్యుడు బండి స్వామి, నాయకులు బొబ్బిలి రాజు గౌడ్, రైతులు పాల్గొన్నారు.

# జీపి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-జిల్లా నాయకులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్

-20వ రోజుకు చేరుకున్న జీపి కార్మికుల సమ్మె

కాటారం, జూలై 25, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారంకు 20వ రోజుకు చేరుకుంది. చేపడుతున్న నిరవధిక సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్, ఇనుగాల కొండయ్యలు మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు గత 20రోజుల తరబడి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేపడుతున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. పంచాయతీ కార్మికుల యొక్క కోరికలు గొంతెమ్మ కోరికలు కావని అన్నారు. గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న ప్రతి ఒక్క కార్మికున్ని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతి యేటా ప్రవేశపెడుతున్న బడ్జెట్ ద్వారా వేతనాలను ఇవ్వాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పిఆర్‌సి ప్రకారం రూ.19,500వేతనం చెల్లించాలని, ప్రతి కార్మికునికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికునికి రూ.10లక్షల చెల్లించాలన్నారు. కార్మికుడు చనిపోతే వారి దహన సంస్కారాల నిమిత్తం రూ.30వేలను గ్రామ పంచాయతీ ఇప్పించేందుకు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు.



జీఓ నంబర్ 51ను రద్దు చేసి జీఓ నంబర్ 60ప్రకారం రూ.15,600/19,500లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈసమ్మెలో జేఏసీ నాయకులు, మండలంలోని పంచాయతీ కార్మికులు, మహిళా పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# కాటారం పోలీసుల సేవలు అభినందనీయం

-ప్రధాన కూడలిలో ఏర్పడిన గుంత పూడ్చివేత

కాటారం, జూలై 25, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతను కాటారం పోలీసుల ఆధ్వర్యంలో ట్రాక్టర్ సహాయంతో గుంతను పూడ్చి వేపించారు. ప్రతి నిత్యం భారీ వాహనాలు ఈమార్గం గుండా ప్రయాణం చేయడంతో పాటు అనేక లారీల టైర్లు



కూడా పగిలి పోయి భారీ శబ్దం వినపడేది. అంతేగాకుండా కురుస్తున్న వర్షాలకు చిన్నగా ఏర్పడిన గుంత వాహనాల లోడ్‌తో పెద్దగా ఏర్పడింది. దీంతో అట్టి గుంతలో చాలా మంది ద్విచక్ర వాహనదారులు పడి గాయాలపాల య్యారు. భారీ ప్రమాదం జరుగక ముందే గమనించిన పోలీసులు కాటారం సిఐ పొన్న మనేని రంజిత్ రావు ఆదేశాల మేరకు కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ వెంటనే స్పందించి ప్రమాద కరమైన గుంతను వెంటనే పూడ్చి వేపించారు. దీంతో వాహనదారులకు తాత్కాలికంగా ఇబ్బం దులు తప్పినట్లయ్యింది. వాహనదారులు, ప్రజ లు పోలీసుల సేవలను కొనియాడుతూ అభినందిస్తున్నారు.

# మహిళలు హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

-ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

గోవిందరావుపేట ప్రభాతవార్త:

సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వివక్షతకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు చేయాలని, అవసరమైతే తిరగబడాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఐద్వా జిల్లా జనరల్ బాడీ సమావేశం కారం రజిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లక్ష్మీ హాజరై మాట్లాడుతూ.. రోజురోజుకు మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరుగుతున్నాయని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ స్త్రీల పట్ల ఇంకా వివక్షత కొనసాగుతుందని అన్నారు. వావివర్సలు మరిచి లైంగిక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. దేశంలో మణిపూర్ రాష్ట్రములో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన మొత్తం సమాజానికి, దేశానికి సిగ్గుచేటని అన్నారు. అక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని, మణిపూర్‌లో శాంతిని పునరుద్దరించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఐద్వా నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా కారం రజిత, ప్రధాన



కార్యదర్శిగా బచ్చలి సౌమ్య, కోశాధికారిగా కొయ్యడ లక్ష్మి, ఉపాధ్యక్షులుగా సాధన పెల్లి దేవమణి, ఆర్.నిలాదేవి, పేరం రమాదేవి, సహాయ కార్యదర్శులుగా కందుల రాజేశ్వరి, గాదె స్వరూప, మద్దె సుహాసిని, కమిటీ సభ్యులుగా బొగ్గుల దీపిక, ధనిశెట్టి శ్రీలత, జిమ్మ జ్యోతి, సునార్కని నిర్మల, బత్తుల కోటేశ్వరి, గొంది సీత ఎన్నియ్యారు.




## వర్షంలో కొనసాగిన జీపి కార్మికుల సమ్మె



మహాముత్తారం, జూలై 25, ప్రభాతవార్త

రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేపడుతున్న కానీ ప్రభుత్వ యంత్రాంగంలో చీమ కుట్టినట్లు కాకపోవడం బాధకరమన్నారు. మంగళవారం మహాముత్తారం మండలంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కూడా పంచాయతీ కార్మికులు తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈనిరసన కార్యక్రమంలో మహముత్తారం మండల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై కాటారం చేరుకున్న సైకిల్ యాత్ర



కాటారం, జూలై 25, ప్రభాతవార్త

విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుండి చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారంకు కాటారంకు చేరుకుందని ఎస్ఎఫ్ఐ బాధ్యులు ప్రకటనలో వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజు, చెన్నూరి రాజు, నరేష్, గజ్జల కార్తీక్, సాయిచరణ్, తరుణ్, విజయ్, రిత్వీక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు శ్రీనుబాబు పరామర్శ

కాటారం, జూలై 25, ప్రభాతవార్త

కాటారం మండలంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలతో పాటు, అనారోగ్యం భారీన పడ్డ, గాయపడ్డ కుటుంబాలను మంగళవారం ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించి ఓదార్చారు. అలాగే వివిధ కారణాలతో మరణించిన వారి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెండు దేశాల మధ్య నమ్మకం పోయింది

## బ్రిక్స్ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్



న్యూఢిల్లీ,జులై 25: 2020లో వాస్తవాధీన రేఖ వెంట చోటు చేసుకొన్న పరిణామాల కారణంగా భారత్-చైనా మధ్య వ్యూహాత్మక, ప్రజా రాజకీయ సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య విశ్వాసం కనుమరుగైందన్నారు. దక్షిణాఫ్రికాలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశంలో ఆయన చైనా అత్యున్నత దౌత్యవేత్త వాంగ్‌యీతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ఇబ్బందికర పరిస్థితులను తొలగించేందుకు నిరంతరం చర్యలు చేపట్టాలని అజిత్ ధోవల్ పేర్కొన్నారు. చైనా పొలిట్‌బ్యూరో సభ్యుడైన వాంగ్ యీ బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ దేశ విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ దీనికి గైర్హాజయ్యారు. చైనా తరఫున వాంగ్ యీ, భారత్ తరఫున అజిత్ ధోవల్ సరిహద్దు సమస్యపై చర్చించేందుకు ప్రత్యేక ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ఇక బ్రిక్స్ సమావేశంలో ధోవల్ మాట్లాడుతూ సైబర్ భద్రతపై సమష్టిగా కలిసి పనిచేయాలని మిత్ర దేశాలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను పునరుద్ధరణకు ప్రధాని మోదీ, షీజిన్‌పింగ్ బాలీలో జరిగిన జీ 20 సమావేశంలో అంగీకరించినట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించిన కొద్దిసేపటికే, ధోవల్-వాంగ్ భేటీపై భారత విదేశాంగ శాఖ ప్రకటన వెలువరించింది. దీనిలో భారీ సదస్సు అంశం ప్రస్తావించకపోవడం విశేషం. మరోవైపు చైనా ప్రతినిధి వాంగ్‌యీ మాట్లాడుతూ, ఇరు దేశాలు పరస్పరం వ్యూహాత్మక విశ్వాసాన్ని పెంచుకుని, సహకారంపై దృష్టిపెట్టి అడ్డంకులను దాటాలన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను పూర్వ స్థితికి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. చైనా ఎప్పుడూ ఆధిపత్య ధోరణి ప్రదర్శించబోదని, భారత్‌తో సహా ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. బహుళ ధ్రువ ప్రపంచాన్ని, అంతర్జాతీయ సంబంధాల్లో ప్రజాస్వామ్య ధోరణికి చైనా మద్దతు ఇచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. భారత్-చైనా సంబంధాలు కేవలం ఇరు దేశాలకే కాకుండా, ఈ ప్రాంతం మొత్తానికి చాలా కీలకమని వాంగ్‌యీ, ధోవల్ అంగీకరించారు. ఇటీవల ఇండోనేషియా రాజధాని జకార్తాలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, వాంగ్‌యీ భేటీ అయ్యారు. వీరిద్దరు సరిహద్దు సమస్యపై చర్చించిన కొన్ని రోజులకే ఈ భేటీ జరగడం విశేషం. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం తన కెరీర్‌లోనే అత్యంత కఠిన సమస్యగా ఇటీవల జైశంకర్ వ్యాఖ్యానించారు. ఈ వివాదం తేల నంత వరకు ఇరుదేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## చైనా విదేశాంగమంత్రి కిన్‌గాంగ్ తొలగింపు,కొత్త మంత్రి వాంగ్‌యి



బీజింగ్, జులై 25: ఒక నెల రోజులుగా ప్రజలకు కనిపించకుండా ఉన్న చైనా విదేశాంగమంత్రి కిన్ గాంగ్‌ను ప్రభుత్వం ఆ పదవి నుంచి తొలగించారని దేశ అధికారిక మీడియా తెలిపింది. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్త విదేశాంగమంత్రిగా వాంగ్‌యిని చైనా అత్యున్నత శాసనసభ నియమించింది. దీంతో విదేశాంగ మంత్రి పదవి నుంచి కిన్‌గాంగ్‌ను తొలగించినట్లు అధికార వార్తాసంస్థ గ్జిన్హువా తెలిపింది. చైనాకు విదేశీ వ్యవహారాల మంత్రులుగా సేవ లందించిన వారిలో పిన్నవయస్కుడు కిన్‌గాంగ్. ఆయన వయస్సు 57.ఆయన అంతకుముందు యుఎస్‌కు రాయబారిగా పని చేశారు.అయితే ఆయన గత జూన్ 25నుంచి జనంలోకి రాలేదు. ఆరోగ్య కారణాలరీత్యా కిన్‌గాంగ్ విధుల్లో లేడనిమాత్రమే ఆయన మంత్రిత్వశాఖ తెలిపింది. అయితే ఈ విషయమై పూర్తి వివరాలు లభ్యంగాని దృష్ట్యా ఊహాగానాలకు తెరలేసింది. కిన్ తొలగింపునకు ఇతమిద్ధంగా కారణాలు తెలియనప్పటికీ దేశ అధ్యక్షుడు జిన్‌పిన్ ఉత్తర్వులపై సంతకం చేశారు. కాగా, దేశ అధ్యక్షుడు జిన్ పింగ్‌కు కిన్ ఎంతో విశ్వాసపాత్రుడు. ఏదిఏమైనా విదేశాంగమంత్రి పదవి నుంచి కిన్‌గాంగ్‌ను తొలగింపుపై దేశ అగ్రనాయకత్వం పెదవి విప్పడంలేదు. రష్యా డిప్యూటీ విదేశాంగమంత్రి అండ్రేయి రుడెండోను కిన్‌గాంగ్ బీజింగ్‌లో సమావేశం అయిన తర్వాత గత జూన్ 25 నుంచి ఆయన కనిపించడంలేదు. దాంతో ఆయనను తొలగించారని ఊహాగానాలు చెలరేగాయి.



## మయన్మార్ నుంచి మణిపూర్‌కు..
# రెండు రోజుల్లో 700 మంది

ఇంఫాల్, జులై 25: తెగల మధ్య వైరం కారణంగా మణిపూర్‌లో రెండు నెలలకుపైగా ఘర్షణ వాతావరణం నెలకొంది. రాష్ట్రంలో శాంతి నెలకొల్పేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఈ క్రమంలోనే మరో కొత్త అంశం మణిపూర్ ప్రభుత్వాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. సుమారు 700 మందికిపైగా మయన్మార్ వాసులు మణిపూర్‌లోకి ప్రవేశించినట్లు తెలిసింది. వీరిలో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అస్సాం రైఫిల్స్ సెక్టార్ 28 అందించిన సమాచారం ప్రకారం 718 మంది మయన్మార్ వాసులు జులై 23-24 తేదీల్లో మణిపూర్‌లోని చందేల్ జిల్లాలోకి ప్రవేశించారు. వీరిలో 301 మంది పిల్లలు, 208 మహిళలు, 209 మంది పురుషులు ఉన్నారు. వీరంతా సరైన ప్రయాణ పత్రాలు లేకుండా రాష్ట్రంలోకి ప్రవేశించారని వెల్లడించింది. 'సరైన ప్రయాణ పత్రాలు లేకుండా మయన్మార్ నుంచి భారత్‌లోకి ప్రవేశించిన వారిని వెనక్కి పంపేయాలని అస్సాం రైఫిల్స్‌కు సూచించాం. వీసా, అధీకృత ప్రయాణ పత్రాలు లేకుండా మయన్మార్ నుంచి ఎవరిని మణిపూర్‌లోకి అనుమతించవద్దని కేంద్ర హోం శాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయి. రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మయన్మార్ వాసులను మణిపూర్‌లోకి అనుమతించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అస్సాం రైఫిల్స్‌కు తెలియజేశాం' అని మణిపూర్ చీఫ్ సెక్రెటరీ డా.వినీత్ జోషి తెలిపారు. మణిపూర్‌లో ఆందోళన కారులకు మయన్మార్ నుంచి ఆయుధాలు సరఫరా అవుతున్నట్లు గత నెలలో ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. గత నెలలో మయన్మార్ నుంచి మణిపూర్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న నలుగురిని భద్రతా దళాలు అరెస్టు చేశాయి. ఈ క్రమంలో మయన్మార్ వాసులు మణిపూర్‌లోకి ప్రవేశించడంపై మణిపూర్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

# ఇండియన్ ముజాహిద్దీన్, పిఎఫ్ఐలోనూ ఇండియా ఉంది



ప్రతిపక్షాలపై మోడీ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జులై 25: విపక్షాలపై ప్రధాని నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. మంగళవారం నిర్వహించి బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో విపక్ష పార్టీలపై ప్రధాని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించినట్లు విశ్వసనీ వర్గాలు పేర్కొన్నాయి. ఒక లక్ష్యమంటూ లేని ముందుకెళ్లే విపక్షాలను నేను ఇంత వరకుచూడలేదు. పేరులో ఇండియా ఉంటే సరిపోదు. ఈస్ట్ ఇండియా కంపె నీతోపాటు ఇండియన్ ముజాహిదీన్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉంది అంటూ ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు చేసినట్లు బిజెపినేత రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. బెంగళూరులో గతవా రం జరిగిన విపక్షాల భేటీపై కూడా మోడీ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఇండియా పేరుతో తమను తాము పొగుడుకుంటున్నారు. భారత జాతీయ కాంగ్రెస్, ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్. పాపు లర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఇందులో కూడా ఇండియా ఉంది. ఇండియా అనే పేరును పెట్టుకున్నంత మాత్రాన ఏమీ ఒరిగిపోదు. దేశం పేరును ఉపయో గించి ప్రజలను తప్పుదోవ పట్టించలేరు అని ప్రధాని మాటలను ఉటంకిస్తూ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. మణిపూర్ హింసాకాండపై ప్రధాని ప్రకటన చేయాలని గత మూడురోజుల నుంచి విపక్ష పార్టీలు పార్లమెంట్‌ను స్తంభింప చేయడంతో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటమి, నిరాశ, నిస్సహాయంతో అలసిపోయిన ప్రతిపక్షాలకు మోడీని వ్యతిరేకించటం ఒకటే ఎజెండా పెట్టుకు న్నాయని అభివర్ణించారు. ప్రతిపక్షంగా ఉండేందుకు వారు నిర్ణయిం చుకు న్నారని వారి ప్రవర్తన తెలియజేస్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల మద్దతుతో బిజెపి సులువుగా మళ్లీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మణిపూర్ వివాదంతో పార్లమెంట్‌లో కీలక చట్టాన్ని ప్రవేశపెట్టాలని భావించిన కేంద్రం వ్యూహానికి ఎదురుదెబ్బ తగిలింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు రోజు మణిపూర్ భయానక వీడియో వెలుగులోకి వచ్చింది. దీంతో వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయసభలు పెద్దగా పని లేకుండానే పదే పదే వాయిదాపడుతూనే ఉన్నాయి. ఈ వీడియో బయటకు వచ్చిన తర్వాత మణిపూర్ హింసపై మోడీ మొదటిసారి నోరు విప్పారు. దోషులను వదిలిపె ట్టమని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పిన ప్రధాని మణిపూర్ ఆడబిడ్డలకు జరిగిన దానిని ఎప్పటికీ క్షమించలేమని అన్నారు. అయితే విపక్షాలు మాత్రం మోడీ ప్రకటనపై సంతృప్తి చెందలేదు. దీనిపై ఉభయ సభల్లోనూ ప్రధాని మాట్లాడాల్సిందేనని పట్టుబట్టాయి.

# మోడీజీ..మీకు సాయం కావాలంటే మమ్మల్ని పిలవండి

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, జులై25: విపక్ష కూటమి ఇండియాపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ పేర్లతో తమ కూటమిని పోల్చడంపై మండిపడ్డారు. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను మా కూటమి నియంత్రిస్తుంది. బాధిత మహిళల, చిన్నారుల కన్నీళ్లను తుడవగలుగుతుంది. ప్రజలందరికీ ప్రేమను పంచుతుంది. మణిపూర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పుతుంది. మేము భారతీయులం. ప్రధాని మోడీ మీకు ఎలాంటి సహాయం కావాలన్నా మమ్మల్ని పిలవండి అని ట్విటర్ వేదికగా తెలిపారు. పార్లమెంట్‌లో మణిపూర్ అంశంపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రతిపక్ష ఎంపిలు నిరసన చేపట్టారు. దీంతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నందున ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్యం లేకుండా ముందుకెళ్లే విపక్షాలను ఇంతవరకు చూడలేదని బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన వ్యాఖ్యానించారు. విపక్షాలు అధికారంలోకి రావాలనుకోవడం లేదు. ఎప్పటికీ విపక్షంలోనే ఉండాలని అవి నిర్ణయించు కున్నట్లు కనిపిస్తోంది. పేరులో ఇండియా ఉంటు సరిపోదు. వారు దేశ ప్రజలను తప్పుదోవపట్టించేందుకు ఆ పదాన్ని ఉపయోగించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉంది అంటూ విపక్షాలను ఉద్దేశించి ప్రధాని తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మణిపూర్ అంశంపై చర్చలకు ప్రభుత్వం సిద్ధమని హోంమంత్రి అమిత్‌షా మాట్లాడతారని ప్రకటించినా విపక్ష ఎంపీలు మాత్రం నిరసన కొనసాగిస్తున్నారు.

# 'పాకిస్థానీలు ఆ 'చిప్ప'ను పక్కన పడేయాలి

## ఆర్మీచీఫ్ ఆసిం మునీర్ వ్యాఖ్య



ఇస్లామాబాద్, జులై 25: పాకిస్థాన్ విదేశీ రుణాలపై ఆధారపడడాన్ని మానే యాలని ఆ దేశ ఆర్మీచీఫ్ జనరల్ ఆసిం మునీర్ హితబోధ చేశారు. సొంత కాళ్లపై నిలబడడం నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఆయన ఖానేవాల్ మోడల్ అగ్రికల్చర్ ఫామ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, 'పాకిస్థానీలు ఉత్సాహవంతులు, ప్రతిభావంతులు, గర్వించదగినవారు. పాక్ వాసులు కచ్చితంగా చిప్పను (బెగ్గర్స్ బౌల్) విసిరేయాలి' అని వ్యాఖ్యానించారు. అన్ని రకాల శక్తులను పాక్‌కు భగవంతుడు ఇచ్చాడని ఆసిం మునీర్ అన్నారు. తమ దేశ ప్రగతిని ప్రపంచంలో ఏ శక్తి ఆపలేదని తెలిపారు. దేశం, ప్రజల మధ్య తల్లీబిడ్డల బంధం ఉందని ఆయన వెల్లడించారు. ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడే వరకు పాక్ ఆర్మీ విశ్రమించదని మునీర్ స్పష్టం చేశారు. త్వరలోనే పాక్ ఓ వ్యవసాయ విప్లవాన్ని చూస్తుందని జోస్యం చెప్పారు. తాము దేశం మొత్తం మోడల్ ఫామ్‌లను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇవి చిన్న రైతులకు ఆధునిక సేద్యంలో సాయం చేయడానికి ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. పాకిస్థాన్ చైనా నుంచి మరో భారీ రుణం అందుకోవడానికి సిద్ధమైన సమయంలో ఆర్మీచీఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఇటీవల ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరో 600 మిలియన్ డాలర్ల రుణాన్ని పొందేందుకు ప్రయత్నాలు తీవ్రం చేశారు. ఒక్క జులై నెలలోనే పాక్ ప్రభుత్వం మొత్తం 2.44 బిలియన్ డాలర్ల మేరకు అప్పు చేసింది. వీటిల్లో చైనా నుంచి తెచ్చుకొన్న 2.07 బిలియన్ డాలర్లు కూడా ఉన్నాయి. ఇటీవల ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీస్ తన నివేదికలో పాక్ కష్టాలను వెల్లడించింది. పాక్ ఎదుర్కొంటున్న ఆర్థిక నిల్వ కొరత ప్రభావం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంపైనే కాకుండా, భవిష్యత్‌లో దేశ అవసరాలను తీర్చుకునేందుకు భయంకరమైన సవాల్ విసురుతుందని అభిప్రాయపడింది. తాజా ఆర్థిక సంవత్సరంలో అసలు, వడ్డీ కలిపి పాకిస్థాన్ 25 బిలియన్ డాలర్ల మేర చెల్లించాల్సి ఉంది. కానీ తాజా పరిస్థితుల నేపథ్యంలో చెల్లింపు ప్రక్రియ వాయిదా పడింది. రానున్న రోజుల్లో పాక్‌కు ఇది మరింత భారంగా తయారవుతుందని మూడీస్ వెల్లడించింది. తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా దీర్ఘకాలిక ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని పాకిస్థాన్ నడుచుకోవాలని మూడీస్ నొక్కి చెప్పింది.అయితే పాకిస్థాన్‌లో రాబోయే ఎన్నికలు ముగిసిన తర్వాతనే ఆ దిశగా స్పష్టత వచ్చే అవకాశముందని పేర్కొంది.



# మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలు పాక్షిక పునరుద్ధరణ

న్యూఢిల్లీ, జులై 25: జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో దాదాపు రెండున్నర నెలల తరువాత ఇంటర్నెట్ సేవలను పాక్షికంగా పునరుద్ధరించారు. బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలకు అనుమతించిన ప్రభుత్వం మొబైల్ ఇంటర్నెట్ సేవలపై మాత్రం నిషేధం కొనసాగించింది. అలాగే సోషల్ మీడియా వెబ్‌సైట్లను నిలిపివేశారు. వైఫై హాట్ స్పాట్లకు అనుమతి ఇవ్వలేదు. యూజర్లు విపిఎన్ సాఫ్ట్‌వేర్‌లను తొలగించాలని, కొత్త వాటిని ఇన్‌స్టాల్ చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మెయితీ, కుకీ తెగల మధ్య ఘర్షణలు చోటు చేసుకోవడంతో మే 3 నుంచి మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను కొందరు వ్యక్తులు నగ్నంగా ఊరేగించిన ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటన పార్లమెంట్‌ను కుదిపేస్తున్నది. మణిపూర్ అంశంపై ప్రభుత్వం చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని. కేంద్రం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వాల అలసత్వం వల్లే రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా తయారయ్యాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ఎయిర్‌హోస్టెస్ గీతికా శర్మ కేసు..
# సంచలన తీర్పు వెల్లడించిన ఢిల్లీ కోర్టు



న్యూఢిల్లీ, జులై 25: హర్యానాలో సంచలనం సృష్టించిన ఎయిర్‌హోస్టెస్ గీతికా శర్మ ఆత్మహత్య కేసులో ఆ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే గోపాల్ గోయల్ కందాకు భారీ ఊరట లభించింది. 11 యేళ్ల కిందటి నాటి ఈ కేసులో కందాని నిర్దోషిగా ప్రకటిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించింది ఢిల్లీరౌస్ ఎవెన్యూ కోర్టు. ప్రముఖ వ్యాపారవేత్త అయినా కందాకు చెందిన ఎండిఎల్ఆర్ ఎయిర్‌లైన్స్‌లో గీతికా శర్మ ఎయిర్‌హోస్టెస్‌గా పనిచేసేది. అదే సమయంలో కందాకు చెందిన ఓ కంపెనీకి ఆమె డైరెక్టర్‌గా కూడా బాధ్య తలు చేపట్టింది. అయితే 2012 ఆగస్టు 5వ తేదీన ఢిల్లీ అశోక్ విహార్‌లోని తన ఇంట్లో ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. ఆ సమయంలో సిర్సా ఎమ్మెల్యే అయిన కందా, కాంగ్రెస్ భూపిందర్ సింగ్ హుడా నేతృత్వంలోని ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి హోదాలో ఉన్నారు. అయితే తన సూసైడ్ నోట్‌లో కందాతో పాటు ఆయన దగ్గర పని చేసే ఉద్యోగి అరుణ్ చందా తనను వేధించారంటూ గీతిక పేర్కొంది. దీంతో భారత్ నగర్ పోలీసు స్టేషన్‌లో గోపాల్‌తో పాటు అరుణ్‌పైన 'ఆత్మహత్యకు ఉసిగొల్పారనే' నేరం కింద అభియోగాలు నమోదు అయ్యాయి. అంతేకాకుండా అత్యాచారం, అసహజ శృంగారం సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఢిల్లీ హైకోర్టు ఆ తర్వాత ఈ రెండు సెక్షన్‌లను కొట్టేసింది. ఆ సమయంలో కేసు నేపథ్యంలో కందా తన పదవికి రాజీమానా చేసి, పోలీసులకు లొంగిపోవాల్సి వచ్చింది. అంతకుముందు అరుణ్ చందాను పోలీసులు గాలించి మరీ అరెస్టు చేశారు. అదే యేడాది ఛార్జిషీట్ దాఖలు చేశారు. అయితే ఇన్నేళ్లుగడచినా అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ వాళ్లు విఫలమయ్యారంటూ స్పెషల్ జడ్జి వికాస్ ధూల్ గోపాల్‌ను, అరుణ్‌ను నిర్దోషులుగా ప్రకటిస్తూ మంగళవారం సంచలన తీర్పు వెల్లడించారు.

# ఆహారం కోసం..భవనంపై నుంచి దూకిన బాలిక!

వాషింగ్టన్, జులై 25: ఆహారం కోసం ఎనిమిదేళ్ల బాలిక మొదటి అంతస్తు నుంచి దూకింది. తల్లిదండ్రులు ఆమెకు కొన్ని రోజులుగా ఆహారం ఇవ్వకపోవడమే ఇందుకు కారణం. అమెరికాలోని వెస్ట్ వర్జీనియాలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, ర్యాన్ కీత్ హార్డ్‌మన్, ఎలియో ఎమ్ దంపతులు ఆర్నాల్డ్స్ బర్గ్లో నివాసముంటున్నారు. వీరికి నలుగురు పిల్లలు. తమ ఎనిమిదేళ్ల కుమార్తెకు చాలా రోజులుగా ఆహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారు. బాలికను బయటకు రాకుండా ఇంట్లోనే నిర్బంధించారు. ఆకలికి తట్టుకోలేక చిన్నారి టెడ్డీబేర్ సాయంతో మొదటి అంతస్తు నుంచి కిందకు దూకింది. దగ్గర్లో ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి ఆహారాన్ని అడిగింది. అందులో ఉన్న ఒక ఉద్యోగి పాప పరిస్థితిని గమనించి ఆహార పదార్థాలు అందించాడు. అనుమానంతో ఆమెను ప్రశ్నించగా, ఆమె తన తల్లిదండ్రుల గురించి వివరించింది. విషయం తెలుసుకున్న ఉద్యోగి అధికారులకు సమాచారం అందించాడు. 'నేను చాలా రోజులుగా ఆకలితో ఉన్నాను. అమ్మ, నాన్న నన్ను సరిగా చూసుకోవడం లేదు. ఇంట్లో నుంచి బయటకు రానివ్వడం లేదు. నన్ను శిక్షించేవారు. అందుకే పై నుంచి దూకాను. మూడు రోజుల క్రితం ఒక బర్గర్ మాత్రమే తిన్నాను' అని బాలిక తెలిపింది. వారి ఇంటిని అధికారులు సోదా చేశారు. ఇంట్లో ఆహారం ఉన్నా పెట్టడంలేదని తేలింది. వారి నుంచి మాదక ద్రవ్యాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.దీంతో బాలికతల్లిదండ్రులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.



# బిజెపి ఎంపీలు సహా 100 మంది ప్రయాణికులను వదిలేసిన పైలట్

రాజ్‌కోట్, జులై 25: దిగ్గజ విమానయాన సంస్థ ఎయిరిండియా మరోసారి వార్తల్లో నిలిచింది. విమానం టేకాఫ్ చేసేందుకు పైలట్ నిరాకరించడంతో వంద మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్ విమనాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన విమానంలో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ సమయంలో ప్రయాణికుల్లో ముగ్గురు బిజెపి ఎంపిలు కూడా ఉండడం విశేషం. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాత్రి 8.30 గంటల సమయంలో గుజరాత్‌లోని రాజ్‌కోట్ విమానాశ్రయం నుంచి ఎయిరిండియా విమానం ఢిల్లీకి బయలుదేరాల్సి ఉంది. అయితే విమానం టేకాఫ్ చేసేందుకు పైలట్ నిరాకరించారు. డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిబంధనలప్రకారం, తన పనిగంటలకు మించి పనిచేయడంతో విమానాన్ని టేకాఫ్ చేసేందుకు పైలట్ ససేమిరా అన్నారు. దాంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆ వందమంది ప్రయాణికుల్లో రాజ్‌కోట్ ఎంపి మోహన్ కుందరియా, జామ్‌నగర్ ఎంపీ పూనమ్ మాదమ్, రాజ్యసభ ఎంపీ కేసరీదేవ్ సిన్హ్‌ఝాలా కూడా ఉన్నారు.దాంతో విమానాశ్రయంలో తీవ్ర గందరగోళవాతావరణంనెలకొంది. దీనిపై విమర్శలు వ్యక్తం కావడంతో ఎయిరిండియా వివరణఇచ్చింది.ఆపరేషనల్ కారణాల వల్ల విమానం ఆలస్యమైందని తెలిపింది.

# మణిపూర్‌లో మరో ఘోరం : మహిళపై బిఎస్ఎఫ్ జవాన్ లైంగిక దాడి

ఇంఫాల్, జులై 25: మణిపూర్ అల్లర్లలో రోజుకో అఘాయిత్యం వెలుగులోకి వస్తోంది. ఇప్పటికే ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశాన్ని కుదిపేస్తుండగా తాజాగా బిఎస్ఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ ఓ మహిళపై లైంగిక దాడికి పాల్పడటం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. మణిపూర్‌లోని ఓ కిరాణా దుకాణంలో మహిళపై జవాన్ లైంగిక దాడికి పాల్పడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో బిఎస్ఎఫ్ ఉన్నతాధికారులు అతడిపై చర్యలకు ఉపక్రమించారు. జవాన్‌ను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి అంతర్గత దర్యాప్తు ప్రారంభించినట్లు బిఎస్ఎఫ్ వర్గాలు తెలిపాయి. ఈ ఘటన జులై 20న జరిగినట్లు సమాచారం. మరోవైపు ఈ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన వారిని గుర్తించేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. ఐపి అడ్రస్ ఆధారంగా ఈ వీడియోను ఎక్కడి నుంచి పోస్టు చేశారన్న దానిపై ఆరా తీస్తున్నారు. బిఎస్ఎఫ్ ఉన్నతాధికారులు నిందితుడిని తమ కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. మే 4న ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు సహా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం నేరస్తులపై కేంద్రం సరైన చర్యలు తీసుకోకపోతే తామే రంగంలోకి దిగాల్సి వస్తుందంటూ తీవ్రంగా హెచ్చరించింది. నేరస్తుల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తే లేదని మోడీ చెప్పారు. ఈ తరహా ఘటనపై భారీ స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నా, బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉన్న ఓ జవాన్ ఇలా ప్రవర్తించడం సరికాదంటూ సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చెలరేగుతున్నాయి.



# ప్రాణాంతక 'మెర్స్' కలకలం: అబుదాబీలో ఒక కేసు నమోదు




జెనీవా, జులై 25: కోవిడ్-19 మహమ్మారి నుంచి ప్రపంచ దేశాలు కోలుకుంటున్నప్పటికీ, పలుదేశాల్లో మాత్రం ఈ తరహా కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఈక్రమంలో కరోనా వైరస్ కుటుంబానికి చెందిన ప్రాణాంతక మెర్స్-కోవ్ (మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్) మళ్లీ కలకలం రేపింది. అబుదాబీలో ఓ28 యేళ్ల యువకుడిలో ఈ వైరస్ వెలుగు చూసింది. దీన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా నిర్ధారించింది. అయితే అతడు సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించి పరీక్షించగా, ఎవ్వరిలోనూ వైరస్ గుర్తించలేదని తెలిపింది. యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్‌లోని అల్‌ఐన్ నగరానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. అనం తరం పిసిఆర్ పరీక్షలు జరపగా మెర్స్-కోవ్‌గా నిర్ధారణ అయింది. అయితే అతడితోపాటు సన్నిహితంగా మెలిగిన 108 మందిని పరీక్షించగా, ఎవ్వరిలోనూ వైరస్‌జాడలు కనిపించలేదని ప్రపంచఆరోగ్య సంస్థ వెల్లడించింది. దీంతో ఒంటెలవంటి జంతువుల నుంచే ఇది సోకి ఉండవచ్చని అనుమానించారు.అయితే ఇన్‌ఫెక్షన్ బారినపడిన ఓ వ్యక్తి ఒంటెలతో సమీపంగా మెలిగిన దాఖలాలులేవని సమాచారం.మరోవైపు ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితిపైనా డబ్ల్యూహెచ్ఒ,యుఎఇ ఆరోగ్యశాఖనుంచి ఎటువంటి ప్రకటనా రాలేదు.

# దేశంలో కరోనా తాజా కేసులు- 21

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై25:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 21 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,332కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,968మంది కోలుకోగా 1449 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,080కి చేరగా,80,21,456మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,087కి చేరింది.అందులో 68,34,127 మంది కోలుకున్నారు.71,945మంది మరణించారు.

# 20యేళ్లలో తొలిసారి..మహిళను ఉరితీయనున్న సింగపూర్



సింగపూర్, జులై 25: మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో మరణ శిక్ష పడిన ఇద్దరు దోషులను సింగపూర్ ఈ వారం ఉరితీయనుంది. ఇందులో ఓ మహిళ కూడా ఉంది. కాగా సింగపూర్‌లో ఓ మహిళకు ఉరిశిక్ష అమలు చేయడం గత 20 యేళ్లలో ఇది తొలిసారి కావడం విశేషం. 50గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో దోషిగా తేలిన 56యేళ్ల వ్యక్తిని ఈ బుధవారం జులై 26 చాంగీ జైలులో ఉరితీయనున్నట్లు స్థానిక హక్కుల సంస్థ ట్రాన్స్‌ఫర్మేటివ్ జస్టిస్ కలెక్టివ్ (టిజెసి) వెల్లడించింది. ఇక వచ్చే శుక్రవారం అంటే జులై 28న 45 యేళ్ల మహిళ సారిదేవి దామనికి కూడా ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు ఆ సంస్థ తెలిపింది. 30 గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో సారిదేవి దోషిగా తేలడంతో 2018లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. ఉరిశిక్ష అమలు తేదీలపై ఇప్పటికే వారి కుటుంబాలకు నోటీసులు పంపించారని టిజెసి పేర్కొంది. ఈ ఉరిశిక్ష అమలైతే దాదాపు గత 20 యేళ్లలో సింగపూర్‌లో ఓ మహిళను ఉరితీయడం ఇదే తొలిసారి కానుంది. గతంలో డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో దోషిగా తేలిన 36యేళ్ల మహిళ యెన్ మే వుయెన్‌కు 2004లో ఉరిశిక్ష అమలు చేశారని టిజెపి కార్యకర్త కోకిల అన్నామలై తెలిపారు. అయితే ఈ ఇద్దరి ఉరిశిక్ష అమలును నిలిపివే యాలని హక్కుల సంఘాలు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాయి. సింగపూర్‌లో హత్యలు, కిడ్నాప్‌ల వంటి తీవ్రమైన నేరాలకు మరణశిక్షలు విధిస్తారు. ఇక మాదకద్ర వ్యాల అక్రమ రవాణాను నిరోధించేందుకు కూడా అత్యంత కఠినచట్టాలను అమలు చేస్తున్నారు. 500గ్రాముల కంటే ఎక్కువ గంజాయి, 15 గ్రాముల కంటే ఎక్కువ హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసుల్లో దోషులకు మరణశిక్ష తప్పదు. కరోనామహమ్మారి నేపథ్యంలో రెండేళ్ల పాటు మరణ శిక్షల అమలును నిలిపివేసిన సింగపూర్,ఈ మధ్య మళ్లీ శిక్షల అమలు చేపట్టింది. అలా ఇప్పటివరకు 13 మందిని ఉరితీసింది. ఆ మధ్య ఇద్దరు భారత సంతతి వ్యక్తులకు కూడా మరణశిక్ష అమలు చేసిన విషయం విదితమే.

# 'వార్'రూమ్‌గా ఇందిరాభవన్!

## బిఆర్ఎస్‌ను ఢీకొట్టేందుకు పకడ్బందీ వ్యూహారచన

## ఇందిరాభవన్ అప్పగించాలని ఎపిసిసికి టిపిసిసి ప్రతిపాదన

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై జాతీయ కాంగ్రెస్ ప్రత్యేక దృష్టిని సారించింది. కర్నాటక ఫలితాలు అనుకూలంగా రావడంతో ఇక తెలంగాణాలో కూడా పాగా వేస్తే దక్షిణాది రాష్ట్రాలపై సాధించిన పట్టుతో కేంద్రంలో అధికారంకు చేరుకావాలనే తపన జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలో కనపడుతున్నది. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు నల్లేరుపై నడుకలా తీర్చిదిద్దేందుకు ఇటీవల తెలంగాణ బిజెపిలో చోటుచేసుకున్న పరిణామాలు ఊతం ఇచ్చాయి. వైరిపక్షాలలో సంభవిస్తున్న పరిణామాలను జాగ్రతగా గమనిస్తూ అందుకు సంబంధించిన వ్యూహాలను సిద్ధం చేసేందుకు తెలంగాణ పిసిసి చర్యలు చేపట్టింది. అసెంబ్లీ ఎన్నికల వార్ రూమ్ ఏర్పాటు చేసి తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు 17 మంది సమన్వయకర్తలు నియమించాలని టిపిసిసి నిర్ణయించింది. 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు 119 మంది ప్రధాన కార్యదర్శులను సమన్వయకర్తలుగా నియమించనున్నారు. ప్రతి పది బూతులకు ఒక ఫెసిలిటేటర్ ప్రతి బూతుకు ఒక బూత్‌స్థాయి ఏజెంట్ నియమించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇటీవల నిర్ణయం తీసుకొంది. అందులో భాగంగానే గాంధీభవన్ లోని ఇందిరాభవన్‌నే వార్' రూమ్‌గా వాడుకోవాలనే నిర్ణయానికి వచ్చింది. ప్రస్తుతం ఇందిరాభవన్ ను ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ ఉపయోగించుకుంటున్నది.

అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు టిపిసిసికి ఇందిరాభవన్ అప్పగించాలని ఎపిపిసి అధ్యక్షుడు రుద్రరాజుకు తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ప్రతిపాదన పెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోలాహలం కర్నాటక ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు నుంచే మొదలైంది. బిజెపి అంతర్గత కుమ్ములాట రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో తెలంగాణలో ఇన్నాళ్ళు త్రిముఖ పోటీ ఉంటుందనే రాజకీయవాతావర్ణం ఒక్కసారిగా మారిపోయింది. బిజెపి నాయకత్వ స్వయంకృపారాధం వల్ల కాషాపార్టీ ప్రజాదరణ క్రమంగా తగ్గిపోతున్నదనే వాదనలు ప్రబలుతున్నాయి. ఇన్నాళ్ళు త్రిముఖ పోటీ వల్ల పాలక పార్టీకి సానుకూల వాతావర్ణం వుంటుందనే అనిశ్చితి రాజకీయవర్గాల్లో వుండేది.

బిజెపి బలహీనపడటంతో కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం పొడుకుంటున్నది. తెలంగాణలో 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అనే రీతిలో నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సందడి చేస్తున్నారు. బిజెపి సెల్ఫ్‌గోల్ తో తెలంగాణలో ద్విముఖ పోటీ వాతావర్ణం ఏర్పడినదని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు.

అధికార బిఆర్ఎస్ పార్టీ పాలనపరమైన అనుకూలతలు వుండటంతో సంక్షేమం,అభివృద్ధి వంటి అస్త్ర, శస్త్రాలు ప్రయోగిస్తూ ప్రజలను ప్రతిపక్షాల వైపు కన్నెత్తి చూడకుండా చేస్తున్నది. మరోవైపు ప్రతిపక్షాలు చేసే పొరపాట్లను తమకు అనుకూలంగా మార్చుకొని అసెంబ్లీ ఎన్నికల వ్యూహంలో బిఆర్ఎస్ ఇప్పటికైతే తమదే పైచేయి అనే రీతిలో ధాంభికం ప్రదర్శిస్తున్నది. వీటిని సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు వెళ్ళేలా టిపిసిసి ప్రణాళికలు సిద్ధం చేస్తొంది. వందరోజుల ప్రణాళిక తయారించి ఎన్నికల బరిలో దిగాలని టిపిసిసి సమావేశం నిర్ణయం తీసుకొంది. ఆ దిశగా చర్యలు వేగవంతం చేసే పనిలో తెలంగాణ కాంగ్రెస్ పూనుకొంది. ఎన్నికలలో బలమైన అభ్యర్థులను పోటీకి నిలపడం,పార్టీ సంస్థాగతంగా బలంగా కనిపించడానికి నాయకుల మధ్య వైరుధ్యాలను తగ్గించి ఐకమత్యత పెంచడం వంటి చర్యలకు ఉపక్రమిస్తున్నది. అయితే ఇదే క్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వాడుకుంటున్న ఇందిరా భవన్‌ను వార్ రూమ్ కింద ఉపయోగించుకోవాలని టిపిసిసి నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని పూర్తి స్థాయిలో ఆ భవనాన్ని అప్పగించాల్సిందిగా ఏపి కాంగ్రెస్ అధ్యక్షుడు రుద్రరాజును పిసిసి కోరినట్లు తెలిసింఇ. ఆ భవనాన్ని ఏఐసిసి కార్యదర్శి మన్సూర్ అలీఖాన్ పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, ప్రీతమ్, ప్రధానకార్యదర్శి చరణ్ కౌసిక్ తదితరులు పరిశీలించి ఎన్నికల కోసం ఎలా ఉపయోగించుకోవచ్చునో అనే అంశంను చర్చించారు.

మూడు అంతస్తుల ఆభవనంలో ఇప్పటికే అపుడపుడు సమావేశాలు పెద్దపెద్ద మీడియా సమావేశాల కోసం తెలంగాణ పిసిసి వినియోగిస్తున్నది. ఇపుడు స్వాధీనం చేసుకొని మొదటి, రెండో అంతస్తులలో ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ అసెంబ్లీ నియోజకవర్గాల కోసం ప్రత్యేక డెస్కటాప్ ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన 88 అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల పర్యవేక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేయబోతున్నారు. మూడో అంతస్థులో ఎన్నికలకు సంబంధించి కొత్తగా నియమించుకునే వారికి కాంగ్రెస్ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు నేతృత్వంలో శిక్షణ ఇస్తారు. ఇక్కడ ఒకేసారి గరిష్ఠంగా మూడు వందల మందికి శిక్షణ ఇచ్చేలా మౌళిక వసతులుఏర్పాటు చేయబోతున్నారు.

---

గిరిజన గురుకులాల్లోని సిఆర్‌టి పోస్టులను

# ఎస్టీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలి

## రాష్ట్ర గిరిజన సంఘం డిమాండ్

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ అధ్వర్యంలో నడుస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ (సీఆర్‌టీ) పోస్టులను గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్‌టీలను భర్తీ చేసేందుకు అభ్యయర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నది. ఈ పోస్టుల్లో గిరిజన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి భర్తీ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీరామ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్‌టీల నియామకానికి గిరిజన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి భర్తీ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. కానీ జిల్లా అధికారులు అందకు విరుద్ధంగా నాగర్ కర్నూల్ జిల్లాతోపాటు చాలా జిల్లాల్లో నియామకాలు చేపడుతున్నారని వారు మండిపడ్డారు. సీఆర్‌టీ పోస్టులన్నింటినీ గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ జూన్ 5న నోటిఫికేషన్‌ను జారీ చేసిందని గుర్తు చేశారు. అందులో మొదటి ప్రాధాన్యత స్థానిక గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కోరారు. కానీ వివిధ జిల్లాల్లో నోటిఫికేషన్‌కు విరుద్ధంగా నియామకాలు చేపడుతున్నారని.. దీని వలన అర్హత కలిగిన వారు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో సైతం ఓపెన్ రోస్టర్ విధానంతో నోటిఫికేషన్ ఇవ్వడం షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న రాజ్యాంగ హక్కులకు పూర్తి భిన్నమైందని వారు మండిపడ్డారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 15 ఆశ్రమ పాఠశాలలున్నాయని.. వాటిలో 9 ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నాయని తెలిపారు. వాటిలో ఏఎన్ఎం పోస్టులు కూడా ఉన్నాయని.. దాని ప్రకారం సీఆర్‌టీ ఉద్యోగాలను స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని ధర్మానాయక్, శ్రీరామ్ నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన అభ్యర్థులు లేనిచో గిరిజనేతరులతో రోస్టర్ విధానంలో భర్తీ చేయాలని సర్క్యులర్ స్పష్టం చేసిందని వారు పేర్కొన్నారు. గిరిజన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్నయత ఇచ్చి భర్తీ చేయకపోతే డీటీడీవో కార్యాలయాన్ని దిగ్భంధం చేస్తామని హెచ్చరించారు.

---

# ఇంటర్ స్పాట్ డిఎ వెంటనే విడుదల చేయాలి

## విద్యా శాఖ కార్యదర్శికి టిపిటిఎల్ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ మూల్యాంకనంలో పాల్గొన్న లెక్చరర్లకు డీఏను ఇవ్వడంతోపాటు.. సప్లిమెంటరీ స్పాట్ రెమ్యూనరేషన్ వెంటనే ఇవ్వాలని తెలంగాణ ప్రవేటు టీచర్స్ లెక్చరర్స్ ఫోరమ్(టీపీటీఎల్ఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫోరమ్ నాయకులు మంగళవారం విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు వినతి పత్రం సమర్పించారు. మార్చ్, ఏప్రిల్‌లో జరిగిన స్పాట్ వాల్యూయేషన్ (మూల్యాంకనం)లో పాల్గొన్న లెక్చరర్స్‌కి ఇప్పటి వరకు ఇవ్వకుండా డీఏను ఆపారు. 2 నెలలు గడిచినా ఇవ్వకపోవడం అన్యాయమని ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ విజయ్ కుమార్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, టీపీటీఎల్ఎఫ్ నాయకులు కె విజయ్, పి విజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. మూల్యాంకనం ముగిసి 2 నెలలు ముగిసినా ఇప్పటి వరకు డీఏ ఇవ్వలేదన్నారు. డీఐఈవోలను డీఏ గురించి అడిగితే తమ దగ్గర డబ్బులు లేవని చెబుతున్నారని అన్నారు. చాలీ చాలని జీతాలతో గడుపుతున్న ప్రైవేటు లెక్చరర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే డీఏను విడుదల చేయాలని వారు విద్యాశాఖ కార్యదర్శిని కోరారు. స్పందించిన విద్యాశాఖ కార్యదర్శి వెరిఫై చేస్తానని చెప్పారని నాయకులు తెలిపారు.

---

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం

# ఎంత అప్పు తెచ్చారు.. ఎప్పుడు తీర్చారు?

● శ్వేతపత్రం విడుదల చేయాలి : ఎమ్మెల్యే రఘునందన్‌రావు



మీడియాతో మాట్లాడుతున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం కెసిఆర్ యాదాద్రి-భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని బిఆర్ఎస్‌లోకి చేర్చుకుంటూ కాళేశ్వరం అప్పులు ఎప్పుడో తీరిపోయాయి అని చెప్పిన సిఎం కెసిఆర్ అసలు ఎన్ని కోట్ల అప్పు తెచ్చారు..ఎప్పుడు అప్పు తీర్చారో చెప్పాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.86 లక్షల కోట్లు ఖర్చు చేస్తే ఆర్థిక మంత్రి అసెంబ్లీ సాక్షిగా రూ.80 వేల కోట్లు అప్పు తీసుకొచ్చినట్లు తెలిపాడని పేర్కొన్నారు. అప్పు ఎప్పుడు తీర్చరో ఏ విధంగా తీర్చరో చెప్పాలన్నారు. దేశ ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ఎంపిలు అడిగిన ప్రశ్నకు తెలంగాణ రాష్ట్రం రూ. 3 లక్షల 68 వేల కోట్ల అప్పుల్లో ఉందని సమాధానం చెప్పినట్లు గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. వనమ వెంకటేశ్వరరావు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చాలా సంతోషంగా ఉందన్నారు. క్యాబినేట్‌లో ఓ మంత్రిపై కూడా ఇలాగే ఉందని ఉమ్మడి కరీంనగర్‌లో ఓ ఎమ్మెల్యే, సంగారెడ్డి జిల్లాకు చెందిన ఎంపితో సీఎం కెసిఆర్ రాజీనామా చేయించాలన్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని డిస్ క్వాలిఫైడ్ కేసులల్లో సుప్రీం కోర్టు గైడ్ లెన్స్ ప్రకారం 6 నెలల్లో తీర్పు వెల్లడించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు న్యాయస్థానంపై మంచి అభిప్రాయం ఉందని ఇప్పటి వరకు అఫిడవిట్ విషయంలో కేసులు ఎదుర్కొంటున్న నాయకుల విషయం త్వరగా తేల్చాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,ఉడత మల్లేశం యాదవ్, అంబటిపల్లి బాలేష్‌గౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్‌రావు, సుభాష్‌రెడ్డి, రోశయ్య, విభీషణ్‌రెడ్డి, వేణుగోపాల్, రమేష్‌గౌడ్, సుగుణ, జ్యోతి, వేణు తదితరులు పాల్గొన్నారు.

---

# మంత్రి కెటిఆర్ మానిప్యులేటర్

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** ఈజీ ఆఫ్ డూయింగ్ మ్యానిపులేటర్ రాష్ట్ర ఐటి, మునిసిపల్ శాఖ మంత్రి కెటిఆర్ అంటూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. టిఎస్ ఐపాస్ కింద ప్రభుత్వం తప్పుడు సమాచారం అందిస్తున్నదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఇటీవల వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలో కల్పించబడని ఉద్యోగాలను కల్పించినట్లు, లేని ఉద్యోగాలను ఉన్నట్లు చూపినట్లు చూపడం రివాజుగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రామారావు మరో డ్రామకు తెరతీశారని ప్రజలు అర్థంచేసుకోవాలని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఆర్టీఐ చట్టం ప్రకారం ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పద్మనాభరెడ్డి సేకరించిన సమాచారం జతచేస్తూ రేవంత్ ఈ వాఖ్యలు చేశారు.

---

# ఢిల్లీ ప్రదర్శనలో చార్మినార్ పెయింట్స్ అండ్ బ్రషెస్ గ్రూప్‌నకు అవార్డు

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త :** ఢిల్లీ ప్రగతి మైదాన్‌లో పెయింట్స్ అండ్ బ్రషెస్ ఎగ్జిబీషన్‌లో చార్మినార్ పెయింట్స్ అండ్ బ్రషెస్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అవార్డు గెలుచుకుంది. చార్మినార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీ ఎగ్జిబిషన్‌లో స్టాల్ ఏర్పాటు చేయగా పలువురు సందర్శకులను అది




ఆకర్షించింది. మేకింగ్ ఇండియా కింద భారత దేశం అంతటా చార్మినార్ గ్రూప్ పెయింట్ బ్రష్, హార్డ్‌వేర్, బ్రష్ ఫిలమెంట్, హార్డ్‌వేర్, బ్రష్‌ఫిలమెంట్ పెయింట్ రోలర్, ఫ్రోజెన్‌ఫుడ్స్,పౌల్ట్రీఎగ్ ఉత్పత్తులను చేస్తున్నది.ఇపుడు చార్మినార్ కంపెనీ షర్మోట్టి బ్రాండ్ పేరుతో పెయింట్స్ ఉత్పత్తిని ప్రారంభించింది. 60రోజుల్లోనే షర్మోట్టి భారతదేశం అంతటా మార్కెట్ పై పట్టు సాధించింది.

---

# కలబ్‌గూర్ శివారులో ఆడశిశువు లభ్యం

## ఆస్పత్రికి తరలింపు.. కొనసాగుతున్న చికిత్స

**సంగారెడ్డి టౌన్, జులై 25, ప్రభాతవార్త:** ఆడబిడ్డ పుట్టిందనో, అక్రమ సంతానమనో తెలియదు కాని ఆ కసాయి తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన శిశువును



ఆసుపత్రిలో శిశువుకు చికిత్స అందిస్తున్న దృశ్యం

గ్రామ శివారులో వదిలేసిన ఘటన మండలంలోని కలబ్‌గూర్ గ్రామ శివారులో మంగళవారం జరిగింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ మంజుల పండరీనాథ్ ఆడ శిశువును సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ శిశువును పరిశీలించి స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్‌లో చికిత్సను అందించారు. ప్రస్తుతం ఆ శిశువు ఆరోగ్యంగా సురక్షితంగా ఉన్నట్లు డాక్టర్ ధ్రువీకరించారు.

---

# గెస్టు ఫ్యాకల్టీని రెన్యువల్ చేయాలి

## డిఐఇఒలకు ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాలు

**హైదరాబాద్, జులై 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేసిన వారిని ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరానికి రెన్యూవల్ చేయాలని ఇంటర్ విద్య కమిషనర్ జిల్లా ఇంటర్ విద్యాధికారు(డీఐఈవో)లను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన సర్క్యులర్‌ను ఇంటర్ విద్య కమిషనర్ మంగళవారం జారీ చేశారు. ఈ నెల 21న హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు గత ఏడాది పనిచేసిన గెస్ట్ లెక్చరర్లను రెన్యూవల్ చేయాలని సూచించారు.

గత ఏడాది పనిచేసిన వారు లేకుంటే.. ఈ ఏడాది కొత్తగా తీసుకునే వారిని మాత్రం నోటిఫికేషన్ మేరకు భర్తీ చేయాలని కమిషనర్ సర్క్యులర్‌లో స్పష్టం చేశారు. అయితే కోర్టు తీర్పు మేరకు తమను వెంటనే రెన్యూవల్ చేస్తూ ఆదేశాలు జారీ చేయాలని ఇంటర్ బోర్డు ముందు ధర్నా చేపట్టారు. ధర్నా చేసిన గెస్ట్ లెక్చరర్లను.. ఇంటర్ విద్య జేఏసీ చైర్మన్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి ముషీరాబాదన పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గెస్టు లెక్చరర్ల ధర్నాకు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మద్ధతు ప్రకటించారు. రాష్ట్రంలో సుమారు 1654 మంది గెస్ట్ లెక్చరర్లు గత ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేశారు. ఈ ఏడాది వారినందరినీ రెన్యూవల్ చేయనున్నారు.

---

# మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

## పిల్లలను ఇబ్బంది పెట్టారని ఆరోపణలు

**హైదరాబాద్, జులై 25 ప్రభాతవార్త:** ఐటి, మునిసిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడకల్లో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలో చినపిల్లలను ఇబ్బంది పెట్టారని వారిపై చర్యలు తీసుకోవాలని మానవహక్కుల కమిషన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ ఫిర్యాదు చేశారు. మంగళవారం ఆయన మానవహక్కుల కమీషన్ ఆఫీసుకు వెళ్ళి స్థానిక ఎమ్మెల్యే సర్పంచ్‌లు 15రోజులుగా పిల్లలను కెటిఆర్ అనే పదం వచ్చేలా కింద కూర్చో బెట్టారని ఆయన ఆరోపించారు. పాఠశాలలో బడుగుబలహీన వర్గాల పిల్లలు చదువుతుంటారని వారిని అలా ఇబ్బంది పెట్టవచ్చా అని ఆయన ప్రశ్నించారు. నేషనల్ చిల్డ్రన్స్ కమీషన్ కు కూడా లేఖలు రాస్తామని తెలిపారు. మొక్కలు చనిపోతున్నాయని చర్యలు తీసుకొనే కలెక్టర్లు చిన్న పిల్లలను ఇబ్బంది పెడితే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్,జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్, విజయారెడ్డి, రోహిన్‌రెడ్డి, సంధ్యారెడ్డి, అయోధ్యరెడ్డి, లింగం యాదవ్ ,వచన్‌కుమార్ శ్రీకాంత్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

---

# ఇంజినీరింగ్ మొదటి విడతలో 52,541 మంది రిపోర్ట్

## రెండో విడతలో 30,125 సీట్లు

## రేపటి వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 అడ్మిషన్లలో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపుల్లో 52,541 మంది కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రెండో విడత కౌన్సెలింగ్‌కు 30,125 సీట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. సీట్ల కోసం రేపటి(గురువారం) వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్న 82,666 సీట్లకు గానూ మొదటి విడతలో 70,665 సీట్లను కేటాయించారు. కేటాయించిన సీట్లలో మంగళవారం సాయంత్రం వరకు 52,541 మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. సెంకడ్ విడతకు సంబంధించి 30,125 సీట్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. కంప్యూటర్‌సైన్స్ మరియు ఐటీ విభాగంలో 55,876 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో మొదటి విడతలో 52,637 సీట్లను కేటాయించారు. కేటాయించిన సీట్లలో 39,867 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేయగా.. మరో 16,009 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ విభాగంలో 17,274 సీట్లు ఉండగా.. వాటిలో మొదటి విడతలో 13,595 సీట్లను కేటాయించారు. అందులో 9,746 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. వాటిలో 7528 సీట్లు రెండో విడతలో అందుబాటులో ఉన్నాయి. సివిల్ మరియు మెకానికల్‌లో 8261 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 3642 సీట్లను కేటాయించారు. మొదటి విడత కేటాయింపులో 2385 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. మరో 5876 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1255 సీట్లు అందుబాటులో ఉంటే.. వాటిలో 791 సీట్లను కేటాయించారు. కేటాయించిన వాటిలో 543 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేయగా రెండో విడతలో 712 సీట్లు అందుబాటులో ఉన్నట్టు కమిషనర్ మంగళవారం జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

---

# ఆగస్టు 13న సరూర్‌నగర్‌లో 'యాదవుల యుద్ధభేరి సభ'

## యాదవ విద్యావంతుల వేదిక

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జనామా దామాషా ప్రకారం అన్ని పార్టీలు రాజకీయ ప్రాతినిథ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న సరూర్‌నగర్ స్టేడియంలో యాదవులు యుద్ధభేరి సభను నిర్వహిసున్నట్లు యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ తెలిపారు. ఈమేరకు మంగళవారం



యుద్ధబేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న వెంకట్‌యాదవ్, జానయ్యయాదవ్, మురళీయాదవ్, కరాటే కళ్యాణి తదితరులు

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యుద్ధబేరి పోస్టర్‌ను ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ నల్లగొర్ల మురళీయాదవ్, గొర్లకాపరుల సంఘం నాయకులు పాడబోయిన శ్రీహరియాదవ్,నటి కరాటే కళ్యాణితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెంకట్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవులు 18శాతం ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయని కానీ జనాభాకు అనుగుణంగా ప్రాతినిథ్యం దక్కడం లేదన్నారు. యాదవుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు. అలాగే బిసిలలలో జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు యాదవులు, ఉపకులాలకు 22ఎమ్మెల్యే, 7ఎమ్మెల్సీ, 5 ఎంపిస్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే ఈ యుద్ధభేరి సభకు రాష్ట్రంలోని యాదవులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు సాధం బాలరాజు యాదవ్, ఎం.లలితయాదవ్, బిక్షపతి యాదవ్, అచ్యుత యాదవ్, గౌతమ్ యాదవ్, సైదులు యాదవ్, చక్రధర్ యాదవ్, డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

---




మణిపూర్ మారణహోమానికి వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహిస్తున్న ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు. చిత్రంలో నారాయణ, అజీజ్‌పాషా, కూనంనేని, తమ్మినేని, నరసింహారావు

# మణిపూర్ అల్లర్ల వెనుక బిజెపి కుట్ర

## ప్రధాని నోరు మెదపకపోవడం దారుణం

## మత ఘర్షణలతో రాజకీయ లబ్ధికి యోచన

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 25, ప్రభాతవార్త:** మణిపూర్ అల్లర్ల ఘటన వెనుక కేంద్రంలోని బిజెపి కుట్ర దాగిఉందని సిపిఐ, సిపిఎం నాయకులు తీవ్రంగా విమర్శించారు. మణిపూర్ రాష్ట్రం రావణకాష్టంగా కాలుతున్నప్పటికి ప్రధాని నరే ంద్రమోదీ నోరు విప్పకపోవడం అత్యంత దారుణమని, మణిపూర్ రాష్ట్రం భారతదేశంలో భాగం కాదా? అని నాయకులు ప్రశ్నించారు. కేంద్రం లోని బిజెపి పెద్దల ప్రోద్భలంతోనే మణిపూర్‌లోని బిజెపి సిఎం అల్లర్లను ప్రోత్సహిస్తున్నారని వారు అగ్రహం వ్యక్తం చేశారు. మత ఘర్షణలో రాజకీయ లబ్ధిపోందాలని చూస్తున్న బిజెపిని కేంద్రంలోనూ, మణిపూర్‌లోనూ గద్దె దింపాలని ఇందుకు ప్రజాస్వామ్య లౌకికవాద శక్తులన్ని ఏకమై ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. మహిళలపై దాడులకు పాల్పడటమే బేటి బచావో నినాదమా అని వారు ఎద్దేవా చేశారు. మణిపూర్‌లో అల్లర్లను అరికట్టాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని, మణిపూర్ సిఎం రాజీనామా చేయాలని, బిజెపికి హఠవో దేశ్‌కు బచావో అని డిమాండ్ చేస్తూ వందలాది మంది ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు మంగళవారం లిబర్టి చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల జెండాలను చేబూని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ మాట్లాడుతూ మణిపూర్‌లోకి చైనా ద్వారా ఆయుధాలతో టెర్రరిస్టులు దేశంలోకి చొరబడుతున్నారని అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మణిపూర్‌లోని బిజెపి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, తక్షణమే టెర్రరిస్టులను అరెస్టు చేసి ఆయుధాలను స్వాదీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో వాతావరణ శాంతియుతంగా ఉండాలని, అల్లర్లను అదుపు చేయాలని నేటి వరకు ప్రధాని నరేంద్రమోదీ కోరుకోవడం లేదన్నారు. మణిపూర్‌లో భూగర్భ సంపదను కార్పోరేట్ శక్తులకు అంటగట్టాలని, 54 వేల ఎకరాల భూమిని అదానీకి ఇప్పటికే అప్పగించారని ఆయన ఆరోపించారు.

**అధికారం కోసమే బిజెపి కుట్ర : కూనంనేని**

అధికారాన్ని శాశ్వతంగా అట్టిబెట్టుకునేందుకు కేంద్రంలోని బిజెపి అనేక కుట్రలకు పాల్పడుతున్నదని రాష్ట్రాలలో మత విద్వేషాలు రెచ్చగోట్టి మేజార్టి ఓట్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నదని ధ్వజమెత్తారు. బిజెపి పాలిత రాష్ట్రాలలోనే అత్యధికంగా మతవిద్వేషాలు, మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. మణిపూర్ మహిళలపట్ల వ్యవహరించిన తీరు దారుణమన్నారు. అలాంటి వారు దేశద్రోహులకంటే ప్రమాదకరమన్నారు. మహిళలపై అత్యాచార ఘటనలలో 80 నుంచి 90 శాతం వరకు బిజెపికి చెందినవారే ఉన్నారని వారిపై కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**బిజెపి ఎదిగిన రాష్ట్రాల్లోనే మత ఘర్షణలు : తమ్మినేని**

దేశంలో మత ఘర్షణల ద్వారానే బిజెపి ఎదుగుతున్నదని, బిజెపి ఎదిగిన రాష్ట్రాల్లోనే మత ఘర్షణలు జరుగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. మణిపూర్ ఘర్షణలు రాజకీయ ఎత్తుగడలలో ఒక భాగమన్నారు. సమానత్వంపేరుతో సివిల్ కోడ్‌ప్రవేశపెట్టి, మేజార్టి, మైనార్టిల మధ్య చిచ్చుపెట్టాలని బిజెపి చూస్తున్నదని నిశితంగా విమర్శించారు. తద్వారా మేజార్టి ఓట్లు తమ వైపు ఉంటాయని కుట్ర చేస్తున్నదని చెప్పారు. మణిపూర్ ఘటన, సివిల్ కోడ్ తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు కెసిఆర్, జగన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబు వ్యతిరేకించినా దీనికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు రావాలని పిలుపునిచ్చారు.

సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా మాట్లాడుతూ మణిపూర్‌లో రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి. నరసింహా అధ్యక్షత వహించగా సిపిఐ, సిపిఎం నాయకులు ఎస్.ఛా యాదేవి, వి.ఎస్.బోస్, డిజి.నరసింహారావు, మల్లు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అస్మదీయులకు ఒక రూలు.. తస్మదీయులకు మరో రూలా?

### కేంద్రాన్ని తప్పుపట్టిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, జులై 25:** కొన్ని రాష్ట్రాల్లో చట్టాలను అమలుచేసేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందంటూ సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. నాగాలాండ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో వైఫల్యాన్ని ప్రశ్నిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మీ సొంత పార్టీ పాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మీకు అనుకూలంగా లేని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మీ ప్రభుత్వాలు ఉన్న దగ్గర



మాత్రం ఎలాంటి చర్యలు ఉండటం లేదు అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలంటూ నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఆ దేశాల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడంపై దాఖలైన ధిక్కార పిటిషన్‌ను విచారిస్తూ రిజర్వేషన్ అనేది రాజ్యాంగపరమైన హక్కు. మహిళల రిజర్వేషన్ కూడా అందులో భాగమే. వాటిని అమలు చేయకుండా ఎలా ఉంటారు? అని కేంద్రాన్ని ప్రశ్నించింది.

### 'ఆప్' ఎంపి సంజయ్‌సింగ్‌కు మద్దతుగా

# బిఆర్‌ఎస్ ఎంపిల ధర్నా

### మేము ఏ కూటమిలో లేము: ఎంపి కెఆర్ సురేశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 25:** మణిపూర్ అంశంపై చర్చకు పట్టుబట్టి రాజ్యసభ నుంచి సస్పెండ్ అయిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌కు భారత్ రాష్ట్ర సమితి మద్దతు ప్రకటించింది. ఆయనకు మద్దతుగా పార్లమెంట్ ఆవరణలో బిఆర్‌ఎస్ ఎంపీలు నామా నాగేశ్వర్‌రావు, సంతోష్‌కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, రంజిత్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర ధర్నాకు దిగారు. ప్రధాని నరేంద్రమోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎంపీ సంజయ్ సింగ్‌ను సస్పెండ్ చేయడాన్ని నామా నామాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, ఆప్ ఎంపీ ఆందోళనకు సంఘీభావంగా సోమవారం సాయంత్రం నుంచి నుంచి బిఆర్‌ఎస్ ఎంపీలు ధర్నాలో కూర్చున్నారు. పార్లమెంట్‌లో మంగళవారం కూడా మళ్లీ మణిపూర్ అంశమే దద్దరల్లింది. లోక్‌సభలో విపక్షాలు ఉదయం ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నాయి. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ గురించి చర్చించాలని డిమాండ్ చేశాయి.

తాము అటు విపక్ష కూటమి 'ఇండియా', ఇటు అధికార పక్ష కూటమి 'ఎన్డీఏ' రెండింటిలోనూ లేమని భారత్ రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్) రాజ్యసభ సభ్యుడు కెఆర్ సురేశ్‌రెడ్డి తెలిపారు. ప్రజల శ్రేయస్సును, ప్రజాస్వామ్య విలువలను దృష్టిలో పెట్టుకుని అంశాలవారీగా తాము పార్లమెంట్‌లో పోరాడుతున్నామని ఆయన వివరించారు. మంగళవారం ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యే ముందు మీడియాతో మాట్లాడిన సురేశ్‌రెడ్డి, కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరిగిన మణిపూర్ హింసాకాండపై యావత్ ప్రపంచం చర్చించుకుంటోందని ఇలాంటప్పుడు పార్లమెంట్‌లో చర్చ జరిపి బాధితులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. చర్చకు తాము సిద్ధమని ప్రకటిస్తున్నా కూడా చర్చ జరగనీయకుండా అధికార పక్షం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల మొదటి రోజు సభ వెలుపల ప్రధాని మాట్లాడారని, తాము సభ లోపల మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఎమ్మెల్సీ కవిత సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 25:** ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై పలువురు ఎమ్మెల్యేలతో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం ఎమ్మెల్యేలతో పాటు బిఆర్‌ఎస్ సీనియర్ నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి నేతృత్వంలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి



చెందిన పెద్దలతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. బోధన్ నియోజకవర్గంలోని మండలంలో పలు అభివృద్ధి పనులు, నిధులు మంజూరు వంటి అంశాలపై కవితతో ఎమెల్యే షకీల్ చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, సాగునీటి కాలువల అభివృద్ధిపై ప్రభుత్వానికి అందించాల్సిన ప్రతిపాదనలపై మంతనాలు జరిపారు. అలాగే మంత్రి కెటిఆర్ నిజామాబాద్ పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యేలు షకీల్, గణేష్ గుప్తాతో చర్చించారు. సింగరేణి ప్రాంత నియోజకవర్గాల స్థానిక ఎమ్మెల్యేలతో ఎమ్మెల్సీ కవిత మర్యాద పూర్వకంగా సమవేశమయ్యారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు కవితను కలుసుకున్నారు. నిజామాబాద్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు.

# సెల్ఫీ విత్ కాంగ్రెస్ డెవలప్‌మెంట్

### కాంగ్రెస్ 60 యేళ్ల అభివృద్ధిని బహిర్గతం చేస్తాం
### ఉచితవిద్యుత్‌పై వైఎస్ తొలి సంతకం ఫైల్ ఫొటో ప్రదర్శిస్తాం
### ఛత్తీస్‌గఢ్ విద్యుత్‌పై కెసిఆర్ సోయిలేని వ్యాఖ్యలు
### కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గత 60 ఏళ్ళుగా చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించడానికి సెల్ఫీ విత్ కాంగ్రెస్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలంగాణ శాసనసభ పక్ష కాంగ్రెస్ నేత భట్టీవిక్రమార్క తెలిపారు. మంగళవారం సిఎల్‌పి కార్యాలయంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఉచిత కరెంటు బిఆర్‌ఎస్ పాలసీ అంటూ సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు ప్రతి సందర్భంలో పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలు , ఆగడాలను అరికట్టడానికి కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్ళుగా తెలంగాణలో ఏం అభివృద్ధి చేశామో సెల్ఫీలతో కళ్ళకు కట్టినట్లు వివరిస్తామని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ముందు సెల్ఫీ ఫోటో దిగుతామని ఆయన చెప్పారు. ఉచిత విద్యుత్ అంతకు ముందులేదనట్లు బిఆర్‌ఎస్ తెచ్చిందంటూ పచ్చి అబద్దాలు చెబుతూ రాష్ట్రంను దేశాన్ని మోసం చేస్తున్నారని భట్టీ ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తొలి సంతకం ఉచిత విద్యుత్‌పై ఫైల్‌పై చేసిన ఘట్టం తాలుకూ ఫోటోను భట్టి ఈ సందర్భంగా ప్రదర్శించారు. 1999లో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ అనుమతితో పిసిసి అధ్యక్షుడిగా రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్‌గా చక్రపాణి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశం ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. 1999 నుంచి మేం ఉచిత కరెంటుకు కట్టుబడి వున్నామని వంద రోజుల్లోనే విద్యుత్ కనెక్షలు ఇవ్వడం పెండింగ్ లో ఉన్న విద్యుత్ బకాయిలు రద్దుచేయడం జరుగుతుందని ఆరోజుల్లోనే ప్రకటించిన ఘతన కాంగ్రెస్ పార్టీదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీహయాంలో నిర్మించిన పవర్ ప్రాజెక్టులను కొనసాగించడం వల్లే ఇపుడు విద్యుత్ కోతలు లేవని మేం కూడా ఇపుడు 24గంటలు నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తామని చెప్పారు,. బిఆర్‌ఎస్ అవినీతి సొమ్ముతో ప్రచార ఆర్బాటం చేస్తూ సోషల్ మీడియాలో తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నది. తెలంగాణ సమాజంను తప్పుదోవ పట్టిస్తున్న కెసిఆర్ కెటిఆర్ హరీష్‌రావులకు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

సిఎం కెసిఆర్ చత్తీస్‌ఘడ్‌లో ఎందుకు ఉచిత కంరెంటు ఇవ్వడంలేదని ప్రశ్నించడం ఆయనకు పిచ్చిముందిరిందని అనిపిస్తుందని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రికి అసలు సోయి ఉందో లేదో తెలియదు కానీ ఒక్కో రాష్ట్రానికి ఒక్కో అవసరం వుంటుంది. ఆరాష్ట్ర అవసరాలు ఆదాయ వనరులు బట్టి మేనిఫేస్టో వుంటుందని ఆయన వివరించారు. కాంగ్రెస్ శ్రేణులు ఉచిత విద్యుత్ పై బిఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం తిప్పికొట్టేందుకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచితవిద్యుత్ ఫైల్‌పై సంతకం పెట్టిన ఫోటో ప్రజలకు చూపాలని కోరారు. మెట్రో తీసుకొచ్చింది మేమే ఆ మెట్రోను ఎక్కి సెల్ఫీ తీసి మెట్రో ట్రైన్ కాంగ్రెస్ వచ్చిందని చూపెడుతాం అని ఆయన తెలిపారు. మెట్రో చార్జీలు ఎందుకు పెంచారని ప్రజలలోకి వెళ్ళుతాం అని ఆయన చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఔటర్‌రింగ్‌రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు, ఇసిఐఎల్, బిహెచ్‌ఇఎల్, బిడిఎల్ డ్రింకింగ్‌వాటర్ ప్రతి అభివృద్ధిని సెల్ఫీవిత్ కాంగ్రెస్‌తో ప్రజలముందుకు తీసుకొని వెళ్ళుతామన ఆయన తెలిపారు. వాట్స్ యాప్‌లో కూడా డిపిలలో స్టేటస్‌లలో కాంగ్రెస్ అభివృద్ధితో దిగిన ఫోటోలు ప్రదర్శించాలని ఆయన చెప్పారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ 9 సంవత్సరాల బిఆర్‌ఎస్ అవినీతి అసమర్థపాలనతో ప్రజలు ఎదుర్కొనే కష్టాలను నేరుగా తెలుసుకొనేందుకు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క పాదయాత్ర చేశారని అన్నారు. ఉచిత విద్యుత్‌కు భట్టీకి అవినాభావ సంబంధం వుందని నాటి రాజశేఖర్‌రెడ్డికి ఈ ఆలోచన కలిపించిందే భట్టీ అని చరిత్రీకరణ చేశారు. 16 వేల కోట్ల మిగులు ఆదాయం ఉన్న రాష్ట్రంను అప్పుల కుప్పగా మార్చినారని ఆయన దుయ్యబట్టారు.

శ్రీరామసాగర్ నిర్మించి 60 సంవత్సరాలైంది ఈ సందర్భంగా అక్కడ ఉత్సవాలు చేస్తామని చెప్పారు. ప్రాణహిత చేవెళ్ళ తుమ్మిడిహట్టివద్ద నిర్మిస్తే గ్రావిటి ద్వారా నీరువచ్చేదని కమీషన్‌ల కోసమే కాళేశ్వరం కట్టారని ఆయన ఆరోపించారు. ప్రజలకు పేలాలు పంచుతూ కెసిఆర్ మాత్రం బిర్యాని మెక్కుతుందని విమర్శించారు. బైరూపుల బట్టేబాజీ కల్వకుంట్ల కపట మాటలు తెలంగాణ ప్రజలు నమ్మి మోసపోవద్దని ఆయన హెచ్చరించారు.

### ఐఐటి, ఐఐఎం, సెంట్రల్ వర్సిటీల్లో చేరే

# బిసి విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్

● సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి గంగుల కమలాకర్

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఐఎంలతోపాటు సెంట్రల్ యూనివర్సిటీల్లో సీటు పొందిన బీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వమే పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించనుంది. దాదాపు 200 ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందే బీసీ విద్యార్థులకు ఇకపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని నిర్ణయించినట్టు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ నిర్ణయం అమలు చేయాలని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను మంత్రి గంగుల ఆదేశించారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉండేదని .. కానీ ఈ విద్యా సంవత్సరం నుంచి బీసీలకు కూడా అందజేయాలని సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10వేల మంది బీసీ విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని .. ఇందుకోసం అదనంగా ప్రతి ఏటా రూ. 150 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తుందని మంత్రి తెలిపారు. ఇప్పటికే అంతర్జాతీయంగా యూఎస్, యూకే, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థులకు అందిస్తున్న బీసీ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌తోపాటు రాష్ట్రం లోనూ ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లిస్తున్నామని.. ఇక నుంచి దేశంలోని ప్రతిష్టాత్మకమైన కాలేజీల్లోని బీసీ బిడ్డలకు సైతం పూర్తి ఫీజు అందించడంలో రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజుల్ని చెల్లిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణనే అని మంత్రి గంగుల స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే ఆసరా ఫించన్లు, రైతుబంధు, ఉచిత కరెంటు తదితర పథకాల్లో మెజారిటీ వాటాతోపాటు ప్రత్యేకంగా వేల కోట్లతో ఆత్మగౌరవ భవనాలు, గ్రామాలు, పట్టణాల్లో కమ్యూనిటీ హాల్స్, కుల, వృత్తిదారులకు ఆర్థిక స్వావలంభన కోసం రూ. లక్ష సాయం, లక్షలాది బీసీ బిడ్డలకు నాణ్యమైన ప్రపంచస్థాయి విదయను అందించేలాలా 327 బీసీ గురుకులాల విద్యాలయాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పుడు కొత్తగా దేశంలోని ప్రతిష్టాత్మకమైన విద్యాలయాల్లో చదివే బీసీ విద్యార్థులకు కూడా ఎస్సీ, ఎస్టీల మాదిరి ఫీజు అందించడం సంతోషంగా ఉందని.. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకి, ప్రభుత్వానికి మంత్రి గంగుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### మలక్‌పేట్‌లో లోకల్ రైళ్లు ఎదురెదురుగా వచ్చాయన్న

# ఫేక్‌న్యూస్‌తో అధికారుల్లో హైరానా

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** ఒడిషాలోని బహనాగ స్టేషన్‌లో జరిగిన ఘోర రైలు ప్రమాదం తరువాత దేశ వ్యాప్తంగా అనేకచోట్ల రైలు దుర్ఘటనలు జరగడం తెలిసిందే. ఇదే సమయంలో పలుచోట్ల కొన్ని రైళ్లు పట్టాలు తప్పగా ఇంకొన్నిచోట్ల తృటిలో ప్రమాదాలు నివారించబడడం విదితమే. అయితే వీటికి భిన్నంగా సోమవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో మలక్‌పేట్ ప్రాంతంలో రెండు లోకల్ రైళ్లు (ఎంఎంటిఎస్) ఒకే ట్రాక్‌పై ఎదురెదురుగా వచ్చాయని, చివరి నిమిషంలో రెండు రైళ్ల లోకో పైలట్లు ప్రమాదాన్ని గమనించి రైళ్లను ఆపేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, దీని కారణంగా ఫలక్‌నుమా, కాచిగూడ మార్గంలో కొన్ని గంటల పాటు రైళ్లను నిలిపివేశారని వచ్చిన తప్పుడు వార్త అధికారుల్లో తీవ్ర హైరానా సృష్టించింది. ఈ వార్త పలు ఛానళ్లలో కొద్దిసేపు ప్రముఖంగా రావడంతో పోలీసు కంట్రోల్, రైల్వే కంట్రోల్ అధికారులు ఇందులోని నిజానిజాలను వెలికి తీసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఒక దశలో టివి ఛానళ్లలో ఈ వార్త పలుమార్లు రావడంతో మలక్‌పేట్, కాచి గూడలో విధులు నిర్వహించే రైల్వే అధికారుల్లో అయోమయం నెలకొంది.

### తప్పుడు వార్త ప్రచారం చేసిన వారిపై కేసులు?

మలక్‌పేట్, కాచిగూడ మధ్యన గల మూసీనదిపై వున్న మార్గంలో ఈ ఘటన చోటుచేసుకుందని కూడా ప్రచారం జరిగింది. ఓవైపు హిమాయత్‌సాగర్ గేట్లు ఎత్తడంతో వచ్చిన వరదనీరు, హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి వచ్చిన నీటితో మూసీ ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ఆ మార్గంలో మూసీ పై భాగంలో వున్న రైలు మార్గంలో రెండు రైళ్లు ఎదురెదురుగా వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఒకవేళ అనుకోకుండా ఈ రైళ్లు ఢీకొని వుంటే ప్రమాదం తీవ్రంగా వుండేదని కూడా వార్తలు వచ్చాయి. టివి ఛానళ్లలో వచ్చిన వార్తలతో నగర పోలీసులు కూడా వెంటనే అప్రమత్తమయ్యారు. ఇంతకు ఏం జరిగిందనే దానిపై పోలీసు అధికారులు రైల్వే అధికారులను అడగగా మాకే ఇంతవరకు ఏమీ తెలియదు...మీకేం చెప్పాలి...అని రైల్వే అధికారులు చెప్పడంతో సిటీ పోలీసులు అవాక్కయ్యారు. ఇదే సమయంలో మీడియా ప్రతినిధులు కూడా రైల్వే, సిటీ పోలీసు అధికారులను దీనిపై సంప్రదించగా ఇందులో ఎంత వరకు నిజం వుందనేది మాకు కూడా తెలియదని, వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. ఇంతలో సోషల్ మీడియాలో మలక్‌పేట్‌లో లోకల్ రైళ్లు ఎదురెదురుగా వచ్చాయని, చివరి నిమిషంలో రైళ్లు ఆగడంతో తృటిలో ప్రమాదం తప్పిందని వార్త వచ్చింది. ఇక ఈ ఘటనపై మంగళవారం ఉదయం కూడా రచ్చ జరిగింది. చివరగా ఇది తప్పుడు వార్తగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు అధికారికంగా ప్రకటించడంతో దీనికి ఫుల్‌స్టాప్ పడింది. కాగా ఫేక్ న్యూస్ ఎలా వ్యాపించింది...? టివి ఛానళ్లకు ఎవరు ఫోన్ చేసి చెప్పారు...? సోషల్ మీడియాలో ఎవరు ఈ ఫేక్ న్యూస్‌ను పెట్టారు...? దీనికంతటికి కారకులెవరు...? అనే దానిపై ఓవైపు రైల్వే పోలీసులు మరోవైపు సిటీ పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. రెండు లోకల్ రైళ్లు ఎదురెదురుగా వచ్చాయని తప్పుడు వార్త ప్రచారం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయనున్నట్లు సమాచారం.

## డ్రగ్స్ కేసులో వెల్లడైన సంచలన విషయాలు

### పెట్టుబడుల మోసం తరహాలోనే విదేశాలకు నగదు తరలింపు

**హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ కేంద్రంగా డ్రగ్స్‌కు సంబంధించి మరో భారీ నేరం వెలుగు చూసింది. ఇటీవల వెలుగుచూసిన చైనీయుల సైబర్ నేరం తరహాలో డ్రగ్స్ కేసులోనూ ఇక్కడి డబ్బులను విదేశాలకు తరలించినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల కొందరు నైజీరియన్లతోపాటు ఇంకొందరు భారత్‌కు చెందిన డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడడ తెలిసిందే. వీరిని మామూలు స్మగ్లర్లే అని పోలీసులు భావించినా వీరి బ్యాంకుల లావాదేవీల తో పాటు ఇతరత్రా కార్యకలాపాల వివరాలు సేకరించిన పోలీసులు షాక్ తిన్నారు. ఈ స్మగ్లర్లు మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ద్వారా సంపాదించిన నాలుగు కోట్ల రూపాయలను 22 విదేశీ బ్యాంకు ఖాతాలకు మళ్లించిన ట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఖాతాలన్నీ హెన్రీ అనే మరో బడా డ్రగ్స్ స్మగ్లర్ నిర్వహిస్తున్నట్లు తేలింది. ఇతని కోసం గాలింపు చేబట్టారు. ఇతను పట్టుబడితే డ్రగ్స్ స్మగ్లింగ్‌లో చాలా విషయాలు వెలుగుచూసే వీలుంది. కాగా ఇటీవల పట్టుబడ్డ డ్రగ్స్ స్మగ్లర్లు హైదరాబాద్‌తో పాటు బెంగళూరుకు చెందిన 200 మందికి మాదక ద్రవ్యాలు అమ్మినట్లు పోలీసులు గుర్తించారు. తాజాగా వెలుగులోకి వచ్చిన సమాచారంతో వీరిని విచారించేందుకు పోలీసులు రెడీ అవుతున్నారు.

## ఇంటర్ బోర్డు ముట్టడికి యత్నించిన గెస్ట్ లెక్చరర్ల అరెస్ట్


### ముషీరాబాద్ పిఎస్‌లో పరామర్శించిన ఎమ్మెల్యే ఈటల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 25:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎక్కడ ఉపన్యాసం ఇచ్చినా అబద్దాలు తప్ప నిజాలు మాట్లాడటం లేదని హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా గెస్ట్ లెక్చరర్స్‌కు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడికి యత్నించిన గెస్ట్ లెక్చరర్స్ అరెస్ట్‌పై ఈటల రాజేందర్ మండిపడ్డారు. అరెస్ట్ అయిన గెస్ట్ లెక్చరర్లను ముషీరాబాద్ పిఎస్‌లో పరామర్శించిన ఈటల... ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. అరెస్ట్ చేసిన గెస్ట్ లెక్చరర్స్‌ను తక్షణమే విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈటల మాట్లాడారు. రాష్ట్రంలో పదేళ్ల నుంచి గెస్ట్ లెక్చరర్స్‌గా పని చేస్తున్న తమను రెన్యువల్ చేయాలని వారు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు తీర్పును కూడా సిఎం పట్టించుకోవడం లేదు. సెలవులు ఇస్తే వారికి జీతాలు రావు. వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పన్నెండు నెలల జీతాలు ఇవ్వాలి. కెసిఆర్‌ను ప్రశ్నించినా... అడ్డుకున్నా సహించరు' అని విమర్శించారు. కెసిఆర్ భూముల మీద కన్నేశారని, విఆర్‌ఏలు సమ్మె చేస్తే ఉక్కుపాదం మోపారని, ఇప్పుడు విఆర్‌ఏ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రొబేషన్ పీరియడ్ మూడేళ్లు పెట్టిన కెసిఆర్... మరో సంవత్సరం పెంచి నాలుగేళ్లు చేయడం దుర్మార్గం, ఇప్పటికీ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.

## స్కూల్ పిల్లలే టార్గెట్

### పాకిస్థానీ నిఘా వర్గాల కొత్త కుట్ర!

**జమ్మూ కశ్మీర్, జులై 25:** జమ్ముకాశ్మీర్‌లో ఆయుధాలు, సందేశాల చేరవేతకు పాకిస్థాన్ ఐఎస్ఐ, ఉగ్రసంస్థలు మహిళలు, పిల్లలను వినియోగిస్తున్నట్లు ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జమ్మూలో




తాజాగా మరో ప్రమాదకర ధోరణి బయటకు వచ్చింది. ఇక్కడి ఆర్మీ పాఠశాలలు సహా అనేక మంది విద్యార్థులకు పాకిస్థానీ నిఘావర్గాల నుంచి ఫోన్‌కాల్స్, వాట్సాప్ మెసేజ్‌లు వస్తున్నాయి. సంబంధిత సోషల్ మీడియా గ్రూపుల్లో చేరాలని, సున్నితమైన సమాచారాన్ని పంచుకోవాలని అందులో పేర్కొంటున్నాయి. భారత సైనిక వర్గాలు ఈ విషయాన్ని ధృవీకరించాయి. పాకిస్థానీ నిఘా వర్గాలకు చెందిన వ్యక్తులు ఉపాధ్యాయులుగా నటిస్తూ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పిల్లలకు అనుమానం రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఫోన్‌లు చేయడంతోపాటు వాట్సాప్‌లో మెసేజ్‌లు పెడుతున్నారు. వాట్సాప్‌లో క్లాస్ రూంకు సంబంధించిన గ్రూపులని పేర్కొంటూ వాటిలో చేరాలని సూచిస్తున్నారు. ఈ మేరకు ఒటిపిలు పంపుతున్నారు. ఒక్కసారి గ్రూప్‌లో చేరిన తర్వాత సున్నిత సమాచారాన్ని పంచుకోవాలని చెబుతున్నారు అని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. విద్యార్థుల కుటుంబ సభ్యుల వివరాలు, తండ్రి ఏం పనిచేస్తుంటారు? పాఠశాల వేళలు, దినచర్య, ఉపాధ్యాయుల పేర్లు, యూనిఫాం తదితర వివరాలు ఆరా తీస్తున్నట్లు తేలింది. దీంతో స్థానికంగా ఆర్మీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ సిబ్బందికి ఈ మేరకు హెచ్చరికలు జారీ చేశారు. అనుమానాస్పద ఫోన్‌కాల్స్, మెసేజ్‌ల విషయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచిస్తున్నారు. ఇతర మార్గాల్లోనూ ఈ తరహా సమాచారాన్ని రాబట్టే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.

# సాహితీ విశ్వంభరుడు, నిత్యచైతన్యశీలి సినారె



తనికెళ్ల భరణికి 'డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహితీ' పురస్కార ప్రదానం చేస్తున్న కె.వి.రమణాచారి, రేలంగి నర్సింహారావు, దేశపతి శ్రీనివాస్, వంశీ రామరాజు తదితరులు


### తనికెళ్ల భరణికి 'డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహితీ' పురస్కారం ప్రదానం
### ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 25, ప్రభాతవార్త:** సాహితీ విశ్వంభరుడు నిత్య చైతన్యశీలి డాక్టర్ సి.నారాయణరెడ్డి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. వంశీ ఇంటర్నేషనల్, సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్, వేగేశ్న ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత, రాజ్యసభ సభ్యుడు, మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి 92వ జయంతి సందర్భంగా ప్రముఖ రచయిత, సినీనటులు, దర్శకులు, నిర్మాత తనికెళ్ల భరణికి 'డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో వివరించారు. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై సత్కరించారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సినీదర్శకులు రేలంగి నర్సింహారావు, ఫ్యాక్టరీస్ డైరెక్టర్ బి.రాజగోపాలరావు, నంగునూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ప్రవాస భారతీయ అతిథులుగా సింగపూర్ తెలుగు సమాజం పూర్వ అధ్యక్షుడు వామరాజు సత్యమూర్తి, డాక్టర్ రమ్యారావు, తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ వైస్‌చైర్మన్ రాజేష్ తోలేటి, ఫస్ట్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ(ఉగాండ) డాక్టర్ వ్యాస కృష్ణ బూరుగుపల్లి, డాక్టర్ విఆర్ఆర్.పద్మజ, రచయిత్రి సాహిత్య జ్యోత్స్న కొలిపాక, గాయకుడు దివాకర్ అన్నదానం, తనికెళ్ళ భరణి స్నేహితుడు(ఒరిస్సా) రాంబాబు తదితరులు పాల్గొన్నారు. దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ సినారె కవితా సరళి జీవనదిలా ప్రవహిస్తుందన్నారు. ఉత్తమ కళాభిరుచిని కాపాడడమే పెద్దఉద్యమం అని అన్నారు. మానవ ద్వీపాన్ని కాపాడగలిగే లక్షణం, మానవీయ నిలుపగలిగే శక్తి, కళలకు, సాహిత్యానికే ఉందన్నారు. సినారె తెలుగు వికసించాలని ఆశించారని, తెలుగు భాషాభివృద్ధిని కలువరించారన్నారు. జీవనదిలా ప్రవహించిన కవి సినారె అని, తెలంగాణ జానపద నుడికార సొగస్సు, సినారె అంటే సమ్మోహన కవితా కృతి అని అన్నారు. తెలంగాణ జానపద నుడికార సొగసు, ప్రాచీన ఆంధ్రకవిత్వ ప్రౌఢిమ, ఆధునిక కవితాభివ్యక్తి ఈ మూడింటి మేలుకలయిక సినారె అని కీర్తించారు. వెండితెరను వెలిగించిన పల్లె మట్టిపాట, పగలేవెన్నెల పరిమళాలు వెదజల్లిన పూదోట, తెలంగాణకు అందించిన జ్ఞానపీఠ పురస్కృతి, సినారె అంటే సమ్మోహన కవితాకృతి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శివశంకరి గీతాంజలి నేతృత్వంలో 'సినారె సినీగీతాలు-సిరిసిల్ల మానేరు గళాలు' పేరుతో కార్యక్రమం ఉంటుందన్నారు. ఇదే కార్యక్రమంలో గడ్డం నర్సయ్యచే వాయుగానం, ఎడమల శ్రీధర్‌రెడ్డిచే కయితికాల బంగారుకడ్డీ' జానపద గానం అద్భుతంగా సాగింది.

## హైదరాబాద్, వైజాగ్‌లో ప్రారంభం కానున్న
# టి20, టెస్ట్ మ్యాచ్‌లు

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ఐదు టి20ల సిరీస్, భారత్, ఇంగ్లండ్ మధ్య జరగనున్న ఐదు టి20ల సిరీస్‌ల్లోని మ్యాచ్‌కలు హైదరాబాద్, వైజాగ్ క్రికెడ్ స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం నిరీక్షిస్తున్న తెలుగు రాష్ట్రాల అభిమానులకు ఈ నాలుగు మ్యాచ్‌లు ప్రత్యక్షంగా చూసే అవకాశం దక్కనుంది. అప్‌కమింగ్ సీజన్‌లో సొంతగడ్డపై జరగనున్న మ్యాచ్‌ల వివరాలు, వేదికలను భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రకటించింది. సొంతగడ్డపై భారత జట్టు ఆడనున్న 16 అంతర్జాతీయ మ్యాచ్‌ల వివరాలను వెల్లడించింది. ఇందులో అయిదు టెస్ట్‌లు, మూడు వన్డేలతో పాటు 8 టి 20లు ఉన్నాయి. అమితాబ్ విజయ్‌వారిగ్య, జయేంద్ర సెహగల్, హరినారాయణ్ పుజారీలతో కూడిన బిసిసిఐ టూర్స్, ఫిక్చర్స్, టెక్నికల్ కమిటీ సొంతగడ్డపై భారత్ అడబోయే మ్యాచ్ వేదికలను వెల్లడించింది. రొటేషన్ పాలసీలో భాగంగా ఈ వేదికలను ఖరారు చేసినట్లు పేర్కొంది. వన్డే ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌తో టీమిండియా హోమ్ సీజన్ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు జరిగే మూడు వన్డేల సిరీస్‌కు మొహాలి, ఇండోర్, రాజ్‌కోట్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అనంతరం అక్టోబర్5 నుంచి నవంబర్ 19 వరకు వన్డే ప్రపంచకప్ జరగనుంది.

మెగా టోర్నీ అనంతరం నవంబర్ 23 నుంచి డిసెంబర్ 5 వరకు భారత్, ఆస్ట్రేలియా మధ్య అయిదు టి20ల సిరీస్ జరగనుంది. నవంబర్ 23న విశాఖ వేదికగా తొలి టీ 20 జరగనుండగా, నవంబర్ 26న త్రివేంద్రం వేదికగా రెండో టి20, నవంబర్ 28న గౌహతి వేదికగా మూడో టి20, డిసెంబర్ 1న నాగ్‌పూర్ వేదికగా నాలుగో టీ20 జరగనుంది. చివరి టీ20 డిసెంబర్ 3న హైదరాబాద్ వేదికగా జరగనుంది. వన్డే ప్రపంచకప్‌లో ఆతిథ్య హక్కులు దక్కని మైదానాలకు ఓదార్పుగా భారత్, ఆస్ట్రేలియా టీ20 సిరీస్ మ్యాచ్‌లు కేటాయించారు. వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఇంగ్లండ్‌తో భారత్ అయిదు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. జనవరి 24న హైదరాబాద్ వేదికగా తొలి టెస్ట్ జనగనుండగా ఫిబ్రవరి 6న వైజాగ్ రెండో టెస్ట్ జరగనుంది.



## ఆసియా గేమ్స్ నుంచి తప్పుకొంటున్నా
## పాక్ క్రికెటర్ సంచలన నిర్ణయం

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ మహిళా జట్టు మాజీ కెప్టెన్ బిస్మాహ్ మరూఫ్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆసియాగేమ్స్‌లో ఆడనున్న పాక్ జట్టు నుంచి తాను తప్పుకుంటున్నట్లు మంగళవారం ప్రకటించింది. టోర్నీకి పిల్లలను అనుమతించకపోవోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు బిస్మాహ్ మరూఫ్ తెలిపింది. ఆసియాగేమ్స్‌లో పాల్గొనే క్రికెటర్లు తమ పిల్లల్ని వెంట తీసుకురావద్దని ఆసియా గేమ్స్ నిర్వాహకులు నిబంధన పెట్టారు. దీంతో రెండేళ్ల



చంటిబిడ్డను వదిలి వెళ్లడం ఇష్టం లేని మరూఫ్ టోర్నీ నుంచి తప్పుకుంది. ఇక బిస్మాహ్ పాక్ ప్రధాన బ్యాటర్లలో ఒకరు. 2006లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఆమె పాక్ తరపున 108 వన్డేల్లో 2602 పరుగులతో పాటు 44 వికెట్లు, 108 టి 20ల్లో 2202 పరుగులతో పాటు 36 వికెట్లు పడగొట్టింది. 2021 ఏప్రిల్‌లో బిస్మాహ్ బిడ్డకు జన్మనివ్వడం కోసం క్రికెట్‌కు బ్రేక్ ఇచ్చింది. మళ్లీ అదే ఏడాది డిసెంబర్‌లో మైదానంలో అడుగుపెట్టింది. 2022లో బిస్మాహ్ పరుగుల వరద పారించింది. పాక్ మహిళల జట్టు తరఫున ఆ ఏడాది వన్డేలు, టి20ల్లో అత్యధిక పరుగులు కొట్టి రికార్డు సృష్టించింది. అంతేకాదు ఒక్క సెంచరీ లేకుండానే వన్డేల్లో ఎక్కువ పరుగులు చేసిన రికార్డు ఆమె పేరు మీదే ఉంది. దురదృష్టవశాత్తు పాక్ జట్టు బిస్మాహ్ మరుఫే సేవల్ని కోల్పోనుంది. పిల్లల్ని వెంట తీసుకురావద్దనే నియమం కారణంగా ఆమె తన చిన్న పాపతో చైనాకు రాలేని పరిస్థితి అని మహిళల జట్టు హెడ్ తానియా మల్లిక్ పేర్కొంది. ఇక ఈ యేడాది ఆసియా గేమ్స్ సెప్టెంబర్ 19 నుంచి 26 వరకు చైనాలోని హాంగ్జు నగరం వేదిక కానుంది.



## డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో పడిపోయిన టీమిండియా స్థానం!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో సెకండ్ టెస్ట్ డ్రాగా ముగియడంతో డబ్ల్యుటిసి పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా ర్యాంకు పడిపోయింది. ఫస్ట్ ర్యాంక్ నుంచి రెండో స్థానానికి దిగింది. దాయాది పాకిస్థాన్ టాప్ ప్లేస్‌లో నిలిచింది. డబ్ల్యూటిసి 2023చ 25 సైకిల్ ఇటీవల ప్రారంభమైన విషయం తెలిసిందే. వెస్టిండీస్ సిరీస్‌తో టీమిండియా మూడోసారి తనప్రయాణాన్ని ప్రారంభించింది. తొలి టెస్టులో గెలిచిన రెండో టెస్టు కూడా గెలిచేదే. కానీ వరుణుడు అడ్డురావడంతో చివరి రోజు ఆట సాగలేదు. దీంతో మ్యాచ్ డ్రా అయింది. దీంతో ఒక గెలుపు, ఒక డ్రాతో పాయింట్లు తగ్గిపోయాయి. ఇదే సమయంలో శ్రీలంకతో ఆడిన మ్యాచ్‌లో గెలవడంతో పాకిస్థాన్ తొలి స్థానంలోకి వెళ్లింది. ప్రస్తుతం జరుగుతున్న రెండో టెస్టు కూడా గెలిచేలానే ఉంది. దీంతో పాయింట్లు పెరగడంతోపాటు, తొలిస్థానంలోనే కొన్ని రోజులు పాక్ కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం పాకిస్థాన్ 12 పాయింట్లు, ఇండియా 16 పాయింట్లతో ఉన్నాయి. అయితే పాక్ 100 శాతంవిన్నింగ్ పర్సంటేజీతో తొలి స్థానంలో ఉంది. టీమిండియా 66 శాతంతో ఉంది. ఇక ఈ లిస్ట్‌లో రెండు విజయాలు, ఒక ఓటమి, ఒక డ్రాతో ఆస్ట్రేలియా మూడో స్థానంలో ఒక గెలుపు, రెండు ఓటములు, ఒక డ్రాతో నాలుగో స్థానంలో ఇంగ్లండ్ నిలిచాయి. వెస్టిండీస్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రెండేళ్లపాటు సుదీర్ఘంగా ఈ చాంపియన్‌షిప్ కొనసాగనున్న నేపథ్యంలో మ్యాచ్‌లు జరిగే కొద్దీ ర్యాంకులు తారుమారయ్యే అవకాశంఉంది. ఇకఅంతకుముందు జరిగిన 2డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు టీమిండియా అర్హత సాధించింది. కానీ కప్‌నుఅందుకోలేకపోయింది. తొలిసారిన్యూజిలాండ్, ఇటీవలఆస్ట్రేలియా గెలిచాయి.

## లైవ్‌లోనే సొమ్మసిల్లిన సీనియర్ కామెంటేటర్

**కాలిఫోర్నియా:** సీనియర్ కామెంటేటర్, మాజీ ప్రీమియర్ లీగ్ గోల్‌కీపర్ షకా హిస్లాప్ లైవ్‌లోనే ఒక్కసారిగా కుప్పకూడంతో మైదానాంలోని వాతావరణం ఆందోళనకరంగా మారింది. వెంటనే సహాయక సిబ్బంది అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం హిస్లాప్ పరిస్థితి ఫర్వాలేదని వైద్యులు తెలిపారు. అయితే ఇలా జరగడానికి కారణమేంటో తెలియడంలేదని, కొన్ని పరీక్షలు చేసిన తర్వాత వెల్లడిస్తామని పేర్కొన్నారు.

కాలిఫోర్నియాలో ఎండ క్కువగా ఉండటంతో కళ్లు తిరిగిపడిపోయి ఉండవచ్చని సహచరులు చెబుతున్నారు. కాలిఫోర్నియాలో రియల్ మాండ్రిడ్, ఎసి మిలన్ జట్ల మధ్య స్నేహపూరిత మ్యాచ్ జరిగింది. హోస్ట్ డాన్ థామస్‌తో కలిసి షకా హిస్లాప్ కామెంట్రీ చేశాడు. అప్పటి వరకు బాగానే ఉన్న హిస్లాప్ ఒక్కసారిగా కిందకు ఒరుగుతూ పడిపోయాడు. వెంటనే థామస్ సహాయం కోసం అరుస్తూ సిబ్బందిని హెచ్చరించాడు. దీనికి సంబంధించిన వీడియో బయటకొచ్చింది. ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన 54 యేళ్ల షకా హిస్లాప్ ఫుట్‌బాల్ కెరీర్ ముగిసిన తర్వాత వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.


## మేం మ్యాథ్స్‌లో వీక్, అందుకే ఇప్పటి వరకు గుర్తించలేకపోయాం: ఇషాంత్, జహీర్



**న్యూఢిల్లీ:** టీమిండియా వెటరన్ బౌలర్ ఇషాంత్ శర్మ, మాజీ ఆటగాడు జహీర్ ఖాన్ కామెంటేటర్లుగా అవతారమెత్తిన విషయం తెలిసిందే. తమదైన శైలిలో కామెంట్రీ చేస్తూ వీరిద్దరు అలరిస్తున్నారు. అయితే వీరు ఓ విషయంలో మాత్రం ఆశ్చర్యపోయారు. ఇదేంటి తమ మధ్య పోలిక ఇలా ఉందేంటని విస్మయానికి గురయ్యారు. ఈ ఘటన వెస్టిండీస్, భారత్ మధ్య రెండో టెస్టుకు కామెంట్రీ చేస్తున్న సమయంలో చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే వర్షం కారణంగా వెస్టిండీస్‌తో రెండో టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. వరుణుడు ఆటంకం కలిగించడంతో అయిదో రోజు ఆట పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఇదే సమయంలో జియో సినిమాకు ఇషాంత్, జహీర్ కామెంట్రీ చేస్తున్నారు. మ్యాచ్ కొనసాగకపోవడంతో ఆ ఛానల్ వీరిద్దరి టెస్టు గణాంకాలను ప్రదర్శించింది. అయితే అందులో చాలా విషయాల్లో ఒకేరకమైన గణాంకాలు ఉండటంతో వీరిద్దరూ ఆశ్చర్యపోయారు. వీరితో పాటు కామెంట్రీ నిర్వహిస్తున్న వసీం జాఫర్, ఆకాశ్ చోప్రా కూడా . ఇప్పటి వరకు ఈ విషయాన్ని గమనించలేదే అంటూ అవాక్కయ్యారు.

## రోల్స్‌రాయిస్ కారులో ధోనీ చక్కర్లు

**రాంచి:** టీమిండియా మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనికి కార్లు, బైకులంటే మహాప్రీతి అన్న సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రాంచీలోని తన ఇంట్లో ఉన్న గ్యారేజీని చూస్తే ఎవరికైనా ఈ విషయం ఇట్టే తెలిసిపోతుంది. ధోని కలెక్షన్‌లో ఉన్న వింటేజీ కార్లు, బైకులు చూస్తే వాహన ప్రియులకు మతి పోవాల్సిందే! ధోనీ దగ్గర అనేక రకాల విలాసవంతమైన కార్లు ఉన్నాయి. అందులో ప్రఖ్యాత రోల్స్ రాయిస్ మరింత ప్రత్యేకం. తాజాగా ఈ కారులో ధోని చక్కర్లు కొట్టిన వీడియో వైరల్‌గా మారింది. రాంచీ వీధుల్లో రాయల్‌బ్లూ కలర్‌కారులో ధోని జామ్‌జామ్ అంటూ దూసుకుపోయిన దృశ్యాలు అభిమా నులను ఆకట్టుకుంటున్నాయి. కాగా ఇటీవలే మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ కారణంగా ధోనీ గ్యారేజీలో ఉన్న ఆటోమొబైల్ కలెక్షన్‌ను చూసే అవాకశం ఫ్యాన్స్‌కు లభించింది. తాజాగా మిస్టర్ కూల్ కారు నడుపుతున్న వీడియో వెలుగులోకి వచ్చింది. ఇక ఐపిఎల్ 2023లో చెన్నై సూపర్‌కింగ్స్‌ను ధోని విజేతగా నిలిపిన విషయం తెలిసిందే. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్లో గెలుపొందిన సిఎస్‌కె ఏకంగా అయిదోసారి ఛాంపియన్‌గా అవతరించింఇ. తద్వారా ఐపిఎల్‌లో అత్యధిక సార్లు టైటిల్ గెలిచిన కెప్టెన్‌గా ధోనీ ముంబై ఇండియన్స్ సారథి రోహిత్ శర్మ రికార్డును సమం చేశాడు. ఇక కెప్టెన్‌కూల్‌ధోనీ టిమిండియాకు మూడు ఐసిసి టైటిళ్లు అందించిన విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. భారత జట్టు స్టార్ క్రికెటర్‌గా, సిఎస్‌కె సారథిగా ఇలా ఎన్నో విజయాలు అందుకున్న ధోని దాదాపు వెయ్యి కోట్లకు పైగానే ఆర్జించినట్లు అంచనా. ఇక ఇటీవలే సినీరంగంలోనూ నిర్మాతగా అవతారమెత్తాడు ధోని. తమిళ ఇండస్ట్రీలో ఎల్‌జిఎం పేరిట సినిమా నిర్మించాడు.



## వాణిజ్యం

## ఇన్వెస్టర్లకు సెబి గుడ్‌న్యూస్..

**ముంబై, జులై 25:** దేశీయ స్టాక్ మార్కెట్లలో అనేక మంది చిన్న ఇన్వెస్టర్లు ఉన్నారు. వారు ట్రేడింగ్ చేసే సొమ్ము కూడా చాలా తక్కువ. వారికి లిక్విడిటీ క్రంచ్ కూడా ఎక్కువగా ఉంటుంది. దీనికి సెబి తీసుకుంటున్న నిర్ణయం చక్కటి పరిష్కారంగా మారనుంది. అతి త్వరలో మీరు స్టాక్స్ విక్రయించిన వెంటనే డబ్బు తక్షణమే ఇన్వెస్టర్ల ఖాతాకు బదిలీ చేయబడే సౌలభ్యం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే దీనిపై తాము పనిచేస్తున్నట్లు సెబి ఛైర్ పర్సన్ మాధబి పూరి బుచ్ వెల్లడించారు. మార్కెట్ రెగ్యులేటర్ సెబి స్టాక్ మార్కెట్‌లోని ట్రేడ్‌ల తక్షణ పరిష్కారం కోసం టిప్లస్‌ఒ సిస్టమ్ అని పిలువబడే సిస్టమ్‌పై పని చేస్తోంది. ప్రస్తుతం ట్రేడింగ్ చేసిన తర్వాతి రోజు సెటిల్‌మెంట్ జరిగి డబ్బు జమ అవుతోంది. ఇదే విధంగా స్టాక్‌ను కొనుగోలు చేస్తే, అదే రోజున అది మీ డీమ్యాట్ ఖాతాలో ప్రతిబింబిస్తుంది. భారతదేశం తన అన్ని సెక్యూరిటీల కోసం టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్‌కు మారిన మొదటి ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని సెబి చీఫ్ వెల్లడించారు. ఈ చర్య ఇన్వెస్టర్లకు అదనంగా రూ.10వేల కోట్ల మార్జిన్ ఫండ్స్ అందించడంతో సహాయపడుతుందని ఆమె తెలిపారు. ప్రపంచంలోని చాలా అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్లు టిప్లస్2 సిస్టమ్‌పై పనిచేస్తుండగా, భారత్ టిప్లస్‌వన్ వ్యవస్థలో అగ్రగామిగా ఉందని అన్నారు. ఈ విధానం యేడాది జనవరి నెలాఖరులో పూర్తిగా అమల్లోకి వచ్చింది. సెకండరీ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్‌లలో వేగవంతమైన సెటిల్‌మెంట్ పబ్లిక్ ఇష్యూలలో త్వరిత కేటాయింపులు వంటి



పెట్టుబడిదారుల, మార్కెట్ స్నేహపూర్వక చర్యల కారణంగా ఇన్వెస్టర్లుయేడాదికి రూ.3,500 కోట్లవరకు ఆదా చేయగలిగారని సెబి చీఫ్ తెలిపారు.

## డిజిటల్ రియాల్టీలో రిలయన్స్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జులై 25:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో భారీ డీల్ ప్రకటించింది. రిలయన్స్ గ్రూప్ దేశంలో డేటా సెంటర్లను అభివృద్ధి చేయడానికి బ్రూక్‌ఫీల్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డిజిటల్ రియాల్టీలో పెట్టుబడిని ప్రకటించింది. భారతదేశానికి చెందిన బ్రూక్ ఫీల్డ్ అండ్ డిజిటల్ రియాల్టీ కంపెనీల్లో 33.33శాతం వాటాను రిలయన్స్ కొనుగోలు చేస్తోంది. అవసరాన్ని బట్టి తర్వాతి కాలంలో పెట్టుబడి మొత్తాన్ని రూ.622 కోట్ల వరకు పెంచొచ్చని తెలుస్తోంది. డిజిటల్ రియాల్టీ ట్రస్ట్, బ్రూక్‌ఫీల్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉమ్మడి వ్యాపారం భారతదేశంలోని డిజిటల్ సేవల కంపెనీలకు కీలకమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోంది. ఇది అధిక-నాణ్యత, అధిక-కనెక్ట్ మరియు ఆన్-డిమాండ్ స్కేలబుల్ డేటా సెంటర్‌లను అమలు చేస్తుంది. తాజా ఒప్పందం తర్వాత ఉమ్మడి వ్యాపారంలో రిలయన్స్ సమాన భాగస్వామి అవనుంది. కొత్త జాయింట్ వెంచర్ 'డిజిటల్ కనెక్షన్ ఎ బ్రూక్‌ఫీల్డ్, జియో అండ్ డిజిటల్ రియాల్టీ కంపెనీ'గా రీబ్రాండ్ చేయబడుతోంది. జాయింట్ వెంచర్ ప్రస్తుతం



దేశంలో చైనా, ముంబైలలో డేటా సెంటర్లను అభివృద్ధి చేస్తోంది. చెన్నైలోని 100 మెగావాట్ల కాంప్లెక్స్‌లో మొదటి 20 మెగావాట్ల గ్రీన్‌ఫీల్డ్ డేటా సెంటర్ 2023 చివరి నాటికి పూర్తవుతుందని రిలయన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. 40 మెగావాట్ల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముంబైలో 2.15 ఎకరాల భూమిని సేకరించినట్లు ఇటీవలే ప్రకటించింది. తాజా పెట్టుబడి డిజిటల్ పరివర్తన, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్, ప్లగ్ అండ్ ప్లే సొల్యూషన్‌లను అందించడంలో దోహదపడుతుందని జియో ప్లాట్‌ఫారమ్‌ల లిమిటెడ్ సిఇఒ కిరణ్ థామస్ అభిప్రాయపడ్డారు.

## స్పైస్‌జెట్ కార్యకలాపాలపై నిఘా తొలగింపు!


**న్యూఢిల్లీ, జులై 25:** గత కొన్ని నెలలుగా అనేక ఆర్థిక అవరోధాల్ని ఎదుర్కొంటున్న విమానయాన సంస్థ స్పైస్‌జెట్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) నిఘా ఉంచిన విషయం విదితమే. మంగళవారం నుంచి నిఘాను తొలగించినట్లు సీనియర్ అధికారి తెలిపారు. డిజిసిఎ మార్గదర్శకాలకు అనుగుణంగా స్పైస్‌జెట్ విమానాల నిర్వహణకు చర్యలు తీసుకుందని, అందుకే కంపెనీ కార్యకలాపాలపై ఉన్న నిఘాను తీసేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గత యేడాది జూన్ 19 నుంచి జులై 6వ తేదీ మధ్య దాదాపు ఎనిమిది సాంకేతిక లోపాల కారణంగా డిజిసిఎ జూన్ 22న స్పైస్‌జెట్‌పై నిఘా ఉంచింది. వరుస సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్తగా నిఘా చర్యలు తీసుకున్నట్లు డిజిసిఎ అధికారులు గతంలో చెప్పారు. మరోవైపు ఆర్థికంగా పలు సవాళ్లను ఎదుర్కొంటున్న స్పైస్‌జెట్‌లో దాని ప్రమోటర్ అజయ్ సింఘ్ రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.



ఈ మూలధన నిధుల కేటాయింపు ద్వారా కంపెనీ ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు వీలవుతుందని కంపెనీ భావిస్తోంది.

## ఏడు కంపెనీలకు కేంద్రం ఝలక్

**న్యూఢిల్లీ, జులై 25:** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ భారీగా ఉన్న విషయం విదితమే. కావున వాహన తయారీ సంస్థలు ఇలాంటి వెహికల్స్ తయారు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడానికి ఫేమ్2 పథకం కింద ప్రయోజనాలను అందిస్తోంది. దీనిని అదునుగా తీసుకున్న చాలా కంపెనీలు నిబంధనలను పాటించలేదని గుర్తించి మొత్తం రికవరీ చేయాలనీ కేంద్రం ఆదేశించింది. నివేదిక ప్రకారం, ఫేమ్ 2 నియమాలను అదునుగా తీసుకున్న 7 కంపెనీలు రూ.469 కోట్లు క్లెయిమ్ చేసుకున్నట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ మోసాన్ని గుర్తించిన కేంద్రం ఫేమ్ 2 కింద పొందిన మొత్తం డబ్బును తిరిగి వెనక్కి ఇవ్వాలని వెల్లడించింది. మరో 7 నుంచి 10 రోజుల్లోపు మొత్తం డబ్బును తిరిగి ఇవ్వని యెడల ఈ స్కీమ్ నుంచి కంపెనీని తొలగించనున్నట్లు పేర్కొంది. మన దేశంలో తయారైన విడి భాగాలను ఉపయోగించి ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసిన కంపెనీలకు మాత్రమే ప్రోత్సాహకాలు అందించాలని ఫేమ్ 2 నిబంధనలు చెబుతున్నాయి. అయితే హీరో ఎలక్ట్రిక్, ఒకినావా ఆటోటెక్, ఆంపియర్ ఈవీ, రివోల్ట్ మోటార్స్, బెన్లింగ్ ఇండియా, అమో మొబిలిటీ, లోహియా ఆటో వంటి కంపెనీలు చైనా విడిభాగాలతో వాహనాలను తయారు చేస్తున్నట్లు తెలిసింది. ఫేమ్ 2 నిబంధనలను అనుగుణంగా నడుచుకుంటున్నట్లు హీరో ఎలక్ట్రిక్, ప్రభుత్వానికి వివరణాత్మకంగా సమాచారం అందిస్తామని యాంపియర్, మాకు ఇప్పటి వరకు ఎటువంటి నోటీసు అందలేదని లోహియా కంపెనీలు వెల్లడించాయి. కాగా దీనిపైన స్పందించడానికి ఒకినావా అండ్ రివోల్ట్ నిరాకరించినట్లు తెలిసింది. మొత్తం మీద విదేశాల నుంచి ముడి భాగాలను దిగుమతి చేసుకుని వాహానాలను తయారు చేసినట్లు రుజువైతే ఇప్పటి వరకు ప్రోత్సాహకాల కింద అందుకున్న మొత్తండబ్బు తిరిగి ఇచ్చేయాలని కేంద్రం స్పష్టం చేసింది.



## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జులై 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. వడ్డీరేట్ల విషయంలో అమెరికా ఫెడ్ నిర్ణయం, కార్పొరేట్ల ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. మరోవైపు విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలు, క్రూడాయిట్ ధరలు పెరుగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో చివరికి సెన్సెక్స్ 29.07 పాయింట్లు క్షీణించి 66,355.71 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 8.25 పాయింట్లు లాభపడి 19,680.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.87గా ఉంది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, ఐటిసి, ఎల్‌అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టివిఎస్‌కు చెందిన టివిఎస్ సప్లయ్ చైన్ సొల్యూషన్స్ ఐపిఒకు సెబీ ఆమోదం తెలిపింది. ఐపిఒలోభాగంగా రూ.750 కోట్ల విలువైన కొత్త షేర్లను జారీ చేయనున్నారు. దాదాపు 2కోట్ల ఈక్విటీషేర్లను ప్రమోటర్లు, షేర్‌హోల్డర్లు వదులుకోనున్నారు. ఐపిఒద్వారా వచ్చిన మొత్తాన్ని రుణ చెల్లింపులకు, కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు.



## పెరిగిన స్మార్ట్‌ఫోన్ల సేల్స్!

**న్యూఢిల్లీ, జులై 25:** ఈ యేడాది జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 3.61 కోట్ల యూనిట్ల సరఫరాను నమోదు చేసిందని, ఇది గతేడాది కంటే ఒకశాతం తగ్గిందని ప్రముఖ పరిశోధనా సంస్థ కెనాలిస్ నివేదిక తెలిపింది. గత త్రైమాసికంతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్ సరఫరా 18శాతం పెరగడం విశేషం. గత మూడు త్రైమాసికాలుగా భారీ క్షీణతను చూస్తున్న పరిశ్రమకు ఇది కొంత ఊరట కలిగించే అంశమని కెనాలిసిన్ అభిప్రాయపడింది. వచ్చే త్రైమాసికం నుంచి పండుగ సీజన్ మొదలు కానున్న నేపథ్యంలో కంపెనీలు అమ్మకాలు పెరుగుతాయని ఆశిస్తున్నాయి. మాస్-మార్కెట్‌తో పాటు ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లకు ఆఫ్‌లైన్ మార్కెట్లో భారీ గిరాకీ కనిపించింది. కాబట్టి ఈ సారి పండుగ సీజన్‌లో ఆఫ్‌లైన్ మార్కెట్‌పై స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు దృష్టిసారిస్తాయని కెనాలసిస్‌కు చెందిన సన్యామ్ చౌరాసియా అన్నారు. ఈయేడాది ప్రారంభంలో రెండు ఫ్లాగ్‌షిప్ రిటైల్ స్టోర్లను ప్రారంభించిన ఆపిల్‌కు పోటీగా శాంసంగ్ మరిన్ని స్టోర్లను తెరిచింది. వన్ ప్లస్ కూడా టైర్-1, టైర్-2 నగరాలపై దృష్టిసారించి కొత్త స్టోర్లను ప్రారంభిస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో డిమాండ్ అత్యధికంగా ఉంది. ఆన్‌లైన్ విభాగంలో అమ్మకాలు స్థిరంగా ఉన్నాయి. కెనాలసిస్ నివేదిక ప్రకారం, జూన్ త్రైమాసికంలో శాంసంగ్ అగ్రస్థానంలో 66 లక్షల స్మార్ట్‌ఫోన్ సరఫరాతో 18శాతం మార్కెట్ వాటాను దక్కించుకుంది.

## ట్విట్టర్ మార్పులపై మస్క్ వివరణ

**వాషింగ్టన్, జులై 25:** ట్విట్టర్ పేరును, లోగోను మార్చడంపై ఎలాన్ మస్క్ వివరణ ఇచ్చారు. రెండు రోజుల క్రితం ట్విట్టర్ బ్లూ బర్డ్ స్థానంలో ఎక్స్‌ను తీసుకు వచ్చారు. తద్వారా ట్విట్టర్ పేరును కూడా ఎక్స్‌గా మార్చినట్లు అయింది. ట్విట్టర్ పేరును మార్చడంపై చర్చ సాగుతోంది. అయితే ఈ చర్చకు ఎలాన్ మస్క్ ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నాలు చేశారు. ట్విట్టర్‌ను ఇకపై సూపర్ యాప్‌గా మార్చాలని భావిస్తున్నానని, ఈ ఉద్దేశ్యంతోనే పేరు, లోగో మార్పు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వ్యాపార కమ్యూనికేషన్, ఆర్థిక ట్రాన్సాక్షన్స్ సహా విస్తృత ప్లాట్ ఫామ్‌గా దీనిని మార్చాలనుకుంటున్నట్లు చెప్పారు. వాక్ స్వాతంత్రానికి గుర్తుగా ట్విట్టర్‌ను మార్చాలని ఎక్స్ కార్పొరేషన్ దీనిని కొనుగోలు చేసిందని, అందులో భాగంగానే ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చామని మస్క్ తెలిపారు. కేవలం పేరు మార్చుకోవడం కాదని, ఇకపై ట్విట్టర్ లేదా ఎక్స్ అదే పని చేస్తుందన్నారు. ట్వీట్‌కు 140 అక్షరాల పరిమితి ఉన్నప్పుడు ట్విట్టర్ అనే పేరు సరిపోతుందని, కానీ ఇప్పుడు ఆ పేరు ఉండడంతో అర్థం లేదన్నారు. ప్రస్తుతం ఈ సోషల్ మీడియా వేదిక ద్వారా పెద్ద సైజ్ వీడియోలు కూడా షేర్ చేయవచ్చునన్నారు. మరికొద్ది నెలల్లో ట్విట్టర్‌లో కీలక మార్పులు రానున్నట్లు చెప్పారు. ఇకపై యూజర్లు తమ ఆర్థిక లావాదేవీల కోసం ఇతర యాప్స్‌ను ఉపయోగించాల్సిన అవసరం లేదని, ఈ వేదికను అన్నింటికి అనుకూలంగా మార్చనున్నట్లు చెప్పారు. ఇప్పటికే వీడియోకు సంబంధించి కొత్త ఫీచర్లు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు. ఈ ఎక్స్ వేదిక మీ మొత్తం ఆర్థిక ప్రపంచాన్ని నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు.



Printed and Published by Girish Sangi, CMD And Manging Editor On Behalf Of Aga AGA Publications LTD, MGM Hospital road Warangal , TELANGANA-506002 RIN No ; 64849/96 Editor * Damerla Saibaba, * Responsible for Selection Of News Under the PRB Act. Regd : No.H/SD/337/12-14 postal line liance-L/R NP WGL-8/12-14

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రక్షణ దాళాలతో ప్రత్యేక చర్యలు ఏర్పాటు**

**లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన వరంగల్ పోలీస్ కమిషనర్**

**వరంగల్ జూలై25 ప్రభాతవార్త:**

వరంగల్ నగరంలో గత 3 రోజులు గా కురుస్తున్న వర్షాల కారణంగా జలమయమైన కాలనీలను పోలీస్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వరంగల్ హంటర్ రోడ్ లోని ఎస్.టి.ఆర్, కాలనీ సాయినగర్ కాలనీ, సంతోషిమాత కాలనీ బృందావన్ లలో పూర్తిగా వరద నీరు రావడంతో పోలీస్ కమిషనర్ స్థానిక పోలీస్ అధికారలతో కల్సి ట్రాక్టర్ లో ప్రయాణించి ప్రస్తుత పరిస్థితనులను పరిశీలించారు. కాలనీల్లో వరద నీరు చేరుకోవడంతో ఈ కాలనీల్లో నివాసం వుంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలింపు తీరుపై పోలీస్ కమిషనర్ వరంగల్ ఏసీపి బోనాల కిషన్, మట్టేవాడ ఇన్స్ స్పెక్టర్ వింకటేశ్వర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు హంటర్ రోడ్డులోని ఎన్.టి.ఆర్, కాలనీ, సాయినగరన కాలనీ, సంతోషమాత కాలన బృందావన్ లలో పెద్ద స్థాయిలో వరద నీరు చేరుకోవడంతో పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మట్టేవాడ పోలీసులు వరంగల్ ఏ.సి.పి కిషన్, ఇన్స్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు, గ్రేటర్ వరంగల్ మన్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది సంయుక్తంగా కల్సి లోతట్టులోని ప్రాంతాల్లోని ప్రజలను బొట్లు ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు.






## భారీ వర్షాలకు నగరంలోని ముంపు ప్రాంతాలు జలమయం

**జలదిగ్భంధంలో ఉన్న ప్రజలను రక్షించిన రిస్క్యూ టీం**

**జలమయమైన కాలనీలను పరిశీలించిన మేయర్ కలెక్టర్, సీపీ, కమీషనర్, ఎమ్మెల్యే, డీసీపీ**

**ప్రజలను పునరావాస కేంద్రాలకు తరళింపు**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ నగరంలో గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్ల పరిధిలోని కాశికుంట, ఎన్ఆర్ఆర్ తోట, ఎస్సార్నగర్ సాకరాశికుంట, డీకేనగర్, సాయినగర్, ఎన్జీటీఆర్ నగర్, బృందావన కాలనీలతో పాటు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. పలు చోట్ల రోడ్లపైనే వర్షపు నీరు ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న జోరు వానలకు గత ఏడాదిలాగే 28వ డివిజన్లఓని సంతోషిమాత కాలనీ, ఎన్టిఆర్నగర్ నగర్, బృందావన్కాలనీ, సాయినగర్ కాలనీలు, జలదిగ్భంధంలో చిచ్కుకున్నాయి. అంతేకాకుండా సమీప కాలనీల్లోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది ఆ వరదల్లో చిక్కుకోగా రెస్క్యూటీం వారిని సురక్షిత ప్రాంతాలకు తరళించారు. కాలనీల్లోని ఇండ్లలోకి నీరు చేరడంతో చాలా వరకు ఇండ్లు దెబ్బతిన్నాయి. వానల కారణంగా పాత గోడలు కూలిపోయాయి. నగరంలో జలమయమైన పలు ప్రాంతాలలో రెస్క్యూటీంలు, నగరంలో జలమయమైన పలు ప్రాంతాలలో రెస్క్యూటీంలు, సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. వరదల్లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చి బాధితులను సురక్షిత ప్రాంతాలకు చేరుస్తున్నారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నగర మేయర్ గుండు సుధారణి, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బల్దియా పి.ప్రావీణ్య, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బల్దియా కమీషనర్ రిజ్వాన్బాషా, మంగళవారం వదర ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ అక్కడ నెలకొన్న పరిస్థితిని ప్రజలకు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అదేవిధంగా అధికారులను సమన్వయ పరుస్తూ పూర్తిగా జలయమైన కాలనీలలో నడవలేని పరిస్థితులు ఉండటంలో ట్రాక్టర్పై వెళ్లి వరద బాదితులను పరమర్శించి అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించి 28వ డివిజన్లో కార్పొరేటర్ గందె కల్పన నవీన్తో పాటు ఎమ్మెల్యే నరేందర్ స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలతో మాట్లాడగా ఇండ్లలోకి వరద నీరు చేరడంతో నిత్యవసర వస్తువులతో పాటు ఇంటింలోని ఫర్నిచర్ మొత్తం పాడైపోయి నిరాశ్రయుల మయ్యామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వదరల కారణంగా నిరాశ్రయులైన మమ్మల్ని అన్ని విధులుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. నీటి ప్రవాహంతో వ్యర్థాలు, నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. వరద నీటి వల్ల అంటు వ్యాదులు ప్రభులే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తప్పక పాటించాలని ముఖ్యంగా ముపు ప్రాంతాల్లో సత్వర సహాయక చర్యలు చేపట్టి వరద నీరు ప్రవాహాన్ని ఆపాలని అధికారులను కోరారు. పునరావాస కేంద్రాలలో భోజన వసతి, సిత్యవసరాలు, త్రాగునీరు కొతర లేకుండా చూడాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే నరేందర్ వారికి ధైర్యం చెప్పారు. అధికారులు సిబ్బంది బాధితులకు అండగా నిలవాలని తాను కూడా వరద బాధితులకు సహాయం చేయడానికి సిద్దంగా ఉన్నానని భరోసా కల్పించారు. ఎమ్మెల్యేతో పాటు వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి రంగనాథ్, డీసీపీ భారీ ఏసీపీ బోనాల కిషన్, కార్పొరేటర్లు కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మస్వామిగౌడ్, తూర్పాటి సులోచన సారయ్య, సిఐలు, ఎన్.వెంకటేశ్వర్లు, ముష్క శ్రీనివాస్, బల్దియా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఒయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో వరల్డ్ ఐవిఎఫ్ డే

**ఎఐ ఆధారితమైన ప్లాట్ఫారమ్ ప్రారంభం**

**ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, డా.జలగం కావ్యారావు**




**వరంగల్ జూలై25 ప్రభాతవార్త:**

వరంగల్ లోని ఒయాసిస్ క్లినికల్ హెడ్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ వైద్యులు జలగం కావ్యారావు ఆధ్వర్యంలో వరల్డ్ ఐవిఎఫ్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతానలేమి సమస్యతో బాధపడుతున్న జంటల కోసం ఆస్క్ ఒయాసిస్ ఫెర్టిలిటీ పేరుతో ఎఐ ఆధారితమైన ప్లాట్ఫారమ్ ప్రారంభం చేశారు. అనంతరం జలగం కావ్యరావు మాట్లాడుతూ అస్థిరమైన జీవనశైలి, తల్లితండ్రులయ్యే అవకాశాన్ని ఆలస్యం చేసుకోవడం పర్యావరణ కారకాలు మొదలైనవి సంతానలేమి సమస్యల పెరుగుదలకు దారితీశాయి. గర్భధారణకు సమర్థవంతమైన పద్ధతిగా ఐవిఎఫ్ విజయాన్ని ప్రాముఖ్యత సందర్భంగా వరల్డ్ ఐవిఎఫ్ డేను జరుపుకుంటున్నట్లు తెలిపారు. 1978 నుండి మిలియన్ల మంది ఐవిఎఫ్ పిల్లలు జన్మించినప్పటికీ, అపోహలు అవగాహలు అవగాహన లోపం కారణంగా దంపతులు ఇప్పటికీ తమ సంతానలేమి సమస్యల గురించి మౌనంగా ఉంటున్నారు. ఐవిఎష్ గురించి అపోహలను తోలగించడానికి అధునాతన సంతానోత్పత్తి చికిత్సల ద్వారా వంధ్యత్వాన్ని అధిగమించి జీవన సంబంధమైన బిడ్డను కనే అవకాశం గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవాన్ని ఒయాసిస్ ఫెర్టిలిటీ, వరంగల్లో నిర్వహించారు. ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చిన పలు జంటలను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. భార్య భర్తలు ఒక సంవత్సరం తర్వాత కూడా గర్భం దాల్చలేకపోతే సంతానోత్పత్తి నిపుణుడిని సందర్శించడం మంచిదని డ్రగ్ ఫ్రీ ఐవిఎఫ్ అనేది ఒక అధునాతన సురక్షితమైన చింత్నా అని పీసీఓఎస్, రెస్టింట్ ఓవిరీ సింద్రోమ్, ఓసైట్ మెచ్యూరేషన్ సమస్యలు, కాన్సర్, థ్రోంబోఫిలియా సమస్యలు ఉన్న మహిళలకు ఆస్క్ ఒమాసిస్ ఫెర్టిలిటీ అనేది సమాధానంగా ఉంటుందని తెలిపారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్.పి పుల్ల కరుణాకర్

**కమలాపూర్ జూలై25 ప్రభాతవార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా నూతనంగా నియామకమైన పుల్ల కమాణాకర్ మంగళవారం బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి కార్యాలయంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు, సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ను మర్యాదపూకంగా కటిశారు. ఈ సందర్భంగా మంనరతి ఎస్పీ పుల్ల కరుణాకర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతు జిల్లాలో బాగా పనిచేసి ప్రజల మన్న నలు పొందాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు.



## మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్లకు ఆహ్వానం

**ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డి.శోభారాణి**



**వరంగల్ జూలై25 ప్రభాతవార్త:**

వరంగల్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల అడ్మిషన్లు అనంతరం మిగిలిన సీట్లకు ఆహ్వానం కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.శోభారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ కోర్సులో 9, సీట్లు, సి.సి.ఆర్.పిలో 46 సీట్లు, దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని అర్హులైన విద్యార్థులు ఆన్లైన్లో 25.7.23 నుండి 27.07.23లోపు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ధరఖాస్తు చేసుకున్న విధ్యార్థులకు రిజర్వేషన్ ప్రకారం 28.7.23రోజున సీట్లు కెటాయించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నిభందనల మేరకు అన్నిరకాల సర్టిఫికెట్లతో 28.7.23 రోజున ఉదయం 10గంటల వరకు కళాశాలలో హాజరు కావాలని తెలిపారు. అడ్మిషన్ పోందిన విద్యార్థులు అదేరోజు 6200 నగదు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. డిప్లమా ఇన్ ఫర్మాసి కోసం ఇంటర్మిడియట్ ఎంపీసి, బైపిసి ఉత్తిర్నులైన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాల్సి ఉంటుందని మిగతా సమాచారం కొరకు కళాశాల ప్రధానోపాధ్యులు 9912342044, 9849385166 లకు కాల్ చేసి తెలుసు కోవచ్చని అన్నారు.

## కెసిఆర్, కేటీఆర్, కౌశిక్ రెడ్డిల ఫ్లెక్సీలకి విఆర్ఎలు పాలాభిషేకం

**కమలాపూర్ జూలై25 ప్రభాతవార్త:**

కమలాపూర్ తాసిల్దార్ కార్యలయం ఆవరణంలో కమలాపూర్ మండల వీఆర్ఏలు ముఖ్యమంత్రి కెసిఆర్ వీఆర్ఏలకు పే స్కేల్ ఇచ్చినందున ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్, మంత్రుల సబ్ కమిటీ, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిల ఫ్లెక్సీలకి పాలభిషేకము చేసి మండల వీఆర్ఎ లు అందరూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల వీఆర్ఏల అధ్యక్షుడు దుంపల సతీష్, ప్రధాన కార్యదర్శి దాసరి రంజిత్, జిలాలన మహిళా వీఆర్ఏల అధ్యక్షురాలు కోడెపాక విజయలక్ష్మీ, వీఉర్ఏల సంఢ సభ్యులు సంతోష్, మధుసూదన్, ప్రశాంత్, సురేష్, సూర్యనారాయణ, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# నీవుపుట్టకముందే త్యాగాల కమ్యునిస్టులు ఉన్నారన్నది మర్చిపోకు..!

## - మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి



*జనగామ టౌన్, జూలై 25 ప్రభాతవార్త :* సిద్దిపేటలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడిన మాటలు వింటుంటే ఆయనకు అంధత్వం ఎప్పుడు వచ్చిందా అనే అనుమానం కలుగుతుందని సీపీఐ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. హరీష్‌రావు వయసు చాలా చిన్నదని, ఆయన పుట్టకముందునుంచే కమ్యునిస్టు పార్టీ త్యాగాలు చేసిన త్యాగధనులు నేటికి లక్షలాదిమంది ఉన్నారన్న సంగతి కండ్లుపెట్టుకుని చూస్తే కనబడుతుందని ఘాటుగా విమర్శించారు. అసలు అంగన్‌వాడీ ఆశా వర్కర్లను మభ్యపెట్టి ప్రలోభపెట్టి వారిని వామపక్ష పార్టీల నుంచి మీ వైపుకు తిప్పుకున్నారన్నది మర్చిపోవద్దని హితవుపలికారు. అధికార దాహంతో అడ్డుదారులు తొక్కి పైకొచ్చిన మీరు వాస్తవాలు చూడలేని కళ్లులేని కబోదులగా మారితే ప్రజల్ని మేము ఏవిధంగా అర్థం చేసుకుంటారనే విషయాన్ని కూడా మర్చిపోయి మాట్లాడడం చాలా బాధాకరం అన్నారు. మొన్నటి మునుగోడు ఎన్నికల్లో కమ్యునిస్టు కార్యకర్తలే లేకపోతే మీ పార్టీ బతుకు ఎక్కడ ఉండేదో ఒకసారి ఆలోచించుకోవాలని, ఆనాడు కమ్యునిస్టులు వీరయోధులు ఈరోజు లేకుంటే పోయారా అని ప్రశ్నించారు. లక్షలాదిమంది కార్మిక నాయకులు, పీడితప్రజలు, శ్రమజీవులు కమ్యునిస్టుల వెంటే ఉంటారా అన్న సంగతి ఇప్పటికైనా జ్ఞానోదయం చేసుకుని తెలుసుకుంటే చాలా మంచిదని సలహా ఇచ్చారు. మీపార్టీకి మీకు అధికార దాహం, కమ్యునిస్టులకు శ్రామిక జన రాజ్యాధికారం కోసం త్యాగాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని అన్నారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చి డబ్బులిచ్చి ఓట్లు కొనే నీచ సంస్కృతిని ప్రవేశపెట్టింది మీ వంటి పెట్టుబడిదారి పార్టీలేనని, ఇంత మాట్లాడిన మీకు నీతి నిజాయితీ ఉంటే దమ్ముంటే దామాషా ఎన్నికల పద్ధతిని ప్రవేశపెట్టాలని, కమ్యునిస్టులు దేశంలోని అన్నిచట్టసభల్లో స్థానాలు గెలువకపోతే అప్పుడు మాట్లాడండి అన్నారు. ఎన్నికల్లో డబ్బిచ్చి ఓట్లను కొనకపోతే కమ్యునిస్టుల గెలుపును ఎవరూ ఆపలేరన్నది నగ్నసత్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నతమైన స్థానంలో ఉన్న హరీష్‌రావు ఇప్పటికైనా ఆలోచించి త్యాగాల కమ్యు నిస్టులను కించపరచకుండా వారి త్యాగాలను గుర్తించి గౌరవిస్తే మీకు మంచిదని ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజీవ్ బాల సురక్షాకేంద్రం ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 25 ప్రభాతవార్త :*



డివిజన్‌కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రాజీవ్ బాలసురక్షా కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినీలకు వైద్యపరీక్షలు చేసి అన్నిరకాల అవసరా ల మందులు ఇవ్వడం జరిగిందని డా.పద్మజ మంగళవారం తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అందుకే తమ బృందంచే 370మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇంకా ఏమైనా అవసరం ఉంటే ఎంజీఎంకు తీసుకెళ్లి పూర్తిస్థాయిలో పరీక్షలు చేయిస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధరావత్ రాజు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురు కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

*చిల్పూర్, జూలై 25 ప్రభాతవార్త :* చిల్పూర్ మండలంలోని పలువురు మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించా ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. మండలంలోని పల్లగుట్ట గ్రామంలో పిట్టల వెంకటయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదే గ్రామానికిచెందిన కేసోజు భద్రయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్, గార్లగడ్డ సర్పంచ్ సంజీవ, మండల కడియం యువసేన అధ్యక్షులు ఇల్లందుల విజయ్, గ్రామ ప్రజలు, కడియం యువసేన నాయకులు పాల్గొన్నారు.

## మణిపూర్ హింసకు నిరసనగా ర్యాలీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* మణిపూర్‌లో జరిగిన హింసకు నిరసనగా జనగామ జిల్లా పాస్టర్స్ అందరూ కలిసి మంగళవారం శాంతిర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సంఘం ఉన్నపురం సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో జరిగిన శాంతి ర్యాలీలో పట్టణంలో సుమారు 500మందితో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో క్రైస్తవులపై రోజే దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని, మతస్వాతంత్ర్య హక్కును కాలరాస్తు కొన్ని రాజకీయ శక్తులు దేశం మొత్తంగా పనిచేస్తున్నాయన్నారు. వెంటనే మణిపూర్ నేరస్తులను అరెస్టు చేసి శిక్షించాలని, లౌకిక రాష్ట్రంలో క్రైస్తవుల హక్కులను కాపాడాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ఉన్నపురం బాప్టిస్టు చర్చి ప్రెసిడెంట్ క్రోల్ల జాన్, సెక్రటరీ బక్కశ్రీను, కార్యవర్గ సభ్యులు, పి.ఫిలిప్, కొంగరి మోజెస్, శాగ దేవదానం, నర్సింగరావు, ప్రభాకర్, ఇన్నారెడ్డి, ఇన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కోడూరు పెద్దవాగు వరద ఉధృతి.. నిలిచిన రాకపోకలు

*రఘునాథపల్లి, జూలై 25 ప్రభాతవార్త :*



ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు రఘునాథపల్లి-పాలకుర్తి రహదారిలో భాగంగా మండలంలోని కోడూరు-రామచంద్రపురం మధ్య ఉన్న కోడూరు పెద్దవాగు ఉధృతంగా ప్రవహించడంతో పాలకుర్తితోపాటు వయా కోలుకొండ ద్వారా దేవరుప్పుల మండలాలకు మంగళవారం రాకపోకలు నిలిచిపోయాయి. వాగు వరద ఉధృతిని అంచాన వేయకుండా ప్రజలు వాగు దాటేందుకు ప్రయత్నించి ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగగా రెవెన్యూ అధికారులు వాగుకు ఇరువైపుల ముళ్లకంపలను ఏర్పాటు చేసి సిబ్బందిని కాపలాగా ఉంచారు. వాగు వరద ఉధృతితో పాటు ప్రజలు వాగు దాటేందుకు ప్రయత్నించకుండా ఏర్పాటు చేసిన రక్షణ చర్యలను జనగామ ఆర్డీవో మురళీకృష్ణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అన్వర్, ఆర్‌ఎస్ఐ బలరాం, కోడూరు సర్పంచ్ కర్ణాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, వీఆర్ఏ సోమయ్య పాల్గొన్నారు.

## మోకాళ్లపై నిలబడి జీపీ కార్మికుల నిరసన

*బచ్చన్నపేట, జూలై 25 ప్రభాతవార్త :*



తమకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని జీపీ సిబ్బంది చేస్తున్నటువంటి సమ్మె మంగళవారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా జీపీ సిబ్బంది బచ్చన్నపేట ఎంపీడీవో కార్యాలయం ముందు మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో దుర్భర జీవిత గడుపుతున్న మమ్మల్ని ప్రభుత్వం గుర్తించి మాకు న్యాయం చేయాలని కోరారు. నిరసనలో గ్రామపంచాయతీలో వివిధ శాఖలలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## తలకిందులుగా తపస్సుచేసిన జీపీ కార్మికులు

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 25 ప్రభాతవార్త :*



జీపీ ఉద్యోగ కార్మిక సంఘాల స్టేషన్‌ఘన్‌పూర్ మండల జేఏసీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె 20వ రజు కొనసాగుతుంది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ మంగళవారం జీపీ కార్మికులు తలకిందులుగా తపస్సు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో తమ కుటుంబం గడవడం కష్టంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోరారు. కనీస వేతనం 19వేలు అమలు చేయాలని, మల్టిపర్పస్ విధానం రద్దుచేసి పీఎస్ ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. బిల్ కలెక్టర్లను, కారోబార్లకు పంచాయతీ సహాయక కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా 10లక్షలు ప్రకటిస్తూ తక్షణమే ప్రభుత్వం జీవో విడుదల చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 27న కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల మండల జేఏసీ అధ్యక్షులు కందాలోజు రాజు, కార్యదర్శి రావుల జగన్నాథం, కొడెపాక శ్రీనివాస్, ఎండి.సలీం, రాంచందర్, కాసాని పెద్దులు, లాజర్, బోసు రాజేంద్రప్రసాద్, కుంభం రాజు, వినయ్, గుర్రం పెంటమ్మ, గోవింద లక్ష్మీ, సింగపురం కొమురమ్మ, పీరమ్మ పాల్గొన్నారు.

## నష్కల్‌లో ఇండ్లలోకి చేరిన వర్షపునీరు

*చిల్పూర్, జూలై 25 ప్రభాతవార్త :* చిల్పూర్ మండలం నష్కల్ గ్రామంలో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వర్షపునీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఈసందర్భంగా గ్రామ ఎంపీటీసీ శిరీష సురేష్ లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లను సందర్శించి పరిశీలించగా ఇంట్లోని వస్తువులు నీటితో తడిసిపోయాయని తెలిపారు. ప్రజలు ఇండ్లలోకి చేరిన నీటిని బయటకు తరలించే ఏర్పాట్లు చేసుకున్నారు. సందర్శించిన వారిలో భాస్కర్‌రెడ్డి, చిర లక్ష్మణ్, రాజు ఉన్నారు.

**-వర్షాలతో రవాణాకు ఇబ్బందులు..:**

చిల్పూర్ మండలంలోనిశ్రీపతిపల్లి నుంచి బొంతగట్టునాగారం వెళ్లేరోడ్డు మార్గం భారీ వర్షాలు పడటం వల్ల బ్రిడ్జి కూలిపోయింది. దీంతో రైతులు, బావివద్దక వెళ్లలేక ఇబ్బందులకు గురయ్యారు. బ్రిడ్జిని త్వరగా పూర్తిచేయాలని మండల అధికారులను రైతులు కోరారు. చాలావరకు నాట్లు వేయలేదని, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు పోవడానికి ఇబ్బందికరంగా ఉందని రైతులు తెలిపారు. కార్యక్రమంలో రైతులు దిండిగల రాజయ్య, కిషన్, వెంకన్న, రాజు, రవీందర్, లింగం పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో జనగామ..

- జలమయమైన కాలనీలు
- పాలకులు, అధికారుల నిర్లక్ష్యం
- ఏళ్లతరబడి ఇదే తంతు.. మరని పరిస్థితి



జనగామ, జూలై 25 ప్రభాతవార్త : జనగామ పేరుకు జిల్లా.. కానీ చినుకు పడితే మాత్రం ప్రజల్లో వణుకు మొదలవుతుంది.. పాలకుల పట్టింపులేని తనం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా జనగామ పట్టణంలోని పలు వార్డులరోడ్లు జలమయంతో నిండిపోవడంతో ప్రజలు ఇబ్బందులుకు గువుతున్నారు. ఈపరిస్థితి ఏళ్లుగడస్తున్నా ఇదేతంతు లో ఉందని పరిస్థితి మారడంలేదని, ప్రతీసారి జలమయమైన వార్డులను అధికారులు, నాయకులు పర్యటించి పరామర్శలు చేయడం తప్ప సమస్యలు తీర్చేనాయకులే కరువయ్యారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వరదనీటి కాల్వల నిర్మాణం చేపట్టడంలో పాలకులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాకేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఇక మారుమూల ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చునని జిల్లా వాసులు పేర్కొంటున్నారు. జిల్లాలో హయ్యర్‌స్థాయి అధికారులు ఉన్నా, ఒక మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఉన్నాకూడా జనగామ ప్రాంతం మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని, పాలకులు పట్టించుకోకపోవడంతోనే చిన్నపాటి వర్షానికి కాలనీల రడ్లన్నీ జలమయం అవుతున్నాయని ప్రజలు బయటక రాలేని పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రజలు వాపోతున్నారు.

-కాలనీల రోడ్లన్నీ జలమయం..:

గత నాలుగు రోజులుగా జనగామలో కురిసిన భారీ వర్షానికి స్థానిక చెరువుల మత్తడిపోస్తుండగా జిల్లాకేంద్రంలోని హన్మకొండ-హైదరాబాద్ ప్రధాన రోడ్డు, కుర్మవాడ, బాలాజీనగర్, శ్రీనగర్, జ్యోతినగర్,శ్రీవిల్లాస్ కాలనీతోపాటు పైనుంచి వస్తున్న వరద నీటితో జయశంకర్ నగర్, వీవర్స్ కాలనీ, గిర్నిగడ్డ, చిటకోడూరు రోడ్డు పూర్తిగా జలమయంగా మారిపోయింది. దీంతో ఆయా ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఇంటికి పరిమితం కావాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. ఏళ్లక్రితం చేపట్టిన డ్రైనేజీ నిర్మాణం ప్రస్తుతం పెరిగిన పట్టణ జనాభాకు ఏమాత్రం సరిపోవడం లేదని, పెరిగిన జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా అధికారులు ఆ దిశగా దృష్టిసారించడం లేదు. దీనికి తోడు నాలాల ఆక్రమణపై చర్యలు సైతం తీసుకోకపోవడమే ముంపునకు ప్రధాన కారణంగా తెలుస్తుంది. అక్రమ నిర్మాణాతో వర్షాలు కురిసిన ప్రతీసారి సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు కోరారు.

## ధ్వంసమైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలి

- ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గడ్, జూలై 25 ప్రభాతవార్త : జఫర్‌గడ్ మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షానికి ధ్వంసమైన రోడ్లను తాత్కాలిక మరమ్మతులను అధికారులు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని కూనూరు ఉప్పుగల్ గ్రామంలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కరుస్తున్న భారీ వర్షాల కారణంగా కునూరు నుంచి గర్మిళ్లపల్లి వెళ్లే ఆర్ అండ్‌బి రోడ్డు ఒక కిలోమీటర్ మేర పెద్దమొత్తంలో ధ్వంసమైన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని ధ్వంసమైన రోడ్లను సందర్శించి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేసి యుద్ధప్రాతిపదికన ధ్వంసమైన రోడ్లను తాత్కాలికంగా మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. శాశ్వత మరమ్మతులు చేయుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## బ్రిడ్జి తాత్కాలిక మరమ్మతు పనులు వేగవంతం చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 25 ప్రభాతవార్త :



బ్రిడ్జిపై రోడ్డువేసి తాత్కాలిక మరమ్మతు పనులు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని నమిలిగొండ గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం వల్ల సమ్మని కుంట, మేకల దానికుంట మల్లమ్మవారి కుంట, పోలకమ్మ చెరువులోని నీరు నిండి నమిలిగొండ పెద్దచెరువులోకి చేరి చెరువు మత్తడ పోసింది. మంగళవారం ఉదయం 6గంటలకు వరద ఉధృతి పెరిగి పెద్ద చెరువు కట్టపక్కన నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద తాత్కాలిక రోడ్డు కొట్టుకపోయింది. దీని వలన గ్రామస్తుల రాకపోలకు తీవ్ర ఇబ్బంది వాటిల్లింది. రవాణా ఇబ్బందుల దృష్ట్యా అధికారులు తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ నమిలిగొండ గ్రామం పర్యటించి బ్రిడ్జివద్ద తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామస్తులకు ఇబ్దందులు తలెత్తకుండా రోడ్డు తాత్కాలిక నిర్మాణ పనులను వేగంతం చేయాలని ఆదేశించారు. 24గంటలపాటు బ్రిడ్జి మీదుగా గ్రామంలోకి లారీలు, ట్రాక్టర్ వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో సుహాసిని, తహసీల్దార్, పూల్‌సింగ్‌చౌహాన్, పీఆర్‌ఈఈ ఆర్.చంద్రశేఖర్‌రావు, డీఈ రాజగోపాల్‌రావు, ఆర్‌ఐ అర్జున్, ఎంపీవోసుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి జేసుమణి, వీఆర్‌ఏ శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



బచ్చన్నపేట, జూలై 25 ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో 40లక్షల నిధులతో సీసీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీరోడ్లను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. ఒకప్పుడు బచ్చన్నపేట తీవ్ర కరువుప్రాంతమని బచ్చన్నపేటను సీఎం కేసీఆర్ పదేపదే గుర్తుచేస్తారని, ఈప్రాంతానికి తాగునీరు అందించి సస్యశ్యామలం చేసింది సీఎం కేసీఆర్ అన్నారు. తీవ్ర వర్షాల కారణంత రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా గుంతలమయం అయితే ప్రజాప్రతినిధులు దగ్గరుండి పూడ్చాలని వారికి ప్రభుత్వం డబ్బులు కట్టిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. అలాగే మండలకేంద్రంలో 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తన సొంత ఖర్చులతో ఉచిత లైసెన్స్‌లు ఇప్పిస్తున్నామని సంబంధించిన దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. అలాగే పోచన్నపేట గ్రామానికిచెందిన సీనియర్ నాయకులు గుర్రాల రవీందర్‌రెడ్డి సతీమణి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, కాంసాని మహేందర్‌రెడ్డి, ఐలయ్య, గూడ సిద్దారెడ్డి, మాసపేట రవీందర్‌రెడ్డి, జూకంటి కిష్టయ్య, నాయకులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## జిల్లాలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ విస్తృత తనిఖీలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలో మంగళవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ విస్తృతంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామంలో జరుగుతున్న ప్లాంటేషన్‌ను పరిశీలించారు. నర్మెట మండలం బొమ్మకూరు గ్రామం జనగామ పట్టణంలో వనాలను పరిశీలించారు. ప్రభుత్వం కేటాయించిన నిబంధనల ప్రకారం లక్ష్యాలను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బొమ్మకూరులో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేశారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం గురించి కేంద్రం సూపర్‌వైజర్‌ను సిబ్బందిని అడిగి తెలుసుకుని అందిస్తున్న గుడ్లు, సామాగ్రిని ఆయన పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రజిత, లింగాలఘణపురం, నర్మెట ఎంపీడీవోలు సురేందర్, ఖాజామోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కడియంను కలిసిన ఐఏఎస్ అకాడమి విష్ణువర్ధన్

చిల్పూర్, జూలై 25 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన ఐఏఎస్ అకాడమి అధినేత పొగాకుల విష్ణువర్దన్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల యుపీఎస్సీ ఫలితాల్లో ఆలిండియా ర్యాంకులు సాధించిన నేపథ్యంలో కడియం శ్రీహరి వారిని అభినందించారు. మున్ముందు అకాడమి ద్వారా మరిన్ని ర్యాంకులు సాధించాలని, ఎప్పుడు కడియం ఫౌండేషన్ సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సోషల్‌మీడియా ఇన్‌చార్జి శ్రీధర్‌గౌడ్, బత్తిని సాంబరాజు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

రఘునాథపల్లి, జూలై 25 ప్రభాతవార్త : ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 20వరోజుకు చేరుకుంది. సమ్మెలో భాగగా జీపీ కార్మికులు ఉరివేసుకొని ప్రదర్శన ద్వారా ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేష్, కొయ్యడ భిక్షపతి, రాపోలు రాజ్‌కుమార్, బుస్సారి తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మణిపూర్‌లో అల్లర్లను అరికట్టలేని డబుల్ ఇంజన్ సర్కార్ గద్దె దిగిపోవాలి

**-సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు బందు సాయిలు, కొరిమి రాజకుమార్**

**-భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలిపిన వామపక్షాలు**




కోల్‌బెల్ట్, జూలై 25, ప్రభాతవార్త

వామపక్షాల ఆధ్వర్యంలో సిపిఎం, సిపిఐ పార్టీ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో డబుల్ ఇంజన్ సర్కారు గద్దె దిగాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు బందు సాయిలు, కొరిమి రాజకుమార్‌లు మాట్లాడారు. గత మే నెల నుండి మణిపూర్‌లో కుకీలు, నాగాలపై తెగకు చెందిన వారు మేటీలు చేయటం వెనుక ఆర్ఎస్ఎస్ బిజెపి హస్తముందన్నారు. ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే మేటీలను ఉసిగొలిపి నాగాలు, కుక్కిల్లపై దాడులు చేపిస్తుందన్నారు. మే 3వ తేదీన ఇద్దరు మహిళలని వ్యవస్థరాలని చేసి ఊరేగించి సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారన్నారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఈఘటనలో కనిపిస్తున్నా యన్నారు. ఇంతా జరుగుతున్న మణిపూర్ ముఖ్యమంత్రి బైరన్సింగ్, దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం అన్యాయమన్నారు. భారతదేశ హోం శాఖ మంత్రి అమిత్‌షా పర్యటన చేసిన వెంటనే దాడులు ఎక్కువయ్యాయన్నారు. ఇప్పటి వరకు మణిపూర్‌లో శాంతి నెలకొల్పకపోవడం డబుల్ ఇంజన్ వైఫల్యం గుర్తొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. ఆదివాసీ తెగలకు చెందిన కుక్కిలకు 370సి ఆర్టికల్ వర్తిస్తుందని, నాగాలు, కుక్కిలో కొండ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలు గిరిజనుల భూములు, గిరిజనేతరులు కొనరాదని చట్టం చెబుతుందన్నారు. గిరిజనుల భూములను ఖాజేయడం కోసం డబుల్ ఇంజన్ సర్కారు మేటీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించి అట్టి భూములను మేటీలకు ఇప్పించాలని కుటీల ప్రయత్నాలు బిజెపి సర్కారు చేస్తుందన్నారు. తద్వారా కార్పోరేట్ శక్తులకు అత్యంత విలువైన మణిరత్నం లాంటి భూముల్ని అప్పగించడానికి కార్పోరేట్ శక్తులతో బిజెపి కుదిరించుకున్న ఒప్పంద ఫలితమే అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న దాడులు అనేకమందిపై దాడులు జరిపి వందలాది అమాయక గిరిజనులను, మహిళలను, పసిపిల్లలను చూడకుండా బిజెపి సర్కారు పొట్టన పెట్టుకుందని ఆరోపించారు. మణిపూర్‌కు యావత్ భారత ప్రజలు అండగా నిలవాలని కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు, సకల జనులు నాగా, కుక్కి ప్రజలకు అండదండలు అందించాలని వామపక్షాలు విజ్ఞప్తి చేశాయి. ఈఘటనకు కారణమైన దేశ ప్రధాని నరేంద్ర మోడీని మణిపూర్ ముఖ్యమంత్రి బైరాన్ సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పే వరకు వామపక్షాల ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేస్తామని డబుల్ ఇంజన్ సర్కారును హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్, సిపిఎం జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఏ.శ్రీకాంత్, ప్రీతి, గుర్రం దేవేందర్, సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్, శతక ప్రవీణ్, జోసఫ్, సకినాల మల్లయ్య, వి.లక్ష్మీ, శాంతి కుమార్, రమేష్, శేఖర్, రవి కుమార్, మహేందర్, నరసన్న, కోమల, రజిత, రాజేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ బాయ్స్ హాస్టల్‌ను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

**-హాస్టల్‌కు సొంత భవనాన్ని నిర్మించాలి..**

**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్**

భూపాలపల్లి రూరల్, జూలై 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్టీ బాయ్స్ హాస్టల్‌ను భారీ వర్షాల నేపథ్యంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ..జిల్లా కేంద్రంలో ఎస్టీ కళశాల హాస్టల్ అద్దె భవనాలలో ఉందని, దీంట్లో చదువుకునే పేద విద్యార్థులు ఇక్కడ వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి ఎస్టీ హాస్టల్‌కి సొంత భవనాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ కళశాలలను, హాస్టల్‌లను పర్యటించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు నేరేళ్ల జోసెఫ్, విజయ్, నవీన్, రమేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో కండ్ల కలక..కలకలం

చిట్యాల, జూలై 25, ప్రభాతవార్త

వసతి గృహాల్లో విద్యార్థులను కండ్ల కలక కలవర పెడుతుంది. దీంతో విద్యార్థులు ఇంటి దారి పడుతున్నారు. కండ్ల కలకపై విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వర్షకాలంలో అనేక రకాల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రిన్సిపాల్స్ విద్యార్థులను ఇంటికి సాగనంపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వారికి సరైన వైద్యం అందక విద్యార్థులు మరింత అనారోగ్యం పాలయ్యే పరిస్థితులు నెలకొంటాయని చెబుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరుచున్నారు. వ్యాధుల భారినపడ్డ విద్యార్థులను ఇండ్లకు పంపడం వల్ల వ్యాధులు మరింత ముదిరే అవకాశాలు ఉంటాయని, స్థానికంగా ఉండే ఆసుపత్రులకు విద్యార్థులను తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని కోరుచున్నారు.

## మంత్రి సత్యవతి రాథోడ్‌ని కలిసిన ఎస్‌పి కరుణాకర్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పిగా నూతనంగా నియామకమైన పుల్లా కరుణాకర్ మంగళవారం హైదరా బాద్ బంజారాహి ల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో గల మంత్రి కార్యాలయంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మంత్రికి ఎస్‌పి పుల్లా కరుణాకర్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు.

## భూములు పంచే వరకు పోరాటం ఆగదు

భూపాలపల్లి రూరల్, జూలై 25, ప్రభాతవార్త

పేద ప్రజలకు భూములు పంచే వరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేటికే 6 ఇంక్లయిన్ సమీపంలోని సర్వే నెంబర్ 280లోని ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసె వాసుల పోరాటంకు తమ మద్దతు ఉంటుందని, వారికి జీవో నెంబర్ 58 ప్రకారం పట్టాలు ఇచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క పేదవాడికి డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు.

అసెంబ్లీలో జీవో నెంబర్ 58 ప్రకారం పేదలకు భూములను ఇచ్చి ఐదు లక్షల రూపాయలను ఇంటి నిర్మాణం కోసం అందజేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయటం లేదని విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు ప్రాంతాల్లో సీపీఐ ఆధ్వర్యంలో పేదల కోసం భూ పోరాటాలు చేపట్టామని, వారందరికి పట్టాలు ఇచ్చే వరకు ఉద్యమంను కొనసాగిస్తామని రాజ్‌కుమార్ వెల్లడించారు. నాయకులు కొరిమి సుగుణ, క్యాతరాజు సతీష్, కుడుదుల వెంకటేష్, మాతంగి రాంచందర్ పాల్గొన్నారు.

## మూడవ సారి ఫిట్ సెక్రటరిగా తిరుపతి

కోల్‌బెల్ట్, జూలై 25, ప్రభాతవార్త

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఫిట్ సెక్రటరిగా దోర్నాల తిరుపతి మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గని ఆవరణలో భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్, కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరి కొరిమి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఫిట్ కమిటి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు చేసి, గని సమస్యలపై రానున్న రోజులలో చేపట్టనున్న కార్యాచరణ రూపొందించారు.అనంతరం ఫిట్ కార్యదర్శిగా దోర్నాల తిరుపతిని ఎన్నుకోగా హ్యాట్రిక్ సాధించాడు. గత కొన్నేళ్లుగా ఏఐటియుసిలో క్రియాశీలకంగా పనిచేయటంతో పాటు గని కార్మికుల సమస్యల పట్ల తక్షణమే స్పందించి పరిష్కరించటంలో దోర్నాల తిరుపతి ముందున్నాడు. కాగా ఇప్పటి వరకు రెండు సార్లు ఫిట్ కార్యదర్శిగా కొనసాగుతుండగా మరో మారు ఎన్నిక కావటం పట్ల గనికి చెందిన నాయకులు, కార్యకర్తలు హర్షం ప్రకటించారు.

## మైనారిటీ కళశాలలో టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాల, కళశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి బి.సునీత మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థుల యొక్క దరఖాస్తులు నేటి నుండి రేపటి వరకు మైనారిటీ గురుకుల కళశాల కార్యమార్క్స్, భూపాలపల్లిలో బయోడేటాతో పాటు విద్యార్హత నకలు కాఫీలను ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు సమర్పించాలని తెలిపారు. భూపాలపల్లి పాఠశాల(బాలురు)లో పిజిటి-ఉర్దూ, జనరల్-1 పోస్టు, అర్హత యంఏ ఉర్దూ(బిఈడి), 3సంవత్సరాల టీచింగ్ అనుభవం, భూపాలపల్లి కళశాల(బాలురు)లో పిజిటి-కెమిస్ట్రీ, జనరల్-1 పోస్టు, అర్హత యంఎస్‌సీ కెమిస్ట్రీ,(బిఈడి), మూడు సంవత్సరాల టీచింగ్ అనుభవం కలిగి ఉండాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని వారు తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కార్యదర్శి నరేందర్

చిట్యాల, జూలై 25, ప్రభాతవార్త

మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రాము అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చేనేత రాష్ట్ర కార్యదర్శి కటుకూరి నరేందర్, ఎంపిటీసీ కట్కూరి పద్మ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. రాము మృతి పద్మశాలి సంఘానికి తీరని లోటని అన్నారు. వారివెంట సర్పంచ్ చింతల శ్వేత-సుమన్, నాయకులు కొక్కుల రాములు, చింతల తిరుపతి, రాజు, సదానందం, సామల ధనంజయ, చింతకింది శ్రీనివాస్ ఉన్నారు.



# ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజల ఇక్కట్లు

**- మున్సిపాలిటి రోడ్లన్ని జలమయం**
**- సరైన డ్రైనేజీ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమంటున్న ప్రజలు**

*మహబూబాబాద్, జూలై25, ప్రభాతవార్త*



గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేని వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటి రోడ్లన్ని వర్షాలతో జలమయం అయ్యాయి. వర్షాపు నీరు వెళ్లడానికి సరైన డ్రైనేజీ లేకపోవడంతో రోడ్లన్ని ఎటు చూసినా చెరువులాగా కనిపిస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాలినడకన నడిచేవారు రోడ్లపై నీరు నిల్వ ఉండడంతో ఎక్కడ ఎ గుంత ఉందో తెలియని పరిస్థితి ఉందని భయాందోళనలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ రోడ్లపైకి వస్తున్నారు. వాహనదారులు కూడా ఎప్పుడు ఏ గుంతలో పడుతామో అయే భయంతో వాహానాలను నడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పలు కాలనీల్లో నీరు ఇళ్లలోకి చేరడం ద్వారా ఆ నీటిలో పాములు, కప్పలు తదితర క్రిమికీటకాలు ఇంట్లోకి చేరుతున్నాయని భయాందోళనలో బ్రతుకాల్సి వస్తుందని సరైన డ్రైనేజీ లేకపోవడం వల్లనే దుస్థితి ఏర్పడిందని వారు అంటున్నారు. మున్సిపాలిటి వ్యవస్థ ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లనే తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని అంటున్నారు. నీరు నిల్వడం వలన పునాదులు దెబ్బతిని ఇండ్లు కులిపోయే ప్రమాధం ఉందని వారు ఆరోపిస్తున్నారు. నీటి నిల్వలో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయని తద్వారా రోగాల బారిన పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి నిల్వ వలన బోర్లకు, బావులకు నీరు ఇంకి అందులో కలువడంతో నీళ్లన్ని బురదమయంగా మారుతున్నాయని అట్టి నీరు త్రాగడం వలన వ్యాదులకు గురవుతున్నామన్నారు. కాలువ పక్కన బ్లీచింగ్ ఫౌడర్ వేసిన దాఖలాలే లేవని వారు తెలిపారు. శానిటైజింగ్ ఇన్‌స్పెక్టర్‌లు మెయిన్‌రోడ్లను మాత్రమే పరిశుభ్రంగా ఉండేలా చూస్తూ చిన్నచిన్న గల్లీలు, కాలనీల్లో ఏమాత్రం పట్టించుకోవట్లేదని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు. ప్రతియేటా బ్లీచింగ్ ఫౌడర్, దోమల నివారణకై రాష్ట్ర ప్రభుత్వం నిధులు పంపిస్తుంటే అట్టి నిదులను దారిమళ్లిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతియేటా వర్షాకాలం వస్తే ఇదే దుస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## అధికార యంత్రాంగం అందుబాటులో ఉండాలి

*మహబూబాబాద్, జూలై25, ప్రభాతవార్త*

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నందున ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం కలుగకుండా జిల్లా అధికార యంత్రాంగం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. మంగళవారం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు తీసుకునే ముందస్తు చర్యలపై ఎస్పి శరత్‌చంద్రపవార్‌తో కలసి కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రోడ్డుపై వరద ప్రవాహాన్ని అంచనావేస్తూ సిబ్బందిని నియమించాలని బారికేడ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకువాహనాలను సిద్ధంగా ఉంచుకోవాల న్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వరద ప్రవాహం హెచ్చుతగ్గులు గుర్తించేలా బెంచ్‌మార్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ కూలీలు ఎట్టిపరిస్థితుల్లో వ్యవసాయ పనులకు వెళ్లనీయరాదని, నాట్లు నిలుపుదల చేయించాలని, పశువులను మేతకు తీసుకవెళ్లనీయరాదన్నారు. గ్రామాలలో గర్భిణి స్త్రీలను గుర్తించి 6నెలలు నిండిన వారిని ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా



గ్రామాలలో అధికారులు చర్యలు తీసుకుంటూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని తొలగింపజేస్తూ అంటువ్యాదులు ప్రబలకుండా పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ డేవిడ్, వైద్యశాఖ అధికారి హరీష్‌రాజ్, జిల్లా రెవెన్యూ, పంచాయతీ అధికారులు, కమీషనర్‌లు పాల్గొన్నారు.

## దేశెట్టి మృతి తీరని లోటు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై25, ప్రభాతవార్త*

న్యూడెమోక్రసి సీనియర్ నాయకులు దేశెట్టి రాంచంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటని తెలంగాణ సామాజిక చైతన్యవేధిక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. మంగళవారం రెడ్యాలలో దేశెట్టి రాంచంద్రయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక మంచి స్నేహితున్ని కోల్పోయనని బావోద్వేగంతో చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాను ముందుండి పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరం అన్నారు. నిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడేవాడని, నిస్వార్థపరుడని తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ముక్కుసూటి వ్యక్తి అని ప్రజల కోసం జైలు జీవితాన్ని కూడా గడిపాడని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు భీమానాయక్, జిల్లా నాయకులు బానోత్ విష్ణు, మంగిలాల్, చందులాల్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పీరీల పండుగ

*కురవి, జూలై25, ప్రభాతవార్త*

మండలంలోని బంచరాయితండాలో ఘనంగా పీరీల పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా గ్రామస్థులు, భక్తులు మాట్లాడుతూ.. శుత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మొహరం పండుగను జరుపుకుంటారన్నారు. తొమ్మిదిరోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలో ప్రతిరోజు ఊదుపొగలు, దప్పుమొతలతో, చర్ల కోలలతో దూలో దూలా అంటూ పీరీలను ఊరేగింపు చేస్తారన్నారు. ముఖ్యంగా లాల్‌సాహెబ్, రణహుస్సెన్ పీరలను అమితంగా ఆరాధిస్తారన్నారు. చావుడి నుండి పీరీలను బయటకు తీసేటప్పుడు లాల్‌సాహెబ్‌ను కొబ్బరికాయతోటి, రణహుస్సెన్‌ను మేకపోతులు, గొర్రెపోతులను బలిచ్చి బయటకు తీసుకరావడం జరుగుతుందన్నారు. అనంతరం చౌడి ముందు ఉన్న అగ్నిగుండంలో పీరీలను ఎత్తుకొని దప్పుల మొత నడుమ గుండంలోకి ప్రవేశించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవ, బాలు, కాపు, శేఖర్, శ్రీకాంత్, అశోక్, ఠాగుర్, ఉదయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు తిరిగి స్థానికతను కల్పించాలి

*గార్ల, జులై25 ప్రభాతవార్త:*

జీఓ నం.317 ద్వారా కోల్పోయిన స్థానికతను తిరిగి యదావిధిగా స్థానికతను కల్పించాలని పిఆర్‌టియు మండల అద్యక్షులు చింతనిప్పు రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. సంఘం రాష్ట్రశాఖ ఆద్వర్యంలో ఈనెల29న హైదరాబాద్‌లోని ఇంధిరాపార్కులో జరపతల పెట్టిన నిరసన దీక్షకు మంగళవారం మండల కేంద్రంలో సంఘం బాధ్యులు, ఉపాద్యాయులతో కలిసి సంఘీభావం తెలుపుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు జీఓనం.317లో స్థానికతను కోల్పోయి ఉద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం సమాలోచనలు చేసి స్థానికతను కోల్పోయిన ఉద్యోగులను తిరిగి స్థానిక జిల్లాకు బదిలీ అయ్యేవిధంగా చర్యలు చేపట్టి ఉద్యోగులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి బాణోత్ సోమానినాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు ఆర్. వెంకట్రావ్, శ్రీనివాసరావు, పిఆర్టియు మహబూబాబాద్ జిల్లా ఉపాద్యక్షులు సురేందర్‌రెడ్డి, ఉపాద్యాయులు మంజుల, సుబ్బారావు, మురళి, తదితరులున్నారు.

## సంఘం బలోపేతానికి సమష్టిగా కృషిచేయాలి

*గార్ల, జులై25 ప్రభాతవార్త:*

నిరంతరం ఉపాద్యాయుల సమస్యల పరిష్కారమే ద్యేయంగా కృషిచేస్తున్న పిఆర్‌టియు సంఘం మరింత బలోపేతానికి సమిష్టి కృషి



ఎంతో అవసరమని పిఆర్‌టియు మండల అద్యక్షులు చింతనిప్పు రమేష్ కోరారు. మంగళవారం సంఘం ఆద్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించి నమోదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు జీఓనం.317లో ఉద్యోగులకు జరిగిన అన్యాయంపై రాష్ట్రశ్రాఖ ఆద్వర్యంలో కృషి జరుగుతుందని, దానిలో భాగంగానే ఈనెల29న హైదరాబాద్‌లోని ఇంధిరా పార్కులో రాష్ట్రశాఖ ఆద్వర్యంలో నిరసన దీక్ష చేపట్టనున్నారని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరిత గతిన పూర్తిచేసి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు విధిగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా బాధ్యుఉ సురేందర్‌రెడ్డి, ఉపాద్యాయులు, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి




*మహబూబాబాద్, జూలై25, ప్రభాతవార్త*

నేటి యువత చిన్నచిన్న సమస్యలకు నిరుత్సాహపడకుండా అన్ని రంగాల్లో ముందుండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం నెహ్రు యువకేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో టిఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి యువ ఉత్సవ్-2023 కార్యక్రమాన్ని సహాయ కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత ఓటమికి భయపడి వెనుకడుగు వెయొద్దని ధైర్యంతో ముందుకు సాగి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలన్నారు. యువతరంలోని కళా నైపుణ్యాలను బయటకు తీయుటకు నెహ్రు యువకేంద్రం యువ ఉత్సవ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను యువతీ యువకులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం సాంస్కృతిక విభాగం, వకృత్వము, పెయింటింగ్, పద్యరచన, మొబైల్ ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన అధికారి సిహెచ్ అన్వేశ్, డాక్టర్ ఈసం నారాయణ, శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, చంద్రమోహన్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్య మృతి బాధాకరం

*మహబూబాబాద్ రూరల్, జూలై25, ప్రభాతవార్త*



న్యూడెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకులు దేశెట్టి రాంచంద్రయ్య మృతి అత్యంత బాధాకరం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న దేశెట్టి రాంచంద్రయ్య మంగళవా రం మరణించిన విషయం తెలిసిన వెంటనే ఆయన స్వగ్రామం రెడ్యాలకు వెళ్లి మృతదేహానికి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాంచంద్రయ్య అందరితో కలసిమెలసి ఉండేవాడని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడేవాడని ఆయన మృతి పేద ప్రజలకు తీరని లోటన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, దౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, జన్ను మహేందర్, శరత్, భారాస నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

*కురవి, జూలై25, ప్రభాతవార్త*



వ ం వి ా ళ ల ం పొదువునంఘాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మండల జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో గాయత్రి మండల సమాఖ్య 15వ వార్షికోత్సవాన్ని మండల అధ్యక్షురాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-23సంవత్సరం ఆర్థిక లావాదేవిలను, సాదించిన ప్రగతిని చదివి వినిపించారు. అనంతరం 2023-24ఆర్థిక సంవత్సరానికి లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా మార్చి 8న నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మండలంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఎపిఎం కిరణ్‌కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం శ్రీనివాస్, స్త్రీనిధి ఆర్.ఎం సత్యనారాయణ, మధుసూదన్, రామారావు, ఇందిరా, సతీష్, ఉష, వసుమతి, మంజుల, సులోచన, దేవేందర్, శోభ, జననీదేవి, సుష్మా తదితరులు పాల్గొన్నారు.

# తపాలా పొదుపు పథకాల పరిమితి పెంపు

భూపాలపల్లి రూరల్, జూలై 25, ప్రభాతవార్త

తపాల శాఖ వినియోగదారులకు ప్రయోజనం చేకూరేలా పలు మార్పులతో పాటు కొత్త పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ భూక్య విజయ్ పేర్కొన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్ను ప్రవేశపెట్టగా తపాల శాఖ విస్తరణకు తగు కేటాయింపులు చేయటం జరిగిందని అన్నారు. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం గరిష్ఠ డిపాజిట్ పరిమితిని ప్రస్తుతం ఉన్న 15 లక్షల నుండి 30 లక్షల వరకు పెంచటం జరిగిందని, ఈ స్కీంలో వడ్డీ రేటు 8 శాతం, నెలవారి ఆదాయ పథకం గరిష్ఠ డిపాజిట్ పరిమితిని ప్రస్తుతం ఉన్న 4.5 లక్షల నుండి వ్యక్తిగత ఖాతాలకు 9 లక్షలకు, ఉమ్మడి ఖాతాలకు 9 లక్షల నుండి 15 లక్షలకు పెంచటం జరిగిందన్నారు. ఈ స్కీంలో వడ్డీ రేటు 6.7 మహిళలు మరియు బాలికల కోసం కొత్త పొదుపు పథకం బాలికలు, బాలికల కోసం మహిళా సమ్మాన్ బచత్ పత్ర పొదుపు పథకంను ప్రవేశపెట్టడం జరిగిందని వెల్లడించారు. ఇది మార్చి 2025 వరకు అందుబాటులో ఉంటుందని, ఇందులో గరిష్టంగారెండు సంవత్సరాల కాలపరిమితితో గరిష్టంగా 2 లక్షల వరకు పొదుపు చేసుకోవచ్చు. పాక్షికంగా ఉపసంహరణ అవకాశం ఉండగా ఇందుకు వడ్డీ రేటు 7.5గా ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి స్వనిధి ఆయుష్మాన్ భారత్, పీఎం ఎస్వైఎం, పిఎంఎల్విఎం మొదలైన వాటికి సమర్థవంతమైన డెలివరీని ప్రోత్సహించడానికి



కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటు చేయటంతో పాటు ప్రతి మారుమూల గ్రామాల ప్రజలందరికి బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక సేవలను అందించటం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు తపాల సేవలు మరింత విస్తృతం చేయటానికి నూతనంగా తపాల కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రవేశపెట్టిందని తెలిపారు. అదే విధంగా ప్రమాద భీమా సౌకర్యంను కల్పించటం జరిగిందని, ఏడాదికి రూ. 399తో రూ. 10 లక్షల ప్రమాద భీమా సౌకర్యంను కల్పించటం జరిగిందని వెల్లడించారు. 18 నుండి 65 ఏళ్ల వయస్సు వరకు ఈ భీమా పాలసీ తీసుకోవచ్చని, పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించినా, శాశ్వత వైకల్యం ఏర్పడినా, అవయం కోల్పోయినా, పక్షవాతం వచ్చినా రూ. 10 లక్షలు చెల్లించటం జరుగుతుందన్నారు. భూపాలపల్లి సబ్ పోస్టాఫీస్లో ఆధార్ కేంద్రాన్ని ఇటీవల ప్రారంభించటం జరిగిందని, 5 నుండి 15 సంవత్సరాలు దాటిన పిల్లలు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ ఉచితంగా చేయటం జరుగుతుందని, ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే వారి కోసం గ్రామీణ తపాల జీవిత భీమా సదూపాయం కల్పించి తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం పొందే విధంగా పాలసీ ఇవ్వటం జరుగుతుందని, అదే విధంగా ఉద్యోగుల కోసం పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ పథకం ద్వారా సేవలను అందిస్తున్నామని అన్నారు. తపాల శాఖలో మెరుగైన, త్వరితగతిన సేవలు అందించటానికి కొత్తగా పార్శిల్ బుకింగ్ సెంటర్లు, స్పీడ్ పోస్ట్ హబ్లు, రోడ్ ట్రాన్స్పోర్ట్ నెట్వర్క్, ఇంటర్నేషనల్ బిజినెస్ సెంటర్లు, పోస్టల్ ఈ కామర్స్ బుకింగ్ పెంచటానికి డాక్ నిర్యాత్ కేంద్ర సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ భూక్య విజయ్ తెలిపారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**-ఐటిసి ఎంఎస్కే వాష్**

**ఆధ్వర్యంలో నూతన ప్రహరీ గోడ**

**ప్రారంభోత్సవ కార్యక్రమం**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

ఐటిసి ఎమ్మెస్ కే వాష్ ఐ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలకు మౌలిక వసతుల సదుపాయంలో భాగంగా భద్రాచలం మండలం సుభాష్ నగర్ కాలనీలో నూతన ప్రహరీ గోడ, నూతన వాష్ స్టేషన్ నిర్మాణం చేయడం జరిగింది. నూతన ప్రహరీ గోడ నిర్మాణానికి 80 శాతం ఐటిసి ఎమ్మెస్కే వాష్ ప్రోగ్రాం వారు, కాంట్రిబ్యూషన్ 20 శాతం, వాష్ స్టేషన్ 80 శాతం ఎమ్మెస్కే వాష్ ప్రోగ్రాంవారు 20 శాతం ఎస్ఎంసి వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం ఉషారాణి



మాట్లాడుతూ.. ఈ పాఠశాలకు స్థలదాత సరళకి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల మౌలిక వసతుల సదుపాయంలో భాగంగా ఐటిసి ఎంఎస్కే వాష్ ప్రోగ్రాం వారు పాఠశాలలో పిల్లలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నూతన ప్రహరీ గోడ వాష్ స్టేషన్ నిర్మించినందుకు అదేవిధంగా 2019-2020 సంవత్సరంలో పాఠశాల తరగతి గది నిర్మాణం, టాయిలెట్లు నిర్మించారని తెలియజేశారు. మా పాఠశాలలో విద్యార్థులకు ఐటిసి వారు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నారని అని తెలియజేశారు. మా పాఠశాలలో విద్యార్థులకు ఇంతటి మంచి సదుపాయాలు కల్పిస్తున్నందుకు ఐటిసి ఎమ్మెస్కే వాష్ ప్రోగ్రాం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ప్రాజెక్ట్ మేనేజర్ జయప్రకాష్, ఎంఈఓ మాట్లాడుతూ.. ఐటిసి ఎమ్మెస్కే వాష్ ప్రోగ్రాం వారు భద్రాచలం దుమ్ముగూడెం బూర్గంపహాడ్ మండలాలలో ప్రభుత్వ పాఠశాలలో అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని, అదేవిధంగా ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని, పేద విద్యార్థులకు అండగా నిలబడుతున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థలదాత పోతుల సరళ, మండల విద్యాశాఖ అధికారిని సున్నం సమ్మయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎమ్మెస్కే ప్రాజెక్ట్ మేనేజర్ జయప్రకాష్, ప్రాజెక్టు ఆఫీసర్ సుచిత్ర, వాష్ ప్రోగ్రాం ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయరాజ్, ఐటిసి ఇంజనీర్ సుబ్బయ్య, జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాసరావు, బెక్కంటి శ్రీనివాసరావు, ధనలక్ష్మి, సువర్ణదీప, ఉమాదేవి, ప్రసన్న, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవోపేతంగా సుదర్శన హోమం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:

భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం చిత్తనక్షత్రం సందర్భంగా స్వామివారికి అత్యంత వైభోవపేతంగా సుదర్శన హోమం నిర్వహించారు. ప్రతినెల చిత్తనక్షత్రం సందర్భంగా స్వామివారికి సుదర్శన హోమం ఆనవాయితీ. అంతేకాకుండా మంగళవారం స్వామివారికి తిరునక్షత్రం రావడం విశేషం. ఈ సందర్భంగా సుదర్శన హోమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి రమాదేవి పాల్గొనడం జరిగింది.



## భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లిజాతర

**-అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో గల శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర (పండుగ)ను మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు మంగళస్నానాలు ఆచరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను తలపై ఉంచుకుని ఊరేగింపుగా గ్రామంలోని గడప గడపకు వెళ్లారు. తమ గడప వద్దకు వచ్చిన అమ్మవార్లకు భక్తులు ప్రసాదాలు సమర్పించుకున్నారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, నృత్యాల నడుమ గ్రామం నుండి ఊరేగింపుగా భక్తజనసందోహంతో వెళ్ళి గ్రామశివారులో ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి చెట్టు వద్ద అఖండ దీపాన్ని ఉంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యుడు గుడ్ల శ్రీనివాసరెడ్డి, గుడ్ల తాతారావు, దల్లి హరిబాబు, రాజు, డిఁగి రాంబాబు, అప్పన్న, మద్ది రాము, పలువురు గ్రామపెద్దలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## వర్షాల వలన నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలి

భూపాలపల్లి రూరల్, జూలై 25, ప్రభాతవార్త



తీవ్ర వర్షాల కారణంగా ఇల్లు కూలి, పంటలు జాలు వారి నష్టపోయి నిరాశ్రయులైన వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్కుమార్ డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని, అనేక ఇండ్లు కూలి పోయి నష్టం జరిగిందని, పంట సైతం నష్టం జరిగినందున పంట అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలన్నారు. గతంలో కూడా వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగంను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. తుఫాన్ వలన ప్రాణ నష్టం జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన బేజాడి బీరప్ప

బచ్చన్నపేట, జూలై 25 ప్రభాతవార్త :



కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పదవీబాధ్యతలు చేపట్టిన కిషన్‌రెడ్డిని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసినట్లు జనగామ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప తెలిపారు.

## కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్, జూలై 25, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నీటి సమస్య ఉందని తెలుపగానే వెంటనే సింగరేణి జీఎంతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందికి తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని, కూరగాయాలను పరిశీలించారు. వారివెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి-సిద్దు, వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్ దార పూలమ్మ, ఆకుదారి మమత, కో-ఆప్షన్ మెంబర్ దొంగల యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# భీమునిపాదం ఉగ్రరూపం

### సందర్శకులకు నో ఎంట్రీ

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని సీతానాగారం శివారు కొమ్మలవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీముని పాదం జలపాతం ఉధృతంగా దుముకుతోంది. వారం రోజుల క్రితం వరకు సాధారణ స్థితిలో ఉన్న జలపాతం వర్షాలతో మంగళవారం నుండి ఒక్క సారిగా ఉగ్రరూపం ప్రదర్శిస్తోంది. దీంతో సందర శకులను జలపాతం ప్రాంతానికి వెళ్లకుండా అటవీ అధికారులు కట్టడి చేసారు. ఈమేరకు మంగళవారం ఉదయం జలపాతం రోడ్డుకు ఉన్న గేట్లను మూసి వేసి నో ఎంట్రీ బోర్డులు ఏర్పాటు చేసారు. జాతీయ రహదారిపై భూపతిపేట వద్ద కూడా జలపాతం వద్దకు వేళ్లడాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేసారు. జలపాతానికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలకు పెద్ద మొత్తంలో వరదనీరు చేరుకోవడంతో జలపాతం ఉధృతి పెరిగింది. దాదాపు 50 అడుగుల



ఎత్తునుండి దునికి పడుతున్న జలపాతం సవ్వడి అటవీ ప్రాంతాన్ని మారుమోగిస్తున్నది. జలపాతం ఉధృతి తగ్గే వరకు సందర్శకులు ఎవరు కూడా ఈ ప్రాంతానికి రావద్దని అటవీ, పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు.

## బ్యాలెట్ ద్వారా విద్యార్థి లీడర్ల ఎన్నిక

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త



మండలంలోని మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న మహాత్మా జో యతిబా పూలే బిసి బాలికల గురుకుల విద్యాలయంలో విద్యార్థి లీడర్ల ఎన్నికను ప్రజాస్వామ్య పద్దతిలో బ్యాలట్ ద్వారా నిర్వహించారు. ఈ విధానం విద్యార్థులకు కొత్త అనుభవాన్ని అందించింది. గురుకులానికి సంబంధించి స్కూల్ లీడర్, డిప్యూటీ స్కూల్ లీడర్ (ఎస్‌పిఎల్, డిఎస్‌పిఎల్), స్పోర్ట్స్ లీడర్ల ఎంపిక కొరకు బ్యాలట్ విధానాన్ని ఉపయోగించి ఎన్నిక చేసారు. ఈ పదవులకు పోటీ పడ్డ విద్యారు ధులు సాధారణ ఎన్నికల మాదిరిగానే నామినేషన్ల సమర్పించగా గురుకుల ప్రాంగణంలో బ్యాలట్ బాక్స్‌లు ఏర్పాటు చేసి ఎన్నిక నిర్వహించారు. గురుకులంకు విద్యార్థినులందరు తమ ఓటు హక్కు వినియోగించుకోగా ఓట్ల లెక్కింపు ద్వారా ఎస్‌పిఎల్ లీడరుగా దివ్య, డిఎస్‌పిఎల్ లీడర్‌గా సునయశ్రీ, స్పోర్ట్స్ లీడర్లుగా హారిక, ఐశ్వర్యలు ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంచడానికి, సాధారణ ఎన్నికల పట్ల అవగాహన కలిగించడానికి బ్యాలట్ ద్వారా ఎన్నికల ప్రక్రియ నిర్వహించినట్లు శ్వేత తెలిపారు. ఈ ఎన్నికలకు పలువురు సిబ్బంది సహకరించినట్లు తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




గంగారం, జూలై 25, ప్రభాతవార్త

భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి ప్రవహిస్తున్న వాగుల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని ఎంపిడిఓ పులి వెంకటేశ్వర్లు, ఎంపిఓ పద్మావతిలు కోరారు. మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్టుపై నుండి వరదనీరు పొంగి ప్రవహిస్తుండడంతో ఎంపిడిఓ, ఎంపిఓలు ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. గ్రామ సర్పంచ్ గొగ్గెల సుగుణలక్ష్మయ్య సహకారంతో ఆ మార్గంలో రాకపోకలు జరగకుండా సూచిక బోర్డులను ఏర్పాటు చేసి రహదారిని మూసివేసారు. అధికారుల వెంట పంచాయతి కార్యదర్శి ఇతిస్వర్ పాల్గొన్నారు.

## వాగుల వద్ద హెచ్చరికల బోర్డులు

కేసముద్రం, జూలై 25, ప్రభాతవార్త

మండలంలోని పలు చోట్ల వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో ప్రజలు ఎవరు కూడా అటువైపు వెళ్లవద్దని హెచ్చరిస్తూ వాగుల వద్ద బోర్డులు ఏర్పాటు చేసినట్లు కేసముద్రం తహసిల్దార్ పులి సాంబశివుడు తెలిపారు. మరో మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురియనున్నట్లు వాతావరణ శాఖ సూచిస్తున్న క్రమంలో ప్రజలెవరు కూడా ఇళ్లల్లోనుండి బయటకు రావద్దని కోరారు. వాగులు, చెరువుల పరిస్థితిని ఆయా గ్రామాల అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కేసముద్రం-గూడూరు మండలాల సరిహద్దు ప్రాంతంలోని వట్టెవాగు, మద్దెల వాగు ప్రవాహ పరిస్థితిని ఎంపిడిఓ రవీంద్రరావుతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. కాట్రపల్లి-అర్పనపల్లి గ్రామాల మధ్య మద్దెలవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిపివేసినట్లు తహసిల్దార్ తెలిపారు. ప్రజలు శిథిల దశలో ఉన్న ఇళ్లలో ఉండవద్దని, వర్షాల వల్ల ఎవరికైనా ఇబ్బందులు తలెత్తితే తమ కార్యాలయానికి సమాచారం అందివ్వాలని (7995074780) తహసిల్దార్ కోరారు.

## మణిపూర్ ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



కేసముద్రం, జూలై 25, ప్రభాతవార్త

మణిపూర్‌లో చోటు చేసుకున్న సంఘటనను నిరసిస్తూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కేసముద్రం మండల కేంద్రంలో విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు కేసముద్రం విలేజి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు కొవ్వొత్తులు వెలిగించి గ్రామంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. యావత్ భారతదేశం తలదించుకునే విధంగా మణిపూర్ ఘటన చోటు చేసుకుందన్నారు. ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ నాయకుడు పట్ల చందు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో సముద్రాల సైమన్, ఎండి నసీర్, అఖిల్ పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన పాకలు

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త



భారీ వర్షాల కారణంగా మండలంలోని గాజులగట్టు శివారు ఆవాస ప్రాంతాల్లో పలువురి పెంకుటిళ్లు (పాకలు) నేల మట్టమయ్యాయి. గ్రామ శివారులోని ఇప్పలతండాకు చెందిన బోడ శాంతి నివాసముంటున్న పెంకు పాక కూలిపోగా, పాటిమీదిగూడెంలో సంగెపు నర్సమ్మ, పెనక వీరస్వామిలకు చెందిన ఇళ్లు కూడా పాక్షికంగా కూలిపోయినట్లు సర్పంచ్ పడిగె వసంతరమేష్ తెలిపారు. కూలిన పాకలను పరిశీలించి గ్రామస్తులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరినట్లు తెలిపారు.

## 16 టన్నుల నల్లబెల్లం వాగార్పణం

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త

వాగులు పొంగితే అందరిది ఒక ఆనందమైతే ఎక్సైజ్ అధికారులది మరో ఆర్భాటం. ఇదే అదనుగా తమ వద్ద నెలల తరబడిగా నిల్వ ఉన్న నల్ల బెల్లం, పటికను వాగుల్లో పడవేసి తమ భారం దించుకోవడం వారి పని. ఇందులో భాగంగా సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గూడూరు సమీపంలోని పాకాల వాగు మంగళవారం ఉదయం నుండి వంతెనపై నుండి ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో స్థానిక ఎక్సైజ్ అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. స్థానిక ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో సిబ్బంది నల్లబెల్లం, పటికను వాగులో పడేసారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో నిల్వ ఉన్న 30 కేసులకు సంబంధించిన 16 టన్నుల నల్లబెల్లం, ఐదున్నర క్వింటాళ్ల పటికను పాకాల వాగుకు తరలించి అందులో పడేసినట్లు సిఐ భిక్షపతి తెలిపారు.






## కెసిఆర్ ఫ్లెక్సీకి విఆర్ఎల పాలాభిషేకం



గూడూరు, జూలై 25, ప్రభాతవార్త

విఆర్‌ఎలకు పేస్కేల్ వర్తింపజేస్తూ జిఓ విడుదల చేసిన నేపథ్యంలో సిఎంకు కృతజ్ఞతాపూర్వకంగా మండలానికి చెందిన విఆర్‌ఎలు మంగళవారం ఆయన చిత్రపటంతో ఉన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసారు. ఈమేరకు గూడూరు తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్భంగా విఆర్‌ఎల జెఎసి జిల్లా కోకన్వీనర్ దారావత్ జుంకీలాల్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సిఎం కెసిఆర్ విఆర్‌ఎల సర్వీసులను క్రమబద్ధీకరిస్తూ జిఓ 81 విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. సిఎం కెసిఆర్‌కు విఆర్‌ఎల కుటుంబాలు రుణపడి ఉంటాయన్నారు. కెసిఆర్‌తో పాటు తమకు సహకరించిన మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ల చిత్రపటాలకు కూడా పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార య్రక్రమంలో జెఎసి ప్రతినిధులు పడిగె శ్రీను, దారావత్ రవి, అల్లాడి శ్రీను, లక్ష్మయ్య, స్నేహలత, వంశి, నాగరాజు, విష్ణు, నరేష్, గోవిందు పాల్గొన్నారు.

## గురుకులాల్లో అదనపు సీట్లు కేటాయించాలి

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాల్లో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను బట్టి అదనపు సీట్లు కేటాయించాలని ఎస్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం తెలంగాణ గురుకులాల సంస్థ కార యదర్శి నవీన్ నికోలస్‌కు వినతిపత్రం అందజేసారు. అనంతరం రామన్ననాయక్ మాట్లాడుతూ నూతనంగా భాధ్యతలు చేపట్టిన నవీన్ నికోలస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడంతో పాటు గురుకులాల్లో సీట్ల సంఖ్య పెంపు గురించి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌళిక వసతులు కలి ్పస్తున్న ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు రుణపడి ఉంటారన్నారు. అదనపు సీట్ల విశయంలో కూడా ప్రభుత్వం ఆలోచించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. కార యదర్శిని కలిసిన వారిలో తన వెంట ఆర్‌టిఐ మండల కార్యదర్శి భూక్య మంగీలాల్ ఉన్నట్లు తెలిపారు.

## ఉప్పొంగిన గూడూరు పాకాల వాగు

గూడూరు, జూలై 25, ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాటు సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గూడూరు సమీపంలోని పాకాలవాగు మంగళవారం ఉదయం ఉప్పొంగి వంతెనపై నుండి ప్రవహించింది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షం కురియడంతో పాటు వాగు వెంట ఉన్న పలు చెరువులు, కుంటలు అలుగులు పోయడంతో వాగు ప్రవాహ ఉధృతి పెరిగింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పోలీసులు ఈ మార్గాన్ని మూసి వేసారు. వాగుకు రెండు వైపుల బారికేడ్లు పెట్టించి పోలీస్ సిబ్బందిని కాపలాగా ఉంచారు. దీంతో గూడూరు నుండి కేసముద్రం, నెక్కొండ పట్టణాలకు వెళ్లే రోడ్లు మూసుకుపోయాయి. మండలంలోని వాగు అవతలి గ్రామాలకు కూడా మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, పిఎస్ఐ వంశీధర్‌లు వాగు ప్రవాహ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

# పొంగి పొర్లుతున్న వాగులు..వంకలు

### లంబాడి తండ-గిద్దముత్తారం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న లోలెవల్ వంతెన
### నిలిచిన పోయిన రాకపోకలు.. తాసీల్దార్, ఎంపిఓల పరిశీలన
### హైలెవల్ వంతెనకు తండా వాసుల డిమాండ్

**చిట్యాల, జూలై 25, ప్రభాతవార్త**

మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చలివాగు, మోరంచ, మానేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కంటి చూపు మేర నీటితో నిండి ప్రమాద హెచ్చరికలు దాటి ప్రవహిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో చెరువులు, కుంటలు నిండి మత్తళ్లతో జలకళను సంతరించుకున్నాయి. అయితే మండలంలోని గిద్దముత్తారం గ్రామ శివారు లంబాడి తండా లోతట్టు గ్రామం కావడంతో పంగిడిపల్లి, నైన్‌పాక గ్రామాలలో కురిసిన వర్షపునీరు తండా సమీపంలోని లోలెవల్ వంతెన గుండా ప్రవహిస్తుంది. భారీ మొత్తంలో నీరు ఉధృతంగా ప్రవహించడం వల్ల రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తమ గ్రామానికి వెళ్లే మార్గంలో లోలెవల్ వంతెన స్థానంలో హైలెవల్ వంతెన నిర్మించాలని మాజీ ఎంపిటీసీ నీలోతు వెంకట నాయక్, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిఇలా ఉండగా మోరంచవాగు గట్ల నోరిసి ఉధృతంగా ప్రవహించడం వల్ల నైన్‌పాక వద్ద నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులు నిలిచిపోయాయి. గిద్దముత్తారం-కాల్వపల్లి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు తెగిపోవడంతో రెండు గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. తాసీల్దార్ సుమన్, ఎంపిఓ రామకృష్ణులు మండలంలో పర్యటించి, తలెత్తిన ఇబ్బందులను తాత్కాలిక పనులతో మరమ్మతులు చేపడుతున్నారు. ఎలాంటి సమస్య ఉత్పన్నమైన తమకు సమాచారం అందించాలని కోరారు. పక్క గృహాలు కాకుండా, పెంకుటిళ్లు, మట్టిగోడలు ఉన్నవారు పలు జాగ్రత్తలు పాటించాలని, సురక్షితమైన ప్రదేశాల్లో నివాస ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. మరో రెండు రోజులు తుఫాన్ ప్రభావం వల్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు.





## ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

**మరిపెడ, జూలై 25, ప్రభాతవార్త**

గత మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం సమీపాన ఉన్న ఆకేరువాగు ప్రవాహాన్ని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్, సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యవసరం అయితే తప్పా ఎవరు రోడ్లమీదకు వెళ్లొద్దన్నారు. ఐరన్ విద్యుత్ స్థంభాలు, చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లోద్దన్నారు. పూరిగుడిసెలు, కూలిపోయే గోడలు ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండోద్దన్నారు. అలాంటి ఇల్లు ఎవరికైనా ఉన్నట్లైతే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. జూలై నెలలో ఇలాంటి భారీ వర్షాలు సహజంగానే వస్తాయని రైతులు, ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని ఇలాంటప్పుడే ధైర్యంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట నీటిపారుదలశాఖ ఈఈ సుదర్శన్‌రావు, ఎంపిడివో దన్‌సింగ్, తాహాశీల్దారు పిల్లి రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



## పసరలో అభివృద్ధికి నోచుకోని 11వ, 12వ వార్డులు

### ఇదేనా ఉత్తమ గ్రామపంచాయతీ పనితీరు? రోడ్లు బురదమయం డ్రైనేజీలు అధ్వానం



గోవిందరావుపేట ప్రభాతవార్త:

మండలంలోని ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డును అందుకున్న పసర నాగారం గ్రామపంచాయతీలో, ఎన్నికలు పూర్తి అయ్యి నాలుగు సంవత్సరాలు దాటిన గ్రామంలోని 11వ వార్డుకు చెందిన వార్డు సభ్యుడు మృతి చెందడంతో వార్డులోని సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని వార్డు ప్రజలు అంటున్నారు. నేటి వరకు 11వ, 12వ వార్డుల్లో కనీసం ఒక సీసీ రోడ్డు కూడా గ్రామపంచాయతీ వారు నిర్మించలేదని, కొన్ని రోడ్లలో తూతూ మంత్రంగా ట్రాక్టర్లతో మట్టి పోయించి వదిలేసారని, అంతేకాకుండా వార్డులలో వివిధ దీపాలు మంచినీటి సరఫరా సమస్య డ్రైనేజీల విషయంలో గ్రామసభలు జరిగినప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నేటి వరకు పట్టించుకునే నాధుడే లేడని, గ్రామంలో మిగతా అన్ని వార్డులలో అంతర్గత రోడ్లు సైతం సీసీ రోడ్లు నిర్మించిన అధికారులు నేషనల్ హైవే 163కి అనుకొని ఉన్న 11వ, 12వ వార్డులో హైవే నుండి లోపలికి వెళ్లడానికి కూడా వీలు లేకుండా రోడ్లు అన్ని వర్షాకాలం బురదమయం అవుతుంటే పట్టించుకునే అధికారులు, ప్రజాప్రతినిధులు కరువయ్యారని, అన్ని వార్డులలో మంజూరు అయిన నిధులతో పనులు జరుగుతుంటే, 11వ, 12వ వార్డులలో నిధులు ఏమవుతున్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు ఏకమై 11వ,12వ వార్డుల్లో అభివృద్ధిని కుంటు పరిచారని, ఇకనైనా 11వ, 12వ వార్డులపై దృష్టి సారించి రోడ్లు, డ్రైనేజీలు, విధి, దీపాలు, మంచినీటి సరఫరా సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని, గ్రామంలో ఇతర వార్డులలో ప్రజలు పన్నులు చెల్లించినట్లు 11వ, 12వ వార్డుల్లో ప్రజలు పనులు చెల్లించడం లేదా అని ప్రజాప్రతినిధులు ఇండ్ల చుట్టూ సీసీ రోడ్లు ఉండాలి కానీ, తమకు గ్రామపంచాయతీ పాలకులు ఓట్లు వేసి గెలిపిస్తే అభివృద్ధిని చూపిస్తామని వాగ్దానాలను చేసి, గెలిచిన ప్రజాప్రతినిధులకు 11వ, 12వ వార్డులు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు.

## జిల్లాలో భారీవర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మంగళవారం ఆదేశించారు. అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి మంగళవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. నర్మెట మండలం వెల్దండ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ వలన వెల్దండ- కేసిరెడ్డిపల్లి గ్రామాల మధ్య రోడ్డుపైకి నీళ్లు రావడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఆ రహదారిని మళ్లించడం జరిగిందని, కేశిరెడ్డిపల్లికి వయా వడ్లకొండ, కన్నెబోయినగూడెం ద్వారా ప్రజలు వెళ్లటకు తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. వెల్దండ-కేశిరెడ్డిపల్లి రహదారిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం గండిరామారం రిజర్వాయర్‌ను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇస్తూ రిజర్వాయర్లలోకి ఎవరిని అనుమతించవద్దని ఎప్పటికప్పుడు రిజర్వాయర్ నీటిమట్టాన్ని నమోదు చేసి వివరాలు తెలియచేయాలని సూచించారు. వరద ప్రవాహం వల్ల నీటిమట్టం పెరిగితే పరిస్థితులను బట్టి గేట్లను ఎత్తివేసి నీటిని కిందికి వదలాలని సూచించారు. తద్వారా సమీప గ్రామాల వారికి రహదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను నమోదు చేసుకుని వెంటనే చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లా యంత్రాంగం అధికారులు అప్రమత్తగా ఉంటూ ప్రజలకు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. తనిఖీలో కలెక్టర్‌తోపాటు నర్మెట, చిల్పూర్ తహశీల్దార్లు పి.శ్రీనివాస్, దేవా, ఇరిగేషన్ ఇంజనీర్లు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



## హరితహరాన్ని పకడ్బందిగా నిర్వహించాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 9వ విడత హరితహరం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. 9వ విడత హరితహరంపై సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి సమావేశం నిర్వహించి మాట్లాడరు. 2022-23సంవత్సరం జిల్లాలో 40.88లక్షల మొక్కలు నాటాలని, మున్సిపాలిటీలో, గ్రామాలలో మొక్కలు నాటేందుకు గుర్తించిన ప్రాంతాలలో మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వర్షాలు ప్రారంభమయ్యాయని, వచ్చే 4రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈసమయాన్ని గుంతలు తవ్వకానికి వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. హరితహరం కింద నాటే మొక్కల వివరాలు నిర్ణీత నమునా ఫారంలో ప్రణాళికలను నమోదు చేసి అందజేయాలని, నర్సరీలో మొక్కల పెంపకంపై అటవీ అధికారులు సాంకేతిక పరిజ్ఞానం, మార్గదర్శకాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో రోడ్ల వెంబడి మల్టీలేయర్ అవెన్యూ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటడం రెండవ ప్రాధాన్యత కింద తీసుకోవాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే దిశగా మొక్కలు నాటడానికి 3వ ప్రాధాన్యతన కింద తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డీఆర్‌డిఓ పురుషోత్తం, జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ అనిల్, ఎంపిడిఓలు, ఎప్డఇఒలె, ఎంపిఒలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు, జూలై 25, ప్రభాతవార్త :**

రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ చాంబర్‌లో



సోమవారం జిల్లా వ్యవసాయ, హార్టికల్చర్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్ ఎరువుల విక్రయ కేంద్రను తనిఖీ చేసి ఆన్‌లైన్ ద్వారా ఎరువుల విక్రయ ఈ పాస్ నమోదును, స్టాక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2023 పంటలకు జిల్లా అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ విషయంలో వ్యవసాయాధికారులు సమన్వయంతో వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండకుండా చూడాలని తెలిపారు. ఆయిల్ ఫాం సాగు వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, అంతర్ పంటల సాగులో వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలని అన్నారు. ప్రభుత్వం ఆదనంగా ఎకరానికి 4,200 ల రూపాయలు సబ్సిడీగా ఇస్తుందని, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు, ఆయిల్ ఫాం మొక్కలకు పెద్ద ఎత్తున సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి, జిల్లా ఇంచార్జీ హార్టికల్చర్ అధికారి గౌస్ హైదర్, ఏటూరునాగారం ఏడిఏ ఎస్. శ్రీధర్, ములుగు ఏడిఏ శ్రీపాల్, ములుగు హార్టీకల్చర్ ఆఫీసర్ కళ్యాణి, నవీన్, వినోద్ కుమార్, వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.